అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

మంగళవారం 23-1-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 22 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

పూర్తయిన ప్రాణప్రతిష్ట

అంతా తానై నడిపిన ప్రధాని

మోడీ చుట్టే తిరిగిన అయోధ్య ఈవెంట్





- బీజేపీ, ఆర్ఎస్ఎస్ నేతల కనుసన్నలలో కార్యక్రమం
- ప్రధానిపై పోటీ పడి ప్రశంసలు
- మతానికీ ప్రభుత్వానికీ మధ్య చెరిగిన రేఖ

అయోధ్య : సుదీర్ఘకాలం ఎదురు చూసిన తర్వాత రాముడు తన ఇంటికి వచ్చాడని ప్రధాని మోడీ అన్నారు. 'ఎన్నో చెప్పాలని అనుకున్నాను. కానీ నా గొంతు ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మన రామ్ లల్లా ఇకపై టెంటులో ఉండడు. ఆలయంలో ఉంటాడు. ఇది క్యాలండర్‌లో ఒక రోజు కాదు. నూతన కాలచక్రానికి ఆరంభం' అని చెప్పారు. అనేక శతాబ్దాల పాటు రాముడిని వేచి ఉండేలా చేసినందుకు క్షమాపణలు కోరుతున్నానని అన్నారు. దేశం యావత్తూ నేడు దీపావళిని జరుపుకుంటోందని మోడీ తెలిపారు.

అయోధ్యలో నిర్మాణంలో ఉన్న రామ మందిరంలోని రామ్ లల్లా విగ్రహానికి సోమవారం జరిగిన ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం యావత్తూ ప్రధాని నరేంద్ర మోడీ చుట్టూనే తిరిగింది. ప్రాణ ప్రతిష్ట సమయంలో జరిగిన క్రతువులో మోడీ అంతా తానై వ్యవహరించారు. మోడీతో పాటు ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాష్ట్ర గవర్నర్ ఆనందీబెన్ పటేల్ మినహా మరెవ్వరినీ గర్భగుడిలోకి అనుమతించలేదు. మధ్యాహ్నం 12.20 గంటలకు ప్రారంభమైన కార్యక్రమం ఎనిమిది నిమిషాల పాటు కొనసాగింది. అనంతరం ప్రార్థనలు నిర్వహించారు. ప్రాణ ప్రతిష్ట జరిగిన బాల రాముడి విగ్రహం 51 అంగుళాల పొడవు ఉంది. వివిధ రకాల ఆభరణాలతో విగ్రహాన్ని అలంకరించారు. మైసూరుకు చెందిన శిల్పి అరుణ్ యోగి రాజ్ ఈ విగ్రహాన్ని రూపొందించారు.

దేవాలయ నిర్మాణం వచ్చే సంవత్సరం కానీ పూర్తి కాదు. ఇప్పటి వరకూ కేవలం మొదటి అంతస్తు నిర్మాణం మాత్రమే జరిగింది. కార్యక్రమాన్ని దేశంలోని అన్ని ప్రధాన టీవీ ఛానల్స్‌లోనూ, సామాజిక మాధ్యమాలలోనూ ప్రత్యక్ష ప్రసారం చేశారు. మోడీ, భగవత్, ఆదిత్యనాథ్, ఆనందిబెన్ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. వీరిలో కూడా కేవలం మోడీ పైనే కెమేరా ఫోకస్ అయింది.

ఈ కార్యక్రమానికి సినీ, రాజకీయ ప్రముఖులనేకులు హాజరయ్యారు. ప్రతిపక్షాల నేతలెవరూ కనిపించలేదు. సోనూ నిగమ్, శంకర్ మహదేవన్, అనురాధ పౌడ్వాల్ ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

ప్రధానిపై పొగడ్తలు

ప్రార్థనల అనంతరం పండితులు, రాజకీయ నాయకులు అతిథుల వద్దకు చేరుకున్నారు. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ...13లో

ఆ రేఖ చెరిగిపోయింది

మతపరమైన కార్యక్రమంలో మోడీ క్రియాశీలకంగా వ్యవహరించడాన్ని గమనిస్తే ప్రభుత్వానికి, మతానికి మధ్య ఉన్న సూత్రప్రాయమైన దూరం అస్పష్టంగా ఉన్నదని, దానిని అర్థం చేసుకోవడం కష్టమని పండితులు, నిపుణులు అభిప్రాయపడ్డారు. ఒక లౌకిక దేశంగా భారత్ పునాదిని ఈ దూరం నిర్దేశిస్తోందని తెలిపారు. 'ఒకరు రాజు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. తనలో దైవత్వం ఉన్నదని ఆయన ప్రకటించాడు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తనను దైవం ఎంచుకున్నాడని భావించాడు. దీనిని ఏమంటారు? ప్రభుత్వానికి, మతానికి మధ్య ఉన్న రేఖ చెరిగిపోయింది. మతం, మత కార్యక్ర మాలను ఎలా నిర్వహించాలో ప్రభుత్వం నిర్దేశించినప్పుడే ఆ రేఖ చెరిగిపోయింది' అని రాజకీయ శాస్త్రవేత్త రాజీవ్ భార్గవ తెలిపారు.

ప్రభుత్వ కార్యక్రమంగా మార్చేశారు

ఇది రాజ్యాంగ విరుద్ధం

- మతం, ప్రభుత్వం మధ్య రేఖ పలచబడుతోంది
- అయోధ్య ప్రాణ ప్రతిష్టపై పినరయి వ్యాఖ్య




తిరువనంతపురం : అయోధ్యలో జరిగిన ప్రాణ ప్రతిష్టను ప్రభుత్వ కార్యక్రమంగా మార్చడాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తప్పుపట్టారు. ఇతర మతాలను కించపరుస్తూ, ఏదో ఒక మతానికి ప్రాచుర్యం కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. మతం, ప్రభుత్వం మధ్య ఉండే రేఖ ఇప్పుడు పలచబడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు.

'భారత ప్రజాస్వామిక రిపబ్లిక్‌కు లౌకికతత్వం ఆత్మ. జాతీయోద్యమ కాలం నుండి ఒక దేశంగా మన గుర్తింపులో అది ఓ భాగం. వివిధ మత విశ్వాసాలు కలిగిన వారు, ఏ మతంతోనూ సంబంధం లేని వారు స్వాతంత్రోద్యమంలో భాగస్వాములయ్యారు. ఈ దేశం ప్రజలందరిదీ. భారతీయ సమాజంలోని అన్ని వర్గాలదీ. ఇందులో అందరూ సమానమే. మతం అనేది ప్రైవేటు వ్యవహారం. ఎవరి మత విశ్వాసాలు వారు అనుసరించే స్వేచ్ఛ ప్రజలందరికీ ఉంది. అభిప్రాయాన్ని వ్యక్తం చేసే స్వేచ్ఛ అందరికీ ఉన్నదని రాజ్యాంగం చెబుతోంది. మతాన్ని ఆచరించేందుకు, దానిని ప్రచారం చేసేందుకు హక్కు ఉంది. భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ప్రమాణం చేసే మనం దేశంలోని ప్రతి వ్యక్తికీ సమాన హక్కులు ఉండేలా చూడాల్సి ఉంది. అదే సమయంలో ఏదో ఒక మతానికి ప్రాచుర్యం కల్పించకూడదు. ఇతర మతాలను కించపరచకూడదు' అని పినరయి తెలిపారు. 'భారతీయ లౌకికవాదం అంటే మతాన్ని, ప్రభుత్వాన్ని వేరు చేయడమేనని తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయపడ్డారు. దానిని కొనసాగించే బలమైన సంప్రదాయం కూడా మనకు ఉంది. అయితే మతం, ప్రభుత్వం మధ్య ఉండే రేఖ ఇటీవలి కాలంలో సన్నబడిపోతోంది. మతపరమైన కార్యక్రమాల్లో పాల్గొనవద్దని రాజ్యాంగ పదవుల్లో ఉన్న వారు గతంలో హెచ్చరించారు. అయితే ఇప్పుడు ఆ కాలం లేదు. ఫలితంగా ఓ లౌకిక దేశంగా మన విశ్వసనీయతలపై అపోహలు కలుగుతున్నాయి' అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

దేశంలో ఓ ప్రార్థనా స్థలం ప్రారంభోత్సవాన్ని ప్రభుత్వ కార్యక్రమంగా జరుపుకోవడాన్ని ఇప్పుడు చూస్తున్నామని పినరయి వ్యాఖ్యానించారు. తమలో చాలా మందిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించారని చెబుతూ రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేసిన వారిగా దానికి హాజరయ్యేందుకు నిరాకరించామని, తద్వారా తమ లౌకిక స్వభావాన్ని చాటిచెప్పామని, రాజ్యాంగ బాధ్యతలను నిర్వర్తించామని అన్నారు.

మతం, భాష, ప్రాంతం, వర్గ వైవిధ్యాలకు అతీతంగా దేశ ప్రజలందరి మధ్య సామరస్యాన్ని, సోదర భావాన్ని పెంపొందించాలని పినరయి చెప్పారు. శాస్త్రీయ దృక్పథాన్ని, మానవత్వాన్ని, సంస్కరణల స్ఫూర్తిని పెంపొందించుకొని దేశం మరింత సౌభాగ్యవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు.

సోషల్ మీడియాలో రాజ్యాంగ పీఠిక షేర్



THE CONSTITUTION OF INDIA

PREAMBLE

WE, THE PEOPLE OF INDIA, having solemnly resolved to constitute India into a '[SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC]' and to secure to all its citizens :

JUSTICE, social, economic and political;

వివరాలు 13లో..

- రామ మందిర ప్రారంభం రోజు
- మలయాళ నటులు, డైరెక్టర్ల వినూత్న చర్య



ఆత్మ విమర్శ తక్కువ..

పరనింద ఎక్కువ...

లోపాలు, లొసుగులు, బలహీనతలపై అగ్రనేతల సమీక్ష నామమాత్రమే

- బీఆర్ఎస్ పార్లమెంటు సన్నాహక సమావేశాల తీరిది
- అధిష్టానానికి మాస్టర్ స్ట్రోక్ ఇచ్చిన క్యాడర్
- ఎంపీ స్థానాలపై ముగిసిన భేటీలు
- అధినేత కేసీఆర్ వద్దకు రిపోర్టులు
- త్వరలోనే ముఖ్యులతో గులాబీ బాస్ భేటీ
- ఫిబ్రవరి మొదటి వారం నుంచి 'అసెంబ్లీ' సమీక్షలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్... ఆ ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకోవటంపై కాకుండా అధికార కాంగ్రెస్‌పై విమర్శలకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నట్టు కనబడుతోంది. ఈనెల మూడు నుంచి సోమవారం వరకూ మొత్తం 16 రోజులపాటు ...5లో

రాహుల్ యాత్రకు ఆటంకం

బారికేడ్లతో అడ్డుకున్న అసోం పోలీసులు | మండిపడ్డ కాంగ్రెస్ అగ్రనేత



దిస్‌పూర్ : అసోంలోని నాగాన్ సమీపంలో ఉన్న హైబర్‌గాన్ వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ యాత్రను సోమవారం రెండు గంటల పాటు నిలిపివేశారు. ప్రార్థనా స్థలమైన బటద్రవ థాన్ వద్దకు వెళ్లేందుకు రాహుల్ ప్రయత్నించగా పోలీసులు అనుమతి ఇవ్వలేదు. ఉదయం భారత్ జోడో న్యాయ్ యాత్రను ప్రారంభించిన రాహుల్ బటద్రవ థాన్ వైపు వెళ్లేందుకు ముందుకు కదిలారు. అయితే ఆ మార్గాన్ని పోలీసులు బారికేడ్లతో మూసివేశారు. ఈ ప్రాంతం వైష్ణవ గురువు, సంస్కరణవాది అయిన శ్రీమంత శంకరదేవ జన్మస్థలం. అసోంలోని వైష్ణవులకు ఇది అత్యంత పవిత్ర ప్రదేశం. బారికేడ్లు అడ్డుగా ఉండడంతో రాహుల్ యాత్ర ముందుకు సాగలేదు. దీంతో ఆయన కార్యకర్తలతో పాటు నేల మీదే కూర్చుని 'రఘుపతి రాఘవ రాజా రామ్' అంటూ గీతాలు ...13లో

రాహుల్ గాంధీపై దాడి గర్హనీయం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 13లో..

గణతంత్ర వేడుకల్లో తెలంగాణ శకటం



- ప్రజాస్వామ్య పరిరక్షణ.. ఉద్యమ స్ఫూర్తే ఇతివృత్తంగా ప్రదర్శనకు సిద్ధం

వివరాలు 13లో..

రెండు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయండి



- మహిళా రిజర్వేషన్ల అమలుపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు

వివరాలు 13లో..

మళ్లీ తెరపైకి వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలు?

ధరణి స్థానంలో భూమాత పోర్టల్

- బడ్జెట్ సమావేశాల్లో రెవెన్యూ పునరుద్ధరణ బిల్లు!
- కసరత్తు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మళ్లీ వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలు జీవం పోసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం భారీ కసరత్తు చేస్తోంది. ప్రభుత్వానికి, గ్రామాలకు మధ్య వారధిగా పనిచేస్తూ వచ్చిన గ్రామ రెవెన్యూ వ్యవస్థ మళ్లీ పునరుద్ధరించడం తప్ప మరో మార్గం లేదనే ఆలోచనలోనున్నట్టు సమాచారం. గత సర్కార్ తీసుకొచ్చిన ధరణిలో మార్పులు చేసి భూమాత పోర్టల్‌ను అందుబాటులోకి తేనున్నారు. త్వరలో వీటికి సంబంధించి విధాన పరమైన నిర్ణయం వెలువడే అవకాశముంది.

గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను గతంలో కంటే మరింత పటిష్ఠంగా తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం తీసుకోనున్నది. ఈ మేరకు రానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని ...13లో

ఓట్లే లక్ష్యంగా..అయోధ్యకు బీజేపీ ప్రత్యేక రైళ్లు

అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తరలింపు

- ఒక్కో ఎంపీ స్థానం నుంచి 1400 మంది తరలింపు
- 200 మందికో ఇన్‌చార్జి నియామకం

ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 15 వరకు అస్థా రైళ్లు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అయోధ్యలో రామ మందిరాన్ని చూపెట్టి పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు రాల్చుకునే పనికి బీజేపీ పూనుకున్నది. ప్రజల్లోని భక్తి అనే సెంటిమెంట్‌ను క్యాష్ చేసుకునే ప్రయత్నంలో తెలంగాణ శాఖ పడింది. అందులో భాగంగానే అయోధ్యకు అస్థాపేరుతో ప్రత్యేక రైళ్లను బుక్‌చేసింది. వాటి ద్వారా రోజుకు 1400 మంది చొప్పున అయోధ్య పర్యటనకు తరలించనున్నది. ఈ రైళ్లు ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి 15 వరకు నడువనున్నాయి. ఒక్కో రైలులో 20 బోగీలుంటాయి. ప్రతి బోగికి ఒక ఇన్‌చార్జి ఉంటారు. పార్లమెంట్ ఎన్నికల్లో రామాలయం సెంటిమెంట్‌ను ఉపయోగించుకుని తెలంగాణలో వీలైనంత మేరకు ఎక్కువ ఎంపీ స్థానాలను దక్కించుకోవాలనే వ్యూహంలో భాగంగానే ఈ పర్యటనలని ప్రచారం జరుగుతున్నది.

అయోధ్యకు తెలంగాణ నుంచి సందర్శకులను తీసుకెళ్లేందుకు బీజేపీ తెలంగాణ శాఖ షెడ్యూల్‌ను తయారు చేసింది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 200 మందికి అవకాశం కల్పించనున్నట్టు తెలిసింది. ఒక్కో ట్రైన్‌లో పార్లమెంట్ స్థానం పరిధిలోని1400 మందికి అవకాశం కల్పించనున్నారు. అయోధ్య పర్యటనకు వెళ్లి రావడానికి ఐదు రోజుల సమయం పడుతుంది కాబట్టి ఒక్కో భోగికి ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ విభాగాలకు చెందినవారు, బీజేపీ నాయకులు ఇన్‌చార్జిగా ఉంటారని తెలిసింది. మొదటి రైలులో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన వారిని ఈ నెల 29న తీసుకెళ్లనున్నారు. ఒక్కో నియోజకవర్గం వారిని ఒక్కో రోజు తీసుకెళ్లనున్నారు. ఈ పర్యటన జహీరాబాద్ నియోజకవర్గంతో ఫిబ్రవరి 15న ముగియనున్నది. ఇందులో పార్టీలతో సంబంధం లేకుండా దైవ భక్తి ఎక్కువగా ఉండేవారినీ, గ్రామంలో ఎక్కువ మందిని ప్రభావితం చేసే వారిని తరలించాలనే నిర్ణయానికి వచ్చింది. ఇదంతా ప్రజలను అయోధ్య యాత్రకు తీసుకెళ్లి హిందూత్వ భావజాలం వైపు పూర్తిగా మోల్డ్ చేసే పనిలో భాగమేనని తెలుస్తోంది. వారి ద్వారా గ్రామాల్లోని ఓటర్లను ప్రభావితం చేసి ఓట్లు మలుచుకునే ప్రయత్నం దాని ...13లో

నియోజక వర్గాల వారీగా..

1.సికింద్రాబాద్ - జనవరి 29
2.వరంగల్ - జనవరి 30
3.హైదరాబాద్ - జనవరి 31
4.కరీంనగర్ - ఫిబ్రవరి 1
5.మల్కాజ్ గిరి - ఫిబ్రవరి 2
6.ఖమ్మం - ఫిబ్రవరి 3
7.చేవెళ్ల- ఫిబ్రవరి 5
8.పెద్దపల్లి - ఫిబ్రవరి 6
9.నిజామాబాద్ - ఫిబ్రవరి 7
10.అదిలాబాద్- ఫిబ్రవరి 8
11.మహబూబ్నగర్ - ఫిబ్రవరి 9
12.మహబూబ్ బాద్ -ఫిబ్రవరి 10
13. మెదక్- ఫిబ్రవరి 11
14.భువనగిరి - ఫిబ్రవరి 12
15.నాగర్ కర్నూల్- ఫిబ్రవరి 13
16. నల్గొండ - ఫిబ్రవరి 14
17. జహీరాబాద్ - ఫిబ్రవరి 15

'అయోధ్య' అంశాన్ని ఓటరు చేరువ కార్యక్రమంగా మార్చిన బీజేపీ

- ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అయోధ్యలో రామ విగ్రహ ప్రతిష్ఠను ఓటరు చేరువ కార్యక్రమంగా బీజేపీ మార్చిందని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లో సుధాకర్, మంజుశ్రీ దంపతులు సీతరమాసహిత సత్యనారాయణ స్వామి వ్రతం పూజలు నిర్వహించగా, ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, ఆప్ మహిళా విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జిల్లోజు హేమ. నర్సింగ్ యమునా గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ బీజేపీ తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రామమందిరాన్ని, మతాన్ని ఉపయోగించుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువులు, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో అల్లాడుతున్న పేద ప్రజల ఆకలి తీర్చకుండా కేవలం 2024 లోక్‌సభ ఎన్నికల ఓట్ల కోసం, అధికారం కోసం మత రాజకీయాలు చేస్తున్నదని తెలిపారు. బీజేపీ రాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. "రామరాజ్యం" నుంచి ప్రేరణ పొంది తమ పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు సంక్షేమ ఫలాలను ఆప్ అందిస్తున్నదని సుధాకర్ తెలిపారు. కార్యక్రమంలో దర్శనం రమేష్, కొడంగల్ శ్రీనివాస్, శివాజీ, టి. రాకేష్ సింగ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నియోజకవర్గంలో ఒక కోచింగ్ సెంటర్

- కోదండరాంను కోరిన శిరీష

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నిరుద్యోగుల కోసం ప్రతి నియోజకవర్గంలోనూ ఒక కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని శిరీష (బర్రెలక్క) కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని టీజేఎస్ రాష్ట్ర కార్యాలయంలో ఆమె తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె టీఎస్‌పీయస్సీ వేసిన నోటిఫికేషన్ పరీక్షలు త్వరగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. శిరీష్ తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళతానని కోదండరాం హామీనిచ్చారు. ఈ సమావేశంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరి రమేష్, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షులు నాగయ్య, టీజేఎస్ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దార సత్యం, హైకోర్టు న్యాయవాది రామేశ్వరరావు పాల్గొన్నారు.

వర్మ వ్యూహానికి ఎదురుదెబ్బ

హైదరాబాద్-నవతెలంగాణ

సంచలనాల సినిమా డైరెక్టర్ రాంగోపాల్‌వర్మ నిర్మించిన వ్యూహం సినిమా రిలీజ్‌కు సెన్సార్ బోర్డ్ ఇచ్చిన సర్టిఫికెట్‌ను హైకోర్టు రద్దు చేసింది. సినిమా రిలీజ్‌కు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) ఇచ్చిన సర్టిఫికెట్‌ను రద్దు చేసింది. బోర్డు రివైజింగ్ కమిటీ ఇచ్చిన రిపోర్టుతో విబేధించింది. మూడు వారాల్లోగా సినిమాపై మరోసారి నిర్ణయం తీసుకోవాలని బోర్డు రివైజింగ్ కమిటీని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ ఎస్.నంద సోమవారం జడ్జిమెంట్ ఇచ్చారు. చంద్రబాబు కీర్తి ప్రతిష్ఠలకు భంగం వాటిల్లేలాగా సినిమా ఉందనీ, ఆ సినిమా రిలీజ్‌కు బోర్డు ఇచ్చిన సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని ఆయన కుమారుడు టీడీపీ నాయకుడు నారా లోకేష్ వేసిన పిటిషన్‌ను అనుమతించారు. బోర్డు వాదనను తోసిపుచ్చారు.

మెట్రో ఫేజ్-2 విస్తరణకు రూట్ మ్యాప్ ఖరారు

- గత ప్రభుత్వ ప్రతిపాదిత రూట్‌లు రద్దు చేయాలని సీఎం ఆదేశాలు
- 70కి.మీ మేర కొత్త మెట్రో మార్గాన్ని నిర్మించేలా ప్రతిపాదనలు
- జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మీదుగా చాంద్రాయణగుట్ట వరకు మెట్రో
- తక్కువ ఖర్చుతో మెజార్టీ వర్గాలకు మెట్రో సేవలు అందించడం లక్ష్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణకు కొత్త రూట్‌లు ఖరారయ్యాయి. మెట్రో రైలు ఫేజ్-2 విస్తరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలకు సీఎం సోమవారం ఆమోదం తెలిపారు. అదే సమయంలో గత ప్రభుత్వం ప్రతిపాదించిన మెట్రో రైల్ రూట్‌లు నగర జనాభాలో మెజార్టీ వర్గాలకు అందడం లేదని పేర్కొంటూ వాటిని రద్దు చేయాలని సీఎం ఇప్పటికే ఆదేశించారు. ఇందులో భాగంగానే హెచ్ఎంఆర్ఎల్ ప్రత్యామ్నాయ మార్గాల నెట్‌వర్క్‌ను సిద్ధం చేసింది. ప్రతిపాదిత మార్గాలు హైదరాబాద్ నగరంలోని మెజార్టీ ప్రయాణికులకు మెట్రో రైలు సేవలు అందుబాటులో ఉండేలా, అవాంతరాలు లేని రవాణా సౌకర్యానికి నగరం నాలుగు మూలల నుంచి విమానాశ్రయానికి కలపనుంది. కొత్తగా రూపొందించిన మెట్రో రైలు కనెక్టివిటీ ప్రధాన లక్ష్యం.. తక్కువ ఖర్చుతో ఎక్కువ మంది ప్రజలకు ప్రజా రవాణాను అందించడమని అధికారులు తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో రైలు మియాపూర్ టు ఎల్‌బీనగర్, జేబీఎస్ టు ఎంజీబీఎస్, నాగోల్ నుంచి రాయదుర్గం వరకు మూడు కారిడార్‌లలో 69కి.మీ మేర సేవలను అందిస్తోన్న విషయం తెలిసిందే. ఇక ఫేజ్-2 కింద మొత్తం 70 కిలోమీటర్ల మేర కొత్త మెట్రో రైలు మార్గాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు పూర్తయ్యాయి. ఫేజ్-2 విస్తరణలో భాగంగా జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ మీదుగా చాంద్రాయణగుట్ట వరకు మెట్రోను పొడిగించనున్నారు. దీనికితోడు నాలుగు కొత్త కారిడార్లలో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను నిర్మించనున్నారు.

కొత్త మెట్రో రైలు రూట్ మ్యాప్ ఇలా..

కారిడార్ 2: ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి ఫలక్‌నుమా వరకు(5.5 కి.మీ), ఫలక్‌నుమా నుంచి చాంద్రాయణగుట్ట క్రాస్‌రోడ్(1.5 కి.మీ)

కారిడార్ 4: నాగోల్ మెట్రో స్టేషన్ నుంచి ఎల్‌బీ నగర్ మెట్రో స్టేషన్ వరకు, చాంద్రాయణగుట్ట క్రాస్ రోడ్, మైలార్‌దేవ్‌పల్లి, పి7 రోడ్‌ను శంషాబాద్ విమానాశ్రయానికి కలుపుతుంది.(మొత్తం 29 కి.మీ), ఆరాంఘర్ మీదుగా రాజేంద్రనగర్‌లోని ప్రతిపాదిత హైకోర్టుకు మైలార్‌దేవ్‌పల్లి(4 కి.మీ)

కారిడార్ 5 : రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్, నానక్‌రామ్ గూడ జంక్షన్, విప్రో జంక్షన్, అమెరికాన్ కాన్సులేట్ (ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్) (8 కి.మీ)

కారిడార్ 6 : మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి పటాన్‌చెరువు వరకు బీహెచ్ఎఈఎల్ (14కి.మీ)

కారిడార్ 7 : ఎల్‌బీనగర్ మెట్రో స్టేషన్ నుంచి వనస్థలిపురం, హయత్‌నగర్(8 కి.మీ)

VIMTA LABS LIMITED
141/2, 142 IDA Phase II, Cherlapally, Hyderabad - 500 051.
NOTICE FOR ISSUE OF DUPLICATE SHARE CERTIFICATES

Notice is hereby given that the Original Share Certificates details of which are furnished hereunder, have been reported lost/ misplaced and pursuant to request received from the Registered Shareholder, the Company intends to issue Duplicate Share Certificates against the said Original Share Certificates after completion of the requisite formalities under the provisions of Companies Act 1956 / SEB Guidelines.

Folio	Name of the share holder	Certificate No(s)	Distinctive Nos.	No. of shares
VLL000121	NARLA SARASWATHY	39081	1669291-1669390	100
		39082	1669391-1669490	100
		39083	1669491-1669590	100

Any person, having objection for the proposed issue of Duplicate Share Certificates, may submit the same in writing with valid reasons to the Company at its Registered Office within 15 days from the date of publication of this Notice. The public is hereby cautioned against purchasing / dealing in the aforementioned Share Certificates.

It is further notified that the Company would proceed for issue of Duplication Share Certificates, if no valid objection is received within the stipulated time hereof.

Place : Hyderabad
Date : 23-01-2024
for **VIMTA LABS LIMITED**
Authorised Signatory

బహిరంగ ప్రకటన

ఇది సాధారణ ప్రజల దృష్టికి తీసుకురావాలి. ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ జారీ చేసిన ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ శ్రీ మల్లం నవీన్ S/o. మల్లం గోవింద్ యొక్క ID Card, ID కార్డ్ నం. 2307644 కలిగి ఉన్నారు. 15 Jan 2024న తప్పిపోయినట్లు మరియు / లేదా పోగొట్టు కున్నట్లు గుర్తించబడింది. ఎవరైన, పేర్కొన్న ID కార్డ్ ను కనుగొంటే, పేర్కొన్న ID కార్డ్ ను మేనేజర్ ARK Finserv హైదరాబాద్ కు తిరిగి ఇవ్వాలని అభ్యర్థించబడింది. కాబట్టి, ICICI బ్యాంక్ లిమిటెడ్ యొక్క కస్టమర్లందరికీ ఈ ID కార్డ్ నంబర్ 2307644 కలిగి ఉన్న అనధికార వ్యక్తులకు ఎలాంటి చెల్లింపులు చేయవద్దని ఇందుమూలంగా తెలియజేయబడు తున్నాయి. దయచేసి పేర్కొన్న ID కార్డ్ ను కలిగి ఉన్న వ్యక్తులకు ఎవరైనా చెల్లింపు చేస్తే అతని / ఆమె స్వంత ఖర్చులు, ప్రమాదం మరియు ప్రమాదంతో చెల్లించాలి మరియు ARK Finserv సేవలు ఎటువంటి చెల్లింపులకు కట్టుబడి ఉండవు మరియు / లేదా బాధ్యత వహించవు.

Sd/- ICICI బ్యాంకు లిమిటెడ్ వారు

IN THE HON'BLE COURT OF THE VII SPECIAL MAGISTRATE AT: VISAKHAPATNAM
C.C.No.4899/2022

Between:
Chittajallu Naga Raghavendra Kumar,
Rep., by his Special Power of Attorney holder,
Chittajallu Sri Rama Murti ...Complainant
And
Sahiti Infratec Ventures India Pvt. LTD,
Represented by its Managing Director and Another ...Accused

PROCLAMATION
UNDER SECTION 82 OF CR.P.C.

Whereas the complaint has been made before the Honourable Court by the complainant against the Accused under section 138 NI Act and upon being satisfied that the accused are intentionally concealing themselves so that warrant cannot be executed against Accused, thereby the Honourable Court is pleased to issue this Proclamation hereby calling upon the accused viz., Sahiti Infratec Ventures India Pvt. LTD, Represented by its Managing Director B. Lakshmi Narayana, Sahati Sreshta, 4th floor, Plot No:1222, Near Jubliee Hills Check post Metro Railway Station, Road No:36, Jubliee Hills, Hyderabad- 500 033, Telangana State and The Authorized Signatory, Sahiti Infratec Ventures India Pvt LTD, Rest ditto-, requiring them i.e., the Accused to appear before the Honourable Court to answer the said complaint on the **30th day of January, 2024.**

(By Order of the Court)
T. PARTHA SARADHI, Advocate
M.V.P. Colony, Visakhapatnam-530017
Andhra Pradesh

SOUTH INDIAN Bank
మేడిపల్లి బ్రాంచ్, ప్లాట్ నెం.8, అవిష్ణు ఎన్‌క్లేవ్, పి & టి కాలనీ, మేడిపల్లి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా. ఫోన్: 040 29300107
Email Id - br0743@sib.co.in

బంగారం వేలం

ఇందుమూలంగా ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత పొందిన గోల్డ్ లోన్‌కు సంబంధించి పొందిన బకాయిలను తిరిగి చెల్లించాలని కోరుతూ విక్రయానికి సంబంధించిన సేల్ నోటీసు(లు) పంపడం జరిగింది. రుణగ్రహీత బ్యాంక్ నుంచి పొందిన రుణాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న సంతకందారు బంగారు ఆభరణాల యొక్క ఆన్‌లైన్ వేలాన్ని "ఎక్కడ ఎలా ఉందో అలాగే" & "ఎక్కడైతే ఎలా ఉందో అలాగే" & "రిసోర్స్ విధానం లేకుండా" నిర్వహించనున్నారు. ఆన్‌లైన్ విధానంలో రుణగ్రహీత పేరు: సనం రాజు, గోల్డ్ లోన్ నెంబర్: **0743653000031492 & 0743653000031493**కు సంబంధించి http://egold.auctiontiger.net ద్వారా **30-01-2024**న మ.12-00గం.లనుంచి మ.గం.3-00 వరకు వేలం నిర్వహించబడును.

అదనపు సమాచారం కోసం దయచేసి ఆక్షన్ టైగర్ వారిని 6359575981/6359575998 నెంబర్‌లలో సంప్రదించాలి.

సం/- మేనేజర్
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
(గతంలో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా తెలిసినది)
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమై, తదుపరిగా, శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది 13.11.2022 ఆధారంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు పొందినది, ఇండియన్ కంపెనీల చట్టం, 1956 క్రింద కంపెనీగా ఇన్‌కార్పొరేట్‌అయిన మరియు కార్పొరేట్ బాడీ రిజిస్టర్డుగల మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరుం క్యూ పార్క్, జనరల్4/1, టీటీసీ, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710 వద్దకలిగి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏదైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **20 జనవరి, 2024 తేదీన** స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) మహమ్మద్ నజీబుర్ రెహమాన్ తండ్రి మజీద్ ఉర్‌రెహ్మాన్, వయస్సు సుమారు 30 సం॥లు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ: "ఏ1 ఇఖ్వాన్ హోటల్ మరియు ఏ1 ఇఖ్వాన్ పాన్ హౌస్" ఇ.నెం. 19-2-369/44/సి, చందులాల్ బరాదరి, బహదూర్‌పురా × రోడ్స్, నివాసం: 16-7-367, ఫ్లాట్ నెం.103, ఆజంపురా, చాదర్‌ఘాట్, హైదరాబాద్ -500024. **2) శంషాద్ బేగం** తండ్రి, మజీద్ ఉర్ రెహ్మాన్, వయస్సు సుమారు 51 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: 16-7-367, ఫ్లాట్ నం.103, అజంపురా, చాదర్‌ఘాట్, హైదరాబాద్-500024 **3) మహమ్మద్ జాబర్** తండ్రి జావీద్ వయస్సు సుమారు 26 సం॥లు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. జె.బి టూర్స్ & ట్రావెల్స్, బహదూర్‌పురా, నివాసం: 19-2-651, దూద్‌బౌలి, బహదూర్‌పురా, హైదరాబాద్-500064 ఫోన్: 70971310005. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు	రూ. **39,44,301/-** (రూపాయలు ముప్పైతొమ్మిది లక్షల నలభైనాలుగు వేల మూడువందల మూడువందల ఒకటి మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: AMRPTTF2201170004- అజంపుర, హైదరాబాద్ వద్దగల మున్సిపల్ నెం. 16-7-367, 16-7-368& 16-7-369 గల ఆవరణలోని 453.00చ.గ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 32.25చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోకలిపిపార్కింగ్ లాట్‌లో ఒక కార్‌పార్కింగ్ మరియు ఉమ్మడి ఏరియాతోకలిపి 1300చ.అ.ల ప్లింత్ ఏరియాతో "రహమాన్ టవర్స్"గా తెలిసిన కాంప్లెక్స్ యొక్క మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.103 మొత్తం మరియు **ఫ్లాట్ నెం.103 కొరకు సరిహద్దులు:** ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్, మెట్లు, లిఫ్ట్& ఫ్లాట్ నెం.102, పడమర: ఓపెన్ టు స్కై. **పూర్తి స్థలానికి సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: లేన్ & పొరుగువారి ఆస్తి, తూర్పు: లేన్ & పొరుగువారి ఆస్తి, పడమర: లేన్.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధ లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

తేది: 20-01-2024
ప్రదేశం: అజంపుర, హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: ఆజామాబాద్, హైదరాబాద్ - 500 020.
Phone: 91-40-27688000; Fax:91-40-27615336;
CIN: L29150TG1930PLC000576, Email:investors@vstind.com, website: www.vsthyd.com

31 డిసెంబర్ 2023 తో ముగిసిన మూడు నెలలు మరియు తొమ్మిది నెలల కాలానికి ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు యొక్క సారాంశము

(₹ లక్షలలో)

క్ర. సం.	వివరములు	ముగిసిన ప్రస్తుత 3 నెలలు 31-12-2023 (ఆడిట్ చేయనివి)	ముగిసిన ప్రస్తుత కాలం కొరకు సంవత్సరం నుండి తేదీకి సంఖ్యలు 31-12-2023 (ఆడిట్ చేయనివి)	ముగిసిన క్రితం ఈ కాలపు 3 నెలలు 31-12-2022 (ఆడిట్ చేయనివి)
1ఎ	కార్యాకలాపాల నుండి మొత్తం ఆదాయం	46842	136152	44193
1బి	ఇతర ఆదాయం	872	5007	1602
	మొత్తం ఆదాయం	47714	141159	45795
2	కాలానికి నికర లాభం (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు ముందు)	7102	27948	10330
3	కాలానికి నికర లాభం పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తరువాత)	7102	27948	10330
4	కాలానికి నికర లాభం పన్నుకు తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తరువాత)	5372	21337	7898
5	కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది]	5401	21352	8010
6	ఈక్విటీ వాటా మూలధనం	1544	1544	1544
7	రిజర్వులు (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా)			
8	ప్రతి వాటా ఆర్జనలు (ఇపిఎస్) (ఒక్కొక్కటి ₹ 10/-) (వార్షికం కానిది)			
	ఎ) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ ఐటంలకు ముందు	34.80	138.18	51.15
	బి) బేసిక్ మరియు డైల్యూటెడ్ ఇపిఎస్ అసాధారణ ఐటంల తరువాత	34.80	138.18	51.15

సూచన :

1. పైన తెలిపిన ఫలితాలు సెబి (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజీలతో దాఖలు చేసిన 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం. 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలం కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్‌లు (www.bseindia.com, www.nseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.vsthyd.com) లలో అందుబాటులో ఉన్నవి.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ అవసరాలు) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 ప్రకారం పైన పేర్కొన్న ఫలితాలు సంస్థాగత ఆడిటర్లచే పరిమిత సమీక్ష చేపట్టబడినవి, వారు దానిపై ఎటువంటి ఆక్షేపణలు లేని నివేదికను జారీ చేసినారు.

విఎస్‌టి ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/-
ఆదిత్య దేవ్ గుప్తా
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 07849104

స్థలం : హైదరాబాద్
తేది : 22 జనవరి, 2024

కొనుగోలు కోసం ఆసక్తి వ్యక్తీకరణ

నెం.	జాబితా
1.	కాకినాడ జిల్లాలో (ఆంధ్రప్రదేశ్) దాదాపు 600 ఎకరాలు, కేటాయించబడిన పారిశ్రామిక భూమి (PCB/భూ వినియోగ పరిమితులుఉన్నవి. పై భూమిలో కొంత భాగం దీర్ఘకాలిక ప్రాతిపదికన 3వ పార్టీకి లీజుకు ఇవ్వబడింది).
2.	కమర్షియల్ ప్రాపర్టీ (a) హైదరాబాద్ (తెలంగాణ), కోల్‌కతా (పశ్చిమ బెంగాల్) మరియు అహ్మదాబాద్ (గుజరాత్) లలో 2 అంతస్తులు (4 అంతస్తులకు గాను) (బి) కార్యాలయాలు (1337 చదరపు అడుగులు) మరియు (4428 చదరపు అడుగులు) ల్యాండ్ చేయబడిన వాణిజ్య కార్యాలయ భవనం.
3.	నివాస భవనాలు - (1) ఫ్లాట్ 6000 చదరపు అడుగులు (2) 4000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ల్యాండ్ చేయబడిన ఆస్తి; హైదరాబాద్ (తెలంగాణ) మరియు కాకినాడ (ఆంధ్రప్రదేశ్)లో
4.	వ్యవసాయ భూములు (ఆంధ్ర ప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రములలో)

గమనిక :

1. పైన పేర్కొన్న అన్ని ఆస్తులు కార్పొరేట్ (విక్రేత) యాజమాన్యంలో, రుణదాతలకి హైపోథెకేట్ చేయబడ్డాయి. రుణదాత చట్టపరమైన రికవరీ ప్రక్రియను ప్రారంభించారు, మరియు ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.
2. ఎటువంటి కారణం చెప్పకుండా విక్రయాన్ని కొనసాగించకుండా లేదా ఆఫర్‌ను తిరస్కరించే హక్కు విక్రేతకు ఉంది.
3. విక్రేత కొనుగోలుదారుని గుర్తించి ఆఫర్‌ను అందుకున్నారు, మరియు మెరుగైన ఆఫర్‌ల కోసం చూస్తున్నారు.
4. జాబితా లోని ఆస్తులన్నీ కలిపి ఏకమొత్తంగా 'ఏది ఎక్కడ ఎలా ఉన్నది' ప్రాతిపదికన కంపెనీచే విక్రయించబడును. రుణదాత పైన పేర్కొన్న ఆస్తులపై మొదటి హక్కును కలిగి ఉన్నారు, ఇతర ఆస్తుల విక్రయానికి లింక్ చేయబడిన లక్ష్య రికవరీ మొత్తాన్ని కలిగి ఉన్నారు (ఇది జరగవచ్చును లేదా జరగక పోవచ్చును). రుణదాత ఇతర ఆస్తుల విక్రయం మరియు రియలైజ్ అయిన తర్వాత ఈ ఆస్తులపై ఛార్జీని విడుదల చేస్తారు.
5. అర్హత సాధించడానికి పార్టీలు ధృవీకరించబడిన ఆధారాలను సమర్పించవలయును. అర్హత కలిగిన పార్టీలు దిగువ ఇచ్చిన సంప్రదింపు నం. నుండి ఆస్తి మరియు బిడ్ నిబంధనల యొక్క సంక్షిప్త వివరాలను పొందవచ్చు. ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోపు ఎలాంటి షరతులు లేకుండా, ఇవ్వాల్సిన ప్రాతిపదికన, స్థిరమైన ఆఫర్‌తో పాటుగా, రూ 10 కోట్ల నాన్ రీఫండబుల్ ధరావత్తు తో కూడిన EOI (ఆసక్తి వ్యక్తీకరణ) ఇవ్వవలయును.
6. సంప్రదింపు నం. 9010384384.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
(గతంలో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా తెలిసినది)
రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరుం క్యూ పార్క్, జెన్ 4/1, టీటీసీ, థానే బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవి ముంబయి-400710.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అనునది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనమై, తదుపరిగా, శ్రీరామ్‌ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరును ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ తేది 13.11.2022 ఆధారంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు పొందినది, ఇండియన్ కంపెనీల చట్టం, 1956 క్రింద కంపెనీగా ఇన్‌కార్పొరేట్‌అయిన మరియు కార్పొరేట్ బాడీ రిజిస్టర్డుగల మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నది దీని రిజిస్టర్డు ఆఫీసు: శ్రీ టవర్స్, ప్లాట్ నం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం చిరునామా: 6వ అంతస్తు, (లెవెల్2), భవనం నెం.క్యూ2, అరుం క్యూ పార్క్, జనరల్4/1, టీటీసీ, థానె బేలాపూర్ రోడ్డు, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710 వద్దకలిగి ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని దిగువ వివరాలు ఏదైతే దిగువ పట్టికలో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేసి, సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **20 జనవరి, 2024 తేదీన** స్వాధీనం చేసుకున్నారు.

రుణగ్రహీత పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం
1) నాగ రమణేశ్వర్ పింజల తండ్రి జ్యోతిర్ లింగం, సుమారు 52 సం॥లు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ: పిపిఎం ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మల్లాపూర్, నివాసం:ఇ.నెం.1-4-210/71, నేతాజీ నగర్, కాప్రా ఈసీఐఎల్, హైదరాబాద్-500062. **2) పింజల వెంకట బుచ్చి సుందరి,** భర్త జ్యోతిర్ లింగం, సుమారు 79 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇ.నెం.1-4-210/71, నేతాజీనగర్, కాప్రా ఈసీఐఎల్, హైదరాబాద్-500062. **3) శివ శంకర్ రామచంద్రన్** తండ్రి బాల సుబ్రమణ్యం రామచంద్రన్, వయస్సు సుమారు 58 సంవత్సరాలు, వృత్తి: హోదా: జనరల్ మేనేజర్, ఓ/ఓ. కాశీసువారి రిఫైనరీ ప్రైవేట్ లిమిటెడ్, మైలాపూర్, నివాసం: 6-3-121, ఫ్లాట్ నెం.45/బి, ఫ్లాట్ నెం.2ఏ, శ్రీ నిలయం, మెథడిస్ట్ చర్చ్, బేగంపేట్, హైదరాబాద్-500016 ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/చట్టబద్ధ వారసులు	రూ. **39,19,796/-** (రూపాయలు ముప్పైతొమ్మిది లక్షల పందొమ్మిది వేల ఏడువందల తొంభైఆరు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: CDNGRTF1710310003- రిజిస్ట్రేషన్ జిల్లా, రంగారెడ్డి, ఉపజిల్లా పెద్ద అంబర్‌పేట్ లోపు పస్మాముల గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, పెద్దఅంబర్‌పేట్ నగర్‌పంచాయతీ పరిధిలోని 600చ.గ.ల విస్తీర్ణపు సర్వే నెం.లు 407, 408 మరియు 412లోని ఫ్లాట్ నెం.లు 42& 43లో స్థల మొత్తం భాగం మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఫ్లాట్ నెం.33& ఫ్లాట్ నెం.34, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం.41, పడమర: ఫ్లాట్ నెం.44.

ఇందుమూలంగా ప్రకటన ద్వారా సర్వజనులను హెచ్చరించడమేమనగా, ఎస్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారి, ఇందు పై పేర్కొన్న స్థిరాస్తిని చట్టబద్ధ లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు రుణగ్రహీతలు లేదా ఎవరైనా వ్యక్తి ఈ నోటీసు స్వీకరించిన తరువాత ఎస్ఎఫ్ఎల్ యొక్క ముందస్తు అనుమతి లేకుండా, ఈ ప్రకటనలో పేర్కొన్న పై పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా లావాదేవీలు జరుపుటకు బదలాయింపు చేయలేరని గమనించగలరు.

తేది: 20-01-2024
ప్రదేశం: పెద్దఅంబర్‌పేట్, రంగారెడ్డి జిల్లా
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కాంగ్రెస్‌కు సహకరించిన మోడీ

-మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను నిలువరించేందుకు ప్రధాని మోడీ కాంగ్రెస్‌కు సహకరించారని మాజీ మంత్రి జి.జగదీశ్ రెడ్డి విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీని ఎదుర్కోవడం కన్నా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎదుర్కోవడం కష్టమని భావించి కుట్రలు చేశారన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షున్ని మార్చడం వెనుక కేసీఆర్ ఉన్నారని తప్పుడు ప్రచారం చేశారని తెలిపారు. అదే విధంగా కాళేశ్వరంపై తప్పుడు రిపోర్టు ఇచ్చి కాంగ్రెస్ కు మేలు చేశారని ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికల్లోనూ బీజేపీ, కాంగ్రెస్ కలిసి బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పని చేయనున్నాయని తెలిపారు.

పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
Piramal Capital & Housing Finance
(గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌గా తెలిసినది)
నేషనల్ ఆఫీసు: PCHFL, HDIL టవర్స్, బి-వింగ్, 6వ & 8వ అంతస్తు, అనంత్ కనేకర్ మార్గ్, బాంద్రా (తూర్పు), ముంబై-400051.
బ్రాంచ్ ఆఫీసు: డోర్ నెం.7-1-615, 616&617/ఏ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, యూనిట్లు: 1, 2 & 8, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ రాష్ట్రం.

అనుబంధం 4-రూల్ 8(1) స్వాధీనతా ప్రకటన

ఏదైతే, క్రింది సంతకందారులు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002 లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ **పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (గతంలో దీవాన్ హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్) రిజిస్టర్డు ఆఫీసు: "యూనిట్ నెం. 601, 6వ అంతస్తు, అమిత్ బిల్డింగ్, అగస్త్య కార్పొరేట్ పార్క్, కమని జంక్షన్, అగ్నిమాపక కేంద్రం ఎదురుగా, ఎల్‌బిఎస్ మార్గ్, కుర్లా (పశ్చిమ), ముంబై-400070 మరియు దీని బ్రాంచ్ ఆఫీసులో ఒకటైన: డోర్ నెం.7-1-615, 616&617/ఏ, ఇంపీరియల్ టవర్స్, 4వ అంతస్తు, యూనిట్లు: 1, 2 & 8, అమీర్‌పేట్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500016, తెలంగాణ రాష్ట్రం యొక్క అధీకృత అధికారిగా సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగిచెల్లించుమని దిగువ రుణగ్రహీత(లు)/సహ-దరఖాస్తుదారు/హామీదారులు/తాకట్టుదారులకు డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది. రుణగ్రహీత మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలంచెందిన కారణంగా, రుణగ్రహీత(లు)/సహ-దరఖాస్తుదారు/హామీదారులు/తాకట్టుదారులకు మరియు సాధారణ ప్రజలకుప్రకటన ఇవ్వడమేమనగాసెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్స్8తో చదువబడే సదరు చట్టంలోనిసెక్షన్ 13యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటు క్రింది సంతకందారులు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనపరుచు కోవడమైనది. ప్రత్యేకించి రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారులు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో లావాదేవీలు జరుపదలచినవారు **పిసిహెచ్ఎఫ్ఎల్** వారికి దిగువ పేర్కొన్న మొత్తాలు మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటాయని తెలుపడమైనది. సెక్యూర్డుఆస్తుల విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసి చట్టంలోని సెక్షన్ 13 యొక్క ఉప-సెక్షన్(8) క్రింద రుణగ్రహీతలదృష్టిని కోరుతున్నాం.

SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(8) నియమాలప్రకారం దిగువ విధంగా కలదు:

సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క బకాయిల మొత్తం, అతను చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు పబ్లిక్ వేలం లేదా పబ్లిక్ లేదా ప్రైవేట్ ఒప్పందం నుండి కొటేషన్లు లేదా టెండర్‌ను ఆహ్వానించడం కోసం నోటీసు ప్రచురించే తేదీకి ముందు ఎప్పుడైనా సెక్యూర్డ్ రుణదాతకు టెండర్ చేయబడుతుంది. సురక్షిత ఆస్తులను లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయరు:- (i) సురక్షిత ఆస్తులు సురక్షితమైన రుణదాత ద్వారా లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయబడవు మరియు (ii) ఒకవేళ, ఈ సబ్ సెక్షన్ కింద అటువంటి మొత్తాన్ని టెండర్ చేయడానికి ముందు, లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఆస్తుల విక్రయం ద్వారా బదిలీ చేయడానికి సురక్షిత రుణదాత ఏదైనా చర్య తీసుకున్నట్లయితే, అటువంటి అటువంటి సురక్షితమైన ఆస్తులను లీజు లేదా అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి రుణదాత.'సెక్యూర్డ్ ద్వారా తదుపరి చర్యలు తీసుకోబడవు.

క్ర. సం	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	సెక్యూర్డ్ అసెట్ వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనతా తేది
1	**అనిల్ కుమార్ పోపూరి,** సి-0503, 5వ అంతస్తు, బ్లాక్ సి, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్ ది అనెక్స్, కెపిహెచ్‌బి కాలనీ 13వ ఫేజ్, కూకట్‌పల్లి గ్రామం, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-5000720. **అనిల్ కుమార్ పోపూరి,** ఫ్లాట్ నం.501, ఫ్లాట్ నెం.529, వెంకటరమణ రెసిడెన్సీ, గోకుల్ ప్లాట్లు 9వ ఫేజ్, కెపిహెచ్‌బి, హైదరాబాద్, తెలంగాణ-500085. **అనిల్ కుమార్ పోపూరి,** హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్., సర్వే నెం.30, 34 35 & 38, అవెన్యూ బిజినెస్ హబ్-టవర్, మాదాపూర్, డెల్ ఐన్ఫో టెక్ లిమిటెడ్ దగ్గర, హైదరాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-500081. **దీప్తి పోపూరి,** ఫ్లాట్ నెం.501, ఫ్లాట్ నెం.529, వెంకటరమణ రెసిడెన్సీ, గోకుల్ ప్లాట్లు, 9వ ఫేజ్, కెపిహెచ్‌బి, హైదరాబాద్-500085 బ్రాంచ్ పేరు: హైదరాబాద్-హిమాయత్‌నగర్. APP ID & Uni Code :- 01508021 & 21100043349	సి-0503, 5వ అంతస్తు, బ్లాక్ సి, ఇందు ఫార్చ్యూన్ ఫీల్డ్స్ ది అనెక్స్, కెపిహెచ్‌బి కాలనీ, 13వఫేజ్, కూకట్‌పల్లి గ్రామం, హైదరాబాద్,రంగా రెడ్డి, తెలంగాణ-500072. ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై/ యూనిట్ నెం.సి0504, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: లాబీ/యూనిట్ నెం.సి0505.	**25 సెప్టెంబర్-2023 & రూ.40,57,572/-** (రూపాయలు నలభైలక్షల యాభైఏడువేల ఐదువందల డెబ్బైరెండు మాత్రమే)	20-01-2024
2	**సంతోష్ రెడ్డి గాదే,** 202, 2వ అంతస్తు, వెంకట సాయి రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.4 ఏ/5, 4 ఏ/6, సర్వే నెం.117, మాదిపల్లి (గ్రా) & జిపి, ఘట్‌కేసర్, హైదరాబాద్, తెలంగాణ-500039. **సంతోష్ రెడ్డి గాదే** ఇ.నెం.6-2-పి684, బాలాజీ నగర్, సెయింట్ మేరీ హై స్కూల్ దగ్గర, జనగాం, వరంగల్, తెలంగాణ-506167. **సంతోష్ రెడ్డి గాదే,** మండల పరిషద్ ప్రాథమిక పాఠశాల, ఆర్టీసీ కాలనీ, నెల్లుట్ల గ్రామ పంచాయతీ, లింగాల, ఘన్‌పూర్, వరంగల్, తెలంగాణ-506167. **మధులత గాదే,** ఇ.నెం.6-2-పి684, బాలాజీ నగర్, సెయింట్ మేరీ హై స్కూల్ దగ్గర, జనగాం, వరంగల్, తెలంగాణ-506167. బ్రాంచ్ పేరు: హైదరాబాద్-కూకట్‌పల్లి APP ID & Uni Code :- 00829793 & 08500002083	నెం.202, 2వ అంతస్తు, వెంకట సాయి రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.4 ఏ/5, 4 ఏ/6, సర్వే నెం.117, మదిపల్లి (గా) & జిపి, ఘట్కేసర్, హైదరాబాద్, తెలంగాణ-500039. ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.201, తూర్పు: కారిడార్ & మెట్లు, పడమర: ఓపెన్ టు స్కై	**25 సెప్టెంబర్-2023 & రూ.7,08,305/-** (రూపాయలుఏడు లక్షల ఎనిమిది వేల మూడువందల ఐదు మాత్రమే)	19-01-2024
3	**సుభాష్ చందర్ డి,** ఫ్లాట్ నెం.79/బి & 80/ఏ లో ఇల్లు, సాయి కుషి నగర్, బి/ఎస్ కలెక్టర్ కార్యాలయం సంగారెడ్డి మున్సిపాలిటీ, సంగారెడ్డి జిల్లా., మెదక్, తెలంగాణ-502001. **సుభాష్ చందర్ డి,** ఇంటి నెం.5-1-92/5/10, గణేష్‌నగర్, సంగారెడ్డి టౌన్, మరియు మండలం, సంగారెడ్డి, మెదక్, తెలంగాణ-502001. **సుభాష్ చందర్ డి,** విక్టోరియా వాటర్ ప్రూఫింగ్, కలెక్టరేట్ ఆఫీస్ ఎదురుగా, పోతిరెడ్డి పల్లి, సంగారెడ్డి, మెదక్, తెలంగాణ-502285. **విక్టోరియా దప్పు,** ఇంటి నెం.5-1-92/5/10, గణేష్‌నగర్, సంగారెడ్డి టౌన్, మరియు మండలం, సంగారెడ్డి, మెదక్ తెలంగాణ-502001. బ్రాంచ్ పేరు:- సంగారెడ్డి APP ID & Uni Code :- 01853742 & 11500002372	ఫ్లాట్ నెం 79/బి& 80/ఏ లో ఇల్లు, సాయి కుషీనగర్, బి/ఎస్ కలెక్టర్ కార్యాలయం సంగారెడ్డి మున్సిపాలిటీ సంగారెడ్డి జిల్లా మెదక్, తెలంగాణ-502001. ఉత్తరం: 60' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం.88& 89, తూర్పు: ఫ్లాట్ నెం.79/పార్ట్-ఎ, పడమర: ఫ్లాట్ నెం.80/పార్ట్ బి.	**27 అక్టోబర్-2023 & రూ.38,38,815/-** (రూపాయలు ముప్పైఎనిమిది లక్షల ముప్పైఎనిమిది వేల ఎనిమిది వందల పదిహేను మాత్రమే)	17-01-2024
4	**ఆనంద్ కుమార్ జంగం,** ప్లాట్ నెం.68, హెచ్ఎండిఏ లేఅవుట్, సర్వేనెం.717 పార్ట్, 718 పార్ట్ మరియు 723 పార్ట్, దివ్యనగర్, కొర్రెముల్ గ్రామ, ఘట్‌కేసర్, హైదరాబాద్, తెలంగాణ-500025. **ఆనంద్ కుమార్ జంగం,** ఇ.నెం.2-2-647/77/ఙ, శ్రీనివాస నగర్ కాలనీ, బాగ్అంబర్‌పేట్, అంబర్‌పేట్ హైదరాబాద్, హైదరాబాద్ తెలంగాణ-500013. **ఆనంద్ కుమార్ జంగం,** 4వ అంతస్తు, బ్లాక్ 1, సైబర్ పెర్ల్, హైటెక్ సిటీ, మాదాపూర్ హైదరాబాద్, రంగా రెడ్డి, తెలంగాణ-500081. **శివజ్యోతి జంగం,** ఇ.నెం.2-2-647/77/ఙ, శ్రీనివాస నగర్ కాలనీ, బాగ్అంబర్‌పేట్, అంబర్‌పేట్ హైదరాబాద్, హైదరాబాద్ తెలంగాణ-500013. బ్రాంచ్ పేరు:- హైదరాబాద్ - హిమాయత్ నగర్ APP ID & Uni Code :- 00977752&00700011616	ప్లాట్ నెం.68, హెచ్ఎండిఏ లేఅవుట్, సర్వేనెం.717 పార్ట్, 718 పార్ట్ మరియు 723 పార్ట్, దివ్యనగర్, కొర్రెముల్ గ్రామ, ఘట్‌కేసర్, హైదరాబాద్, తెలంగాణ-500025. ఉత్తరం: ఫ్లాట్ నెం.67, దక్షిణం: 30 అడుగుల రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం.57, పడమర: 30 అడుగుల రోడ్డు	**27 మార్చ్, 2018 & రూ.3,66,114.72** (రూపాయలు మూడులక్షల ముప్పైఆరువేల ఒకవంద పద్నాలుగు & డెబ్బైరెండు మాత్రమే)	20-01-2024

తేది: 23-01-2024, ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, పిరమల్ క్యాపిటల్ & హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

SPANDANA SPHOORTY FINANCIAL LIMITED
(CIN: L65929TG2003PLC040648)
Regd. Office: Galaxy, Wing B, 16th Floor, Plot No.1, Sy.No.83/1, Hyderabad Knowledge City, TSIIC, Raidurg Panmaktha, Hyderabad-500081, Telangana, India.
Phone No. : 040-4812 6666, Website: www.spandanasphoorty.com

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క సారాంశం

(రూపాయలు మిలియన్లలో పేర్కొనకపోతే)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31-12-2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2023 (ఆడిట్‌చేయనివి)	గత సంవత్సరం 31 మార్చ్, 2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్‌ల నుండి పూర్తి ఆదాయం	6,260.33	3,546.61	17,479.13	14,007.54
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల ముందు)	1,703.46	960.44	4,984.02	178.28
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,703.46	960.44	4,984.02	178.28
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,274.03	713.70	3,720.70	123.94
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	1,268.35	879.52	3,713.98	(280.69)
6	ఈక్విటీ వాటా మూలధనం	**711.77**	**709.83**	**711.77**	**709.83**
7	రిజర్వులు (గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)				30,282.65
8	వాటా ఒక్కొంటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)- (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ (రూ.)	17.91	10.05	52.37	1.74
	డైల్యూటెడ్ (రూ.)	17.60	10.03	51.72	1.74

గమనికలు: 1. పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు **22 జనవరి, 2024**న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. సదరు సంవత్సరంలో కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆర్థిక నివేదికలు రెండింటిపై మార్పులేని అభిప్రాయాన్ని చట్టబద్ధ ఆడిటర్లు వ్యక్తం చేశారు.
2. కీ స్టాండ్‌అలోన్ ఆర్థిక సమాచారం.

వివరాలు	ముగిసిన త్రైమాసికం 31-12-2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన త్రైమాసికం 31-12-2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన తొమ్మిది నెలలు 31-12-2023 (ఆడిట్‌చేయనివి)	గత సంవత్సరం 31మార్చ్,2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	5,912.28	3,401.50	16,623.74	13,286.60
పన్నుకు ముందు లాభం	1,581.48	938.21	4,625.06	182.47
పన్ను తరువాత నికర లాభం	1,182.81	692.72	3,457.19	123.37

3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్‌డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌లతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్స్: www.bseindia.com మరియు www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా: www.spandanaspoorty.com పై అందుబాటులో ఉంటాయి.
4. అవసరమైనచోట పరిగణించుటకు గత సంవత్సరపు/కాలవ్యవధి యొక్క అంకెలు రీగ్రూప్ మరియు/ లేదా రిక్లాసిఫైడ్ చేయబడినవి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
SPANDANA SPHOORTY FINANCIAL LIMITED
సం/-
శలభ్ సక్సేనా
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఓ.
DIN: 08908237

ప్రదేశం: హైదరాబాద్
తేది: 31 జనవరి, 2023

ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికీ తీసుకెళ్తాం

- 26న రాష్ట్రవ్యాప్తంగా ట్రాక్టర్, వాహనాల ర్యాలీ
- ఫిబ్రవరి 16న గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలి
- ఎస్‌కేఎం, కార్మిక సంఘాల జేఏసీ పిలుపు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వ తీరును ఇంటింటికీ తీసుకెళ్తామని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), కార్మిక సంఘాల జేఏసీ, వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రకటించాయి. బీజేపీని గద్దెదించడమే తమ లక్ష్యమని పిలుపునిచ్చాయి. కేంద్రంలోని బీజేపీ సర్కారు అమలు చేస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహనాల ర్యాలీలను నిర్వహిస్తున్నట్టు వెల్లడించాయి. వచ్చేనెల 16న గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని కోరాయి. సోమవారం హైదరాబాద్‌లోని నారాయణగూడ ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎస్‌కేఎం, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌కేఎం కన్వీనర్లు టి సాగర్, పశ్యపద్మ, రాయల చంద్రశేఖర్, బిక్షపతి, జక్కుల వెంకటయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ బాలమల్లేష్ మాట్లాడుతూ చారిత్రాత్మక రైతు ఉద్యమ సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టాన్ని చేయలేదన్నారు. రుణమాఫీ చట్టం రూపొందించలేదని అన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించలేదని చెప్పారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. దేశంలో సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. బడ్జెట్‌లో నిధులకు కోత పెడుతున్నారనీ, ఎరువుల సబ్సిడీని తగ్గిస్తున్నారని చెప్పారు. 2013 భూసేకరణ చట్టానికి కేంద్రం తూట్లు పొడిచిందన్నారు. విద్యార్థి, యువజన, మహిళా, సామాజిక సంఘాలు, మేధావులను ఈ ఉద్యమంలో భాగస్వాములను చేస్తామని అన్నారు. రైతు సమస్యలను పరిష్కరించకపోవడం, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. మతోన్మాదానికి అండగా ఉంటారా?, ప్రజా సమస్యల పరిష్కారానికి అండగా ఉంటారా? రాజకీయ పార్టీల నేతలు నిర్ణయం తీసుకోవాలని కోరారు. బీజేపీకి వ్యతిరేకంగా సాగుతున్న ఈ పోరాటంలో రాజకీయ పార్టీలు భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య పార్క్ నుంచి ఇందిరాపార్క్ వరకు వాహనాల ర్యాలీని చేపడతామన్నారు. రైతులు, కార్మికులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను మోడీ ప్రభుత్వం పరిష్కరించకుండా వాటిని దారి మళ్లించటంలో భాగంగానే బాల రాముడి ప్రాణప్రతిష్ట పేరుతో మభ్యపెడుతున్నదని విమర్శించారు. మతం, రాముడు, నమ్మకం, భక్తి వ్యక్తిగతమైనవని అన్నారు. బీజేపీ పాలకులు మతాన్ని రాజకీయాలకు జోడించి హిందూత్వ నినాదాన్ని ముందుకు తెచ్చేందుకు కుట్ర చేస్తున్నారని చెప్పారు. తద్వారా మెజార్టీగా ఉన్న హిందువుల ఓట్లు పొందటానికి చేస్తున్న కుతంత్రం ఇది అని విమర్శించారు.

బీజేపీని గద్దెదించడమే మా లక్ష్యం

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్, మహిళా విభాగం కన్వీనర్ బొప్పని పద్మ, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కె కాంతయ్య, ఎస్‌కేఎం నాయకులు శంకర్, పల్లవి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

ఇన్నేళ్లూ ఏం చేశావు?

- ఎన్నికల వేళ గుర్తొచ్చామా?
- బీజేపీ ఎంపీని అడ్డుకున్న దళితులు



బెంగళూరు : కర్నాటకలోని మైసూరు ఎంపీ ప్రతాప్ సింహకు చేదు అనుభవం ఎదురైంది. తమ గ్రామానికి రావద్దంటూ మైసూరు జిల్లా గుజ్జెగౌడనపురా గ్రామ దళితులు సోమవారం ఆయన్ని అడ్డుకున్నారు. అయోధ్యలో జరిగిన బాల రాముడి ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకొని గ్రామ స్థులు ఓ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గ్రామంలో ఓ దేవాలయ నిర్మాణం కోసం భూమిపూజను నిర్వ హించారు. దీనికి హాజరయ్యేందుకు ఎంపీ రాగా వారు ఆయన్ని నిలువరించారు. అయోధ్య రామ మందిరంలో ఏర్పాటు చేసిన రామ్ లల్లా విగ్రహానికి అవసరమైన శిలను గ్రామానికి చెందిన దళితుడైన రామదాసు తన భూమి నుంచి విరాళంగా అందజేశారు. దేవాలయ నిర్మాణానికి కావాల్సిన భూమిని కూడా ఆయనే ఉచితంగా ఇచ్చారు.

మెడ చుట్టూ కాషాయ కండువా వేసుకున్న ప్రతాప్ సింహ దళితులలో వాగ్వివాదానికి దిగిన దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. నిరసన తెలుపుతున్న ఓ వ్యక్తిపై పోలీసులు జులుం ప్రదర్శించారు. అతని మెడపై చేతులు వేసి దౌర్జన్యం చేశారు. 'మీరు గత పది సంవత్సరాలుగా ఈ ఊరికి రాలేదు. ఇప్పుడు రాజకీయ కారణాలతో వచ్చారు. అసలు మీరు ఎప్పుడూ మేము చెప్పేది విన్పించుకోలేదు. మీరు ఇక్కడికి రావడం మాకు ఇష్టం లేదు' అని తాలూకా పంచాయతీ మాజీ సభ్యుడు సురేష్ నిలదీశారు. సింహకు రక్షణగా వచ్చిన పోలీసులు అతన్ని పక్కకు లాగి ఎంపీని వాహనంలో తరలించారు. ఆ సమయంలో స్థానిక జనతాదళ్ (సెక్యులర్) ఎమ్మెల్యే జీటీ దేవెగౌడ కూడా అక్కడే ఉన్నారు. కాగా రామదాసు బంధువైన స్వామి హరోహల్లి విలేకరులతో మాట్లాడుతూ 'గత సంవ త్సరం ప్రతాప్ సింహ మా దళితుల పైన, నాయకుల పైన అవాకులు చవాకులు పేలారు.

ఆయన ఆదేశాలతో కొందరు గ్రామస్థులను అరెస్ట్ కూడా చేశారు. ఆయన మా గ్రామం గురించి ఎప్పుడూ పట్టించుకోలేదు. మా సమస్యలు అడగలేదు. ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలు దగ్గరకు వచ్చాయి. అందుకే వచ్చారు' అని అన్నారు.

గ్రామస్థుల నుండి తీవ్రమైన ప్రతిఘటన ఎదురు కావడంతో కొద్ది నిమిషాల వ్యవధిలోనే ప్రతాప్ సింహ అక్కడి నుంచి వెళ్లిపోయారు. దళితులకు నచ్చచెప్పేందుకు స్థానిక ఎమ్మెల్యే, ఇతర నేతలు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది.

సింహ గతంలో ఇద్దరు వ్యక్తులకు పార్లమెంట్ విజిటింగ్ పాసులు ఇవ్వడం, వారు ఆ పాసులతో చట్టసభలో ప్రవేశించి గలాభా సృష్టించడం తెలిసిందే. అయినప్పటికీ లోక్‌సభ స్పీకర్ ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- రాజ్యాంగం పుస్తకాన్ని గిరిజన విద్యా సంస్థల్లో ఉంచాలి : సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మార్చిలో జరగబోయే పదో తరగతి పరీక్షల్లో గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులు వంద శాతం ఉతీర్ణత సాధించాలని పంచాయితీరాజ్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. గిరిజన గురుకులాల ప్రిన్సిపల్స్, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమాధికారులతో సోమవారం హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షా ఫలితాల కోసమే కాకుండా..వారి సర్వతోముఖాభివృద్ధికి ఆయా సంస్థల అధికారులు కృషి చేయాలని సూచించారు. తమ చుట్టూ ఉన్న పరిస్థితులతో పాటు జనరల్ నాలెడ్జ్‌ను అభివృద్ధి చేయాలన్నారు. వీటితో పాటు నైపుణ్య శిక్షణ,కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా పాఠ్యాంశాల్లో భాగంగా ఉండాలని సూచించారు. అధికారులందరూ గిరిజనుల జీవన నేపథ్యం, వారు ఎదుర్కొంటున్న సమస్యల అర్థం కావాలంటే క్షేత్ర స్థాయిలో పనిచేయాలన్నారు. అప్పుడే ప్రభుత్వం ఆశించిన మేరకు అభివృద్ధి జరుగుతుందన్నారు. భారత రాజ్యాంగం పుస్తకాన్ని ప్రతి గిరిజన విద్యా సంస్థలోనూ ఉంచాలనీ, విద్యార్థులకు దీనిపై పూర్తిగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే దానిపై క్విజ్ పోటీలను నిర్వహించి విద్యార్థులు చురుకుగా పాల్గొనేలా చూడాలన్నారు. వంద శాతం ఫలితాలు సాధిస్తామని అధికారులు, ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు మంత్రి సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థులకు పౌష్టిక ఆహారంలో భాగంగా గిరిజన కార్పొరేషన్ తయారు చేసిన తేనెను ప్రతి రోజు 50 గ్రాములు ఉచితంగా ఇచ్చే పథకాన్ని మంత్రి ప్రారంభించారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ ముఖ్య కార్యదర్శి ఎ.శరత్, గిరిజన సంక్షేమ డైరెక్టర్ ఇవి నరసింహ్మా రెడ్డి, గిరిజన గురుకుల సొసైటీ కార్యదర్శి నవీన్ నికోలస్, ఆడిషనల్ డైరెక్టర్ వి. సర్వేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శంకర్, ట్రైకార్ జీఎం శంకర్ రావ్, జాయింట్ డైరెక్టర్‌లు కళ్యాణ్ రెడ్డి, సముజ్వల, డిప్యూటీ డైరెక్టర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

మార్పు వస్తుందనే భయంతోనే..

రాహుల్ యాత్రపై బీజేపీ గుండాల దాడియత్నం

- నిరసనగా టీపీసీసీ ప్రదర్శన : టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత్ జోడో న్యాయ్ యాత్రతో దేశంలో మార్పు వస్తుందనే భయంతోనే బీజేపీ గుండాలు రాహుల్ గాంధీపై దాడి చేశారని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విమర్శించారు. అస్సాంలో బీజేపీ గుండాలు అడ్డుకుని దాడికి ప్రయత్నించడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ ఇచ్చిన పిలుపులో భాగంగా టీపీసీసీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ బాబు జగ్జీవన్‌రాం విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శనలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీప్‌దాస్ మున్షీ, మంత్రి శ్రీధర్ బాబు, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, మధుయాష్కీ, ఎమ్మెల్సీలు మహేష్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్, మాజీ కేంద్ర మంత్రులు బలరాం నాయక్, రేణుక తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశంలో నెలకొన్న విపరిణామాలపై న్యాయం కోసం రాహుల్ యాత్ర చేస్తుంటే బీజేపీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటివి జరగడం మంచిది కాదని హితవు పలికారు. ప్రజలకు అందుబాటులో లేకుండా బీజేపీ పాలన చేస్తున్నదనీ, దేశంలో న్యాయం కరువైందని విమర్శించారు. దేశంలో అందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉండాలనీ, అన్ని కులాలు, మతాలు ఒక్కటేననే ప్రేమతో బతకాలని రాహుల్ భారత్ జోడో యాత్ర చేశారని గుర్తు చేశారు. ఇటీవల దేశంలో హింస పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో రెండు తెగల మధ్య జరిగిన హింసాత్మక ఘటనలపై బీజేపీని రాహుల్ గాంధీ ప్రశ్నించారనీ, మోడీ వైఫల్యాలపై నిలదీశారని తెలిపారు. దానికి కొనసాగింపుగా దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యలను ఎండగట్టాలనీ, ప్రజలను జాగరూకులను చేయాలని న్యాయ యాత్ర చేపట్టారని చెప్పారు. ఈ యాత్రతో దేశంలో ప్రజల్లో ఐక్యంగా ఉండేందుకు మనో ధైర్యం ఇస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను రాహుల్ గాంధీ వెలుగులోకి తెస్తుంటే బీజేపీ సహించలేకపోతున్నదని విమర్శించారు. బీజేపీ నాయకులు ఇలాంటి పద్ధతులను మానుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు. మాజీ మంత్రి పుష్పలీల, ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పాలి -మంత్రి శ్రీధర్ బాబు

రాహుల్ గాంధీకి భద్రత కల్పించడంలో విఫలమైన అస్సాం ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. రాహుల్‌కు వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక బీజేపీ దాడులు చేస్తున్నదని విమర్శించారు. బీజేపీ లాగే కాంగ్రెస్ పార్టీకి కూడా దేశవ్యాప్తంగా కార్యకర్తలు, అభిమానులున్నారనీ, అయినా ఎప్పుడైనా దాడులు చేశామా? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని చెప్పారు.

మా దగ్గర ఉన్నప్పుడు ఒకే...కానీ ఇప్పుడే : రేణుకాచౌదరి

అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ తమ దగ్గర ఉన్నప్పుడు బాగానే ఉండేవాడని కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి గుర్తుచేశారు. బీజేపీలోకి వెళ్లాక దారుణంగా తయారయ్యారనీ, అస్సాం ప్రజలు హిమంత్‌ను ఛీ కొడుతున్నారని తెలిపారు.

తమ్మినేనికి అద్దంకి దయాకర్ పరామర్శ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ సోమవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏఐజీ అస్పత్రి వైద్యులను అడిగి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. తమ్మినేని త్వరగా కోలుకుని ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని దయాకర్ ఆకాంక్షించారు. గుండె, కిడ్నీ, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యతో బాధపడుతున్న తమ్మినేనిని ఈనెల 16న హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. వైద్యుల బృందం నిరంతరం పర్యవేక్షిస్తున్నది. ఆస్పత్రిని సందర్శించిన వారిలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి ప్రభాకర్ ఉన్నారు.

మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక రెడీ ?

- రూ.3200 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం
- వారం రోజుల్లో సర్కారుకు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో అవినీతి చోటుచేసుకున్నట్లు తెలిసింది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విజిలెన్స్ శాఖ రిపోర్టు వారం, పది రోజుల్లో సర్కారుకు చేరే అవకాశాలు ఉన్నాయి. విజిలెన్స్ డీజీ రాజీవ్ రతన్ నేతృత్వంలోని బృందం ఇటీవల మేడిగడ్డ బ్యారేజీని సందర్శించిన సంగతి తెలిసిందే. బ్యారేజీ కుంగడం, తదితర పరిస్థితులపై సమగ్రంగా విచారణ చేసినట్టు సమాచారం. మొత్తం ప్రాజెక్టు మొత్తం నాసిరకంగా ఉన్నట్టు నివేదిక ఇవ్వనున్నట్టు సమాచారం. కాగా మధ్యంతర నివేదికను ప్రభుత్వానికి ఇచ్చేందుకు రాజీవ్‌రతన్ బృందం సన్నాహాలు చేస్తున్నట్టు తెలిసింది.కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు పనులకు ఇప్పటి వరకు రూ.1.26 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. ఇంకా రూ. 50 వేల కోట్లు కావాలని పాత సర్కారు అంచనా. అయితే ఇటీవల సాగునీటి, ఆర్థిక శాఖల సమీక్షలో కాళేశ్వరం కోసం ఇంకా కనీసం రూ.25 వేల కోట్లు అవసరమని తేల్చారు. ప్రపంచవ్యాప్తంగా భారీ ప్రచారం చేసుకున్న బీఆర్ఎస్ సర్కారు ఇప్పుడు కాళేశ్వరం కుంగుబాటు నేపథ్యంలో అప్రతిష్టపాలైంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోవడానికి ఒక కారణమైంది. దీనిపై ఇంటెలిజెన్స్ సైతం గతంలోనే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నివేదికలిచ్చింది. రాజీవ్ రతన్ త్వరలో ఇచ్చే నివేదికలో సుమారు రూ. 3200 కోట్ల మేర అవినీతి జరిగినట్టు పేర్కోనే అవకాశం ఉన్నట్టు సమాచారం. పూర్తిస్థాయి విచారణ పూర్తికానప్పటికి, త్వరలో పార్లమెంటు ఎన్నికలు ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్‌ను టార్గెట్ చేసేందుకు కాంగ్రెస్ సర్కారు మధ్యంతర నివేదికను తెప్పించుకుంటున్నద నే ప్రచారం రాజకీయవర్గాల్లో జరుగుతున్నది.

గోద్రా సబ్ జైలులో లొంగిపోయిన బిల్కిస్ బానో కేసు దోషులు

అహ్మదాబాద్ : బిల్కిస్ బానో కేసులో 11 మంది దోషులు గుజరాత్‌లోని పంచమహల్ జిల్లాలో గల గోద్రా సబ్‌జైలులో లొంగిపోయారు. గుజరాత్ ప్రభుత్వం దోషులకు మంజూరు చేసిన రెమిషన్‌ను భారత సర్వోన్నత న్యాయస్థానం ఈ నెల 8న రద్దు చేసిన విషయం విదితమే. రెండు వారాల్లో జైలు అధికారుల ముందు లొంగిపోవాలని ఈ సందర్భంగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో కోర్టు ఆదేశాల మేరకు దోషులు సబ్ జైలులో సరెండరయ్యారు.

జీవో 142ను రద్దు చేయాలి

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మానవ వనరుల హేతబద్ధీకరణ కోసమంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన జీవో 142 లోపభూయిష్టంగా ఉందని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ విమర్శించింది. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ నెహ్రూ చంద్ నాయక్ ఒక ప్రకటన విడుదల చేశారు. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తీసుకోకుండా ఏకపక్షంగా విడుదల చేసిన ఈ జీవో ప్రజారోగ్యరంగానికి గొడ్డలిపెట్టు లాంటిందని తెలిపారు. టీబీ శానిటోరియం, రాష్ట్ర స్థాయి శిక్షణా కేంద్రాల ఎత్తివేత, కొన్ని పోస్టుల రద్దు నిర్ణయాలు సహేతుకంగా లేవని పేర్కొన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లమా ఇన్ హెల్త్ ఎడ్యుకేషన్ చేసిన హెల్త్ ఎడ్యుకేటర్లను పరిగణలోకి తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 123 ఇన్‌స్టిట్యూట్‌లను రద్దు చేస్తే 4,318 ఉద్యోగాలను కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేశారు. జీవో రద్దు కాకుండా అమలు చేసేందుకు కొంత మంది ఉన్నతాధికారులు అత్యుత్సాహంతో దొడ్డిదారిన ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జోక్యం చేసుకుని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు.

అంగన్‌వాడీ ఉద్యోగులందరికీ ఒకేసారి వేతనాలివ్వాలి

- డిసెంబర్ నెల వేతనాలు ఇవ్వని జిల్లాలకు తక్షణమే చెల్లించాలి
- తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగులందరికీ ఒకేసారి వేతనాలివ్వాలనీ, డిసెంబర్ నెల వేతనాలు అందని జిల్లాలకు తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత, కోశాధికారి పి.మంగ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణకు ఆన్‌లైన్ ద్వారా లేఖ పంపారు. 'ప్రతి నెలా 14న అందాల్సిన వేతనాలను 21 వేశారు. అదీ కొన్ని జిల్లాలకే. ఆదిలాబాద్, పెద్దపల్లి, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, మంచిర్యాల, మేడ్చల్, నిర్మల్, రంగారెడ్డి, మెదక్ తదితర జిల్లాల్లో డిసెంబర్ నెల వేతనాలు ఇంకా రాలేదు. కొన్ని జిల్లాలకు వేతనాలు వచ్చి, కొన్ని జిల్లాలకు వేతనాలు ఇంకా రాకపోవడంతో అంగన్‌వాడీ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఒకేపని చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనాలిచ్చే సందర్భంలో ఈ విధంగా వ్యత్యాసం చూపించడం సమంజసం కాదు' అని కరుణ దృష్టికి లేఖ ద్వారా తీసుకెళ్లారు. ప్రతినెలా 14వ తేదీనే వేతనాలు చెల్లిస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీని కూడా ప్రస్తావించారు. పై అంశాలు పరిశీలించి పరిష్కరించాలనీ, అంగన్వాడీ ఉద్యోగులందరికీ ప్రతినెలా 14వ తేదీన ఒకేసారి వేతనాలు చెల్లించాలని కోరారు.

వేతనాల పెంపు, పర్మినెంట్ కోసం ఫిబ్రవరి 16న జీహెచ్ఎంసీ కార్మికుల సమ్మె : జేఏసీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



వేతనాల పెంపు, పర్మినెంట్ కోసం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఫిబ్రవరి 16న కార్మికులంతా సమ్మెలోకి వెళ్లాలని జీహెచ్ఎంసీ కార్మిక, ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపునిచ్చింది. సమ్మె సన్నాహకంలో భాగంగా ఈ నెల 26 మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్‌లో వాహనాలతో నిరసన ర్యాలీ తీయాలనీ, ఫిబ్రవరి 6 మధ్యాహ్నం రెండు గంటలకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద సదస్సు నిర్వహించాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 7 నుంచి 14 వరకు సర్కిల్, జోన్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలనీ, ఫిబ్రవరి 16 సమ్మె విజయవంతం చేయాలని తీర్మానించింది. సోమవారం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బారామారావు అధ్యక్షతన జేఏసీ సమావేశం జరిగింది. అందులో మున్సిపల్ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ చైర్మెన్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, సీఐటీయూ యూనియన్ నాయకులు జె. వెంకటేష్, పి. సుధాకర్, శ్రావణ్‌కుమార్, మల్లేష్, యాదమ్మ, మంగపతి, అంజయ్య, ఏఐటీయూసీ నాయకులు మద్దిలేటి, హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు అంజాద్, భిక్షపతి, బీఆర్‌టీయూ యూనియన్ నాయకులు కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ కమిషనర్‌కు జేఏసీ బృందం సమ్మె నోటీసు అందజేసింది. కార్మిక చట్టాలను అమలు చేయాలనీ, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి కార్మికులను పర్మినెంట్ చేయాలనీ, పీఎఫ్, ఈఎస్ఐని ఖచ్చితంగా అమలు చేయాలని కోరింది. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలనీ, కేటగిరీల వారీగా వేతనాలివ్వాలని డిమాండ్ చేసింది. ఆరు గ్యారంటీల్లో మున్సిపల్ కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. వయస్సు మీరిన, చనిపోయిన కార్మికుల కుటుంబాలలో ఒకరికి ఎలాంటి జాప్యం లేకుండా ఉద్యోగం ఇవ్వాలనీ, బయో మెట్రిక్ హాజరు పట్టీలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని డిమాండ్ చేసింది.

హైకోర్టు తీర్పు ప్రకారం జీహెచ్ఎంసీ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలనీ, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి-సమాన వేతనం ఇవ్వాలని కోరింది. పారిశుద్ధ్య సేవల్లో ప్రయివేటు చర్యలను ఉపసంహరించాలనీ, రాంకీ తదితర ప్రయివేటు ఇంజినీరింగ్ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేసింది. గత ఒప్పందాల ప్రకారం జీహెచ్ఎంసీ కార్మికులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరింది.

ధరణిపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది

- ఇప్పటికే అనేక సమస్యలను గుర్తించాం
- త్వరలో మధ్యంతర నివేదిక
- ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ధరణిపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉందనీ, సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ధరణి కమిటీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎం.కోదండరెడ్డి తెలిపారు. సోమవారం సీఎల్‌పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కమిటీ ధరణి పోర్టల్‌లో ఉన్న సమస్యలపై లోతుగా అధ్యయనం చేస్తున్నదనీ, ఇప్పటి వరకు గుర్తించిన సమస్యలు, వాటి పరిష్కారంపై సాధ్యమైనంత త్వరగా మధ్యంతర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని వెల్లడించారు. ఈ రంగంలో నిష్ణాతులైన ఎంపిక చేసిన నలుగురైదుగురు కలెక్టర్లతో ఈ నెల 24 సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నట్టు తెలిపారు. ఆర్డీవో, ఎమ్మార్వోలతో పాటు భూ సమస్యలతో సంబంధమున్న వ్యవసాయ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తదితర శాఖలతో సమావేశం కానున్నట్టు చెప్పారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి రైతులతో పాటు అన్ని పక్షాల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని రెవెన్యూ విధానాలను సైతం అధ్యయనం చేయనున్నట్టు తెలిపారు. 2014కు ముందున్న రెవెన్యూ విధానాన్ని కాదని గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ పోర్టల్ తప్పిదాల వల్ల కొంత మంది రైతులు తమ భూ హక్కును కోల్పోయారనీ, ఫలితంగా వారికి రావాల్సిన రాయితీలు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కమిటీ సభ్యులు మాజీ ఐఏఎస్ అధికారి రేమండ్ పీటర్ మాట్లాడుతూ ధరణిలోని సమస్యలను తాత్కాలిక, దీర్ఘకాలిక అని రెండు రకాలుగా విభజించామన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలకు పరిష్కారాలు కనుగొని తగిన సిఫార్సులను ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మధుసూదన్, సునీల్, లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

సంపాదకీయం

పేదరికం తగ్గిందంట!

దేశంలో కుట్రకు తెరలెగిసింది. పేదలను పేదలే కాదంటున్నారు. ఆ జాబితా నుంచి వారిని తొలగించారు. ఉన్న పళంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి బలవంతంగా గెంటివేయబడ్డారు. తాజాగా విడుదలైన నిటి అయోగ్ నివేదిక ఫలితం ఇదే. ఇప్పుడు వారికి సంక్షేమ పథకాలు నిరాకరించబడతాయి. ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్టు ఈ రాజకీయ వ్యూహం వెనుక రెండు లక్ష్యాలనున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పాతికకోట్ల మందిని ప్రభుత్వ సంక్షేమ పరిధిలో నుంచి గెంటేయడం ఒకటి అయితే, ఘనత వహించిన పాలనలో పేదల సంఖ్య తగ్గిందని ఎన్నికల ముందు ప్రచారం చేసుకోవడం రెండోది.

2013-14లో 29.17శాతంగా ఉన్న పేదరిక నిష్పత్తి 2022-23 నాటికి 11.28శాతానికి దిగివచ్చిందంటోంది నిటి అయోగ్. కానీ, ఇవి అసత్యాలే అని కుండబద్దలు కొట్టి మరి చెబుతుంది ఆక్స్ ఫామ్ నివేదిక. అన్నింటిలోనూ మన దేశం నేల చూపులే తప్ప తలెత్తుకునే పరిస్థితి లేదని ఆ నివేదిక సారాంశం. ఇలా.. ఏ రంగం వైపు చూసినా 'ఏమున్నది గర్వ కారణం' అన్నట్టుగానే పరిస్థితులున్నాయి.

దారిద్ర్య రేఖ దిగువన కొరతల కొలిమిలో మగ్గుతున్న వారెందరో నిగ్గుతేల్చడానికి అనుసరిస్తున్న విధివిధానాలను తప్పులతడకగా నోబెల్ పురస్కార గ్రహీత అమర్త్యసేన్ గతంలోనే తూర్పారపట్టారు. ఆకలిని, పోషకాహార లోపాల్ని దీటుగా ఎదుర్కోవడంలో 25 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు విఫలమవుతున్నట్టు ఆమధ్య నిటిఆయోగే స్వయంగా వెల్లడించింది. గతంలో మన్మోహన్‌సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు వేసిన సురేష్ టెండూల్కర్ కమిటీలాంటివి కూడా పేదరికాన్ని కొలవడానికి నగరాల, పట్టణాలకు, గ్రామాలకు వేర్వేరు కొలమానాలను పెట్టారు. ఇప్పుడు ఆ కొలమానాలు కూడా లేని స్థితిలో నిటి అయోగ్ ఇప్పుడు వల్లె వేస్తున్నవన్నీ కేవలం ఉజ్జాయింపు లెక్కలే. జాతీయ నమూనా సర్వే స్థానే పేదరిక అధ్యయనం నిర్వహించాలన్న పార్లమెంటరీ స్థాయిసంఘం సిఫార్సుకు ఆమోదం లభించే దాకా, ఎవరేం చెప్పినా... అవన్నీ కాకిలెక్కలే!

దేశంలో ఆకలితో నకనకలాడుతున్నవారు 50 కోట్లపైనేనని సక్సేనా కమిటీ, 75కోట్లని అర్జున్‌సేన్ గుప్తా కమిటీ లెక్కలుకట్టాయి. దేశవ్యాప్తంగా 81.35 కోట్ల మంది అన్నార్తులకు ఉచితంగా తిండిగింజల పంపిణీ కార్యక్రమాన్ని మరో ఏడాది పాటు ఈ మోడీ ప్రభుత్వమే పొడిగించింది. అంటే దీని అర్థమేమిటి? ఇప్పటికీ వ్యవసాయం, చేనేత, లఘు పరిశ్రమలు వంటివి పడావుపడి సంక్షోభంలో కొట్టాడుతున్న కోట్లాది జీవితాలు అర్ధాకలి, పస్తులతోనే గడుస్తున్నాయి. 125 దేశాలను పరిగణనలోకి తీసుకున్న అంతర్జాతీయ ఆకలిసూచీలో భారత్‌కు111వ స్థానం దక్కడం దేశీయంగా ఆకలి మంటల ప్రజ్వలనాన్ని కళ్లకు కడుతోంది.

75ఏండ్ల స్వాతంత్ర్యం తరువాత కూడా ఈ దేశంలో ఆకలే రాజ్యమేలుతుంటే.. ఇన్నేండ్లుగా మన దేశాధినేతలేం చేస్తున్నట్టు..!? ఎన్ని ప్రభుత్వాలు మారినా "అందరిదీ పేదరికంపై యుద్ధమే.." ! పేదరిక నిర్మూలనకే అన్ని పథకాలు. బడ్జెట్‌లో వేలకోట్లు కేటాయింపులు... పథకాలు అమలవుతూనే ఉంటాయి, వేల కోట్లు ఖర్చవుతూనే ఉంటాయి. అయినా అదేం విచిత్రమోగానీ ఇవేవి పేదరికాన్ని నిర్మూలించలేదు సరికదా "ఆకలి సూచి"ని మాత్రం మరింత పెంచుతున్నాయి! గత ప్రధానుల కంటే రెండాకులు ఎక్కువే "చదివి"న మోడీ అధికారంలోకి వచ్చేనాటికి ప్రపంచ ఆకలిసూచీలో 55వ స్థానంలో ఉన్న దేశాన్ని 2021 నాటికి 101వ స్థానానికి తీసుకువెళ్లి "ఆకలి" అభివృద్ధిలో మన దేశాన్ని ఎవరూ అందుకోలేనంత ఎత్తులో నిలబెట్టారు మోడీజీ.



ఒక దేశప్రగతిలో ప్రజారోగ్యం ప్రధాన భూమిక పోషిస్తుంది. అందుకు సరైన పోషక విలువలు కలిగిన సంతులిత ఆహారం అత్యంత ప్రధానం. మన దేశంలో ఎంతమంది ప్రజలకు నాణ్యమైన పౌష్టికాహారం అందుతుంది అనేది ప్రశ్న. పేదరిక నిర్మూలనే తమ ప్రధాన ఎజెండా అంటూ అధికారంలోకొచ్చిన బీజేపీ... పేదరికం, పౌష్టికాహార లోపం, నిరక్షరాస్యత తన ముందున్న అతిపెద్ద సవాళ్లనీ, వీటి నుంచి ఈ దేశాన్ని విముక్తి చేయడమే తన ధ్యేయమనీ కూడా చెప్పింది. కానీ, కమలనాథుల పాలన అందుకు పూర్తి భిన్నం. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఊరిస్తున్నాయి. స్థిరమైన ఉపాధి లేక కాంట్రాక్ట్ ఉద్యోగాలపై ఆధారపడుతున్నారు. చాలీచాలని జీతాలతో విద్యా, వైద్యానికే సరిపోని పరిస్థితి. మరి పౌష్టికాహారం తినడమేలా సాధ్యమవుతుంది. వీటన్నింటిని విస్మరిస్తూ నిటి అయోగ్ 25 కోట్ల మంది భారతీయులు పేదరికపు కోరల నుంచి బయటపడ్డారని చెప్పడమంటే దేశాన్ని తప్పుదోవపట్టించడమే.

ఏ దేశ సుస్థిరాభివృద్ధికైనా ప్రజారోగ్యం, ప్రజల ఆకలి సమస్యను పరిష్కరించడమే గీటురాయి. అదే సుస్థిరాభివృద్ధి అవుతుంది. కానీ, ఎత్తైన విగ్రహాలు పెట్టడంలోనో, ఉన్న భవనాలను కూల్చి విలాసవంతమైన భవంతులు కట్టడంలోనో ఉండదు. మనిషి అంతరిక్షానికి ప్రయాణిస్తున్న కాలంలో కూడా ఇంకా "ఆకలి" అనేది తీరని సమస్యగానే ఉండటం ఎంత విషాదం..!? "ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్.." అన్న ప్రశ్న ఇప్పుడు గురజాడదే కాదు... తిండికి మలమలలాడుతున్న కోట్లాది భారతీయులది. దీనికెవరు సమాధానం చెప్పాలి?

ఏ దేశ సుస్థిరాభివృద్ధికైనా ప్రజారోగ్యం, ప్రజల ఆకలి సమస్యను పరిష్కరించడమే గీటురాయి. అదే సుస్థిరాభివృద్ధి అవుతుంది. కానీ, ఎత్తైన విగ్రహాలు పెట్టడంలోనో, ఉన్న భవనాలను కూల్చి విలాస వంతమైన భవంతులు కట్టడంలోనో ఉండదు. మనిషి అంతరిక్షానికి ప్రయాణిస్తున్న కాలంలో కూడా ఇంకా "ఆకలి" అనేది తీరని సమస్యగానే ఉండటం ఎంత విషాదం..!? "ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్.." అన్న ప్రశ్న ఇప్పుడు గురజాడదే కాదు... తిండికి మలమలలాడుతున్న కోట్లాది భారతీయులది. దీనికెవరు సమాధానం చెప్పాలి?

ఏమండోయ్! ఎప్పుడూ మీ రాముడి గోలేనా? మా సీతమ్మ తల్లిని పట్టించుకునేది ఏమైనా ఉన్నదా?

మళ్ళీ ఏమిటే కొత్తరకం ఫిటింగ్. దేశమంతా రామమయం అంటూ ఊగిపోతూ విగ్రహ ప్రతిష్టాపన జరగబోతుంటే.

ఊపడం... ఊగటం... అని మీరనుకుంటే సరా? కాస్త వాస్తవాలు కూడా చూడాలిగా...

అదేంటి? నీవు విపక్షాల మాదిరి హిందూ ద్వేషిలా మాట్లాడుతున్నావు?

రాముడి పేరుగాక సీతమ్మ తల్లి పేరెత్తితేనే హిందూ ద్వేషినై పోతానా? మోసాలతో ఏ ఘనకార్యాలు సాధించలేరని మన పురాణాలు కూడా చెబుతున్నాయండీ....

ఇందులో మోసం ఏముంది. శుభమా అంటూ రామ విగ్రహ ప్రతిష్ట జరుగుతుంటే. అందులో ప్రతి ఒక్కరూ భక్తి పారవశ్యంతో పాల్గొనాలని కోరుకోవడం కూడా ఒక మోసమేనా?

ఇలా రండి. అహా. సీతలేకుండా రాముడుంటాడా? హుందాగా గౌరవంగా ఉన్న ఏ జంటను చూసినా, ముచ్చటగా సీతారాముల్లా ఉన్నారని ప్రశంసిస్తారు. అవునా.. అలాగే కేవలం రాముడొక్కన్నే భుజాన వేసుకుని భజన చేయడం నాకు నచ్చలా...

అయోధ్యలో విగ్రహ ప్రతిష్టాపన బాలరాముడిది గనుక అక్కడ సీత ఉండదు. అయోధ్యలోనే రాముడు పుట్టాడు గనుక అందుకు చిహ్నంగా బాలరామున్ని ప్రతిష్టిస్తున్నారు.

అయితే 'కౌసల్యా సుప్రజారామా!' అంటూ తల్లి కౌసల్య ఒడిలోని శిశు రాముడ్ని ప్రతిష్టించవచ్చుగా. మీరు స్త్రీ ద్వేషులు గనుక రాముడ్నొక్కడ్నే తలకెత్తుకున్నారు. తల్లీ

భార్య లేకుండా ఏ పురుషుడైనా జన్మెత్తగలడా? అసలు సృష్టి ఉంటుందా? ఉండదు. అయినా మమ్మల్ని స్త్రీ ద్వేషి అంటావేంటి?

మీరు మాత్రం మిమ్మల్ని విమర్శించిన వారిని హిందూ ద్వేషులనటంలా.

కొత్త ఏడాది - కొత్త వేడుక



అది రాజకీయం. హిందువులందర్నీ ఒక్కటిగా చేయడానికి అలా అనాలి.

నేను మోసం అంటున్నాను. మీరు రాజకీయం అని అంటున్నారు.

అయినా రామాయణంలో సీతకు జరిగిన నష్టం ఏమిటే? నీవు తెగ ఇదైపోతున్నావ్.

1. రావణుడు సీతను చెరబట్టి లంకకు తీసుకుపోయి అశోకవనం లో బంధించాడు గనుకన అయోధ్యకు తిరిగి రాగానే తన పాతివ్రత్యం నిరూపించుకోమని అగ్నిప్రవేశం చేయించాడు రాముడు. బాధితురా లైన సీతకే అగ్ని పరీక్ష. ఇది సీతకు జరిగిన అన్యాయం కాదా?

2. నిండు గర్భవతి అని చూడక, ఎవడో మతిమాలిన వాని మాటలు విని కానలంకంపడం. ఒక రాజు చేయాల్సిన పనేనా? యుక్తాయుక్త విచక్షణ ఉండదా? నిజనిర్ధారణ చేసుకోడా?

ఈ రెండూ సీతమ్మ తల్లికి రాముడు చేసిన నష్టాలు కష్టాలు కావా? అందుకే లవకుశలు కూడా కోపంతో రాముడ్ని ద్వేషించారు. రాముడు ఇంత నిర్దయుడా? అని ఆక్రోశించారు. చివరకు తండ్రిపైనే విల్లెక్కు పెట్టిన లవకుశలను సీతమ్మ తల్లే శాంత పరచవలసి వచ్చింది. ఈ కథంతా తెలుసుకదా?

తెలుసు అదంతా ధర్మం కోసం అలా జరిగింది. రాముడు పురుషోత్తముడు గనుకనే ఈ అపవాదులన్నీ భరించాడు.

అవును అపవాదులే పురుషులకు, కష్టాలూ బాధలూ...మహిళలకు ఎంతబాగా సెలవిచ్చారండీ...

ఇంతకీ ఏమంటావ్?

పురుషుడనేవాడు స్త్రీల బాధలు పట్టించుకోవాలే తప్ప బాధ పెట్టకూడదని, కన్నీటిని తుడవాలే తప్ప కన్నీళ్లు పెట్టించకూడదని, అన్నిటికన్నా ముఖ్యంగా స్త్రీల హృదయాలను అర్థం చేసుకోవాలనీ...

అంటే శ్రీరామచంద్రుడు సీత హృదయాన్ని అర్థం చేసుకోలేదనా నీ అభిప్రాయం.

అవును. కనుకనే అభిమానవతైన సీతమ్మ తల్లి కనిపెంచిన బిడ్డలు లవకుశలను శ్రీరామచంద్రునికే తిరిగి అప్పగించి, ఎంత వారించినా.. తల్లి భూదేవి ఒడిలోకి జారిపోయింది.

అదేంటి? నీవిలా కన్నీరెడ్తున్నావు?

మనిషిని కదా! స్త్రీల మీద అఘాయిత్యాలు, అత్యాచారాలు రోజు రోజుకూ పెరుగుతుంటే కన్నీరు కాక ఇంకేముంటుందండీ...

అయితే ఈ అయోధ్యరాముని గుడి, విగ్రహ ప్రతిష్టాపన, ప్రారంభోత్సవం- ఇవన్నీ నీకేం వేడుకగా అనిపించడం లేదా?

లేదు, న్యాయానికి మరణం ఉండదు అనేలా సుప్రీం ధర్మాసనం ఈ నెల 8న ఓ విస్పష్టమైన తీర్పు ఇచ్చింది. అదే కొత్త సంవత్సరంలో కొత్త ఆశల చిగురు తొడుగుతున్నది. అదే నాకు వేడుక.

ఏమిటది!

2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లలో బిల్కిస్‌బానో అనే గర్భవతిపై కొందరు దుండగులు అత్యాచారం చేసారు. ఒక పసిపిల్లతో సహా ఆమె కుటుంబ సభ్యులందర్నీ అతికిరాతకంగా హత్య చేసారు. కోర్టువారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. అయితే గుజరాత్ ప్రభుత్వం, వారి శిక్షాకాలం పూర్తి కాకముందే రెమిషన్‌పై వారిని విడుదల చేసింది. విడుదలైన ఆ నేరస్తులను కొందరు మేళతాళాలతో ఊరేగించారు కూడా. మాలాంటి వారికి ఈ ఘటన పుండుమీద కారం చల్లినట్టయింది.

ఈ ఘటనను సవాల్ చేస్తూ సుభాషిణీ ఆలీ, మహువా మయిత్రి, కపిల్ సిబాల్ వంటి పెద్దలు సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు కేసు పూర్వాపరాలు పరిశీలించి గుజరాత్ ప్రభుత్వాన్ని బోనులో దోషిగా నిల బెట్టింది. జైలు నుండి విడుదలైన ఆ పదకొండు మంది ఖైదీలను తక్షణం లొంగిపొమ్మని ఆదేశించింది. వారిలో కొందరు ఇప్పుడు పరారీలో ఉన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలపై నోరు విప్పే వారే కరువవుతున్నారు. నాడైనా నేడైనా మహిళల కష్టాలకు బాధలకు పాలకులు కారణం అనే సత్యాన్ని మీరు కాదనగలరా? రాముడ్ని ఎంతైనా పొగడండి కాదనం. కానీ పక్కనున్న సీతమ్మ కష్టాల్ని గమనించండి. కష్టాలకు కారకులైన వారు కష్టాలను ఎలా గుర్తిస్తారు? అని అంటారా? అది మీ విజ్ఞతకే వది లివేస్తున్నా... మహిళల కష్టాల్ని గుర్తించి వచ్చే ఇలాంటి తీర్పులే... ధర్మం అంటే ఇది కదా!" అనే భరోసా నిస్తాయి. ఏమంటారు?

నిజమే సుమి... అన్యాయాన్ని అన్యాయంగా, న్యాయాన్ని న్యాయంగా చెప్పేవాళ్లు కొద్దిమందే ఉంటారు. నీలాగా...

- కె. శాంతారావు, 9959745723

ఇప్పటికీ వర్తించే లెనిన్ దార్శనికత


ఎం.ఎ. బేబి

కారల్ మార్క్స్ 30వ వర్ధంతి సందర్భంగా 1913లో లెనిన్ ఒక వ్యాసం రాశాడు. బోల్షివిక్ పార్టీ నడిపే 'ప్రాశ్వేనియే' (చైతన్యం) పత్రికలో ఆ వ్యాసం ప్రచురితమైంది. 'మార్క్సిజం మూడు మూలాలు, మూడు అంతర్భాగాలు' అన్న ఆ వ్యాసం చాలా ప్రసిద్ధమైంది. లెనిన్ సూత్రీకరణల్లో ఒక శాశ్వత సత్యంలా స్థిరపడపోయింది. 'మార్క్సిజం సర్వశక్తివంతమైంది. ఎందుకంటే అది సత్యం గనక' అనే ఆయన ప్రసిద్ధ ఉల్లేఖన ఈ వ్యాసంలోనిదే. లెనిన్ శత వర్ధంతి సందర్భంలో మనం ఆయన గురించి కూడా తప్పక చెప్పుకోవలసి వుంటుంది.

ఇంకా 30 ఏళ్లు కూడా నిండని లెనిన్ ప్రచురించిన ఒక సూత్రీకరణను మనం గుర్తు చేసుకోవాలి. 'మేము మార్క్స్ సిద్ధాంతాన్ని అనేది సర్వసంపూర్ణమైన అనుల్లంఘనీయమైనదిగా పరిగణించం. అందుకు భిన్నంగా మేము దాన్ని ఒక శాస్త్రానికి పునాది రాయి వేసిందని మాత్రమే భావిస్తాం. సోషలిస్టులు జీవితవేగంతో పోటీ పడాలంటే ఆ విజ్ఞానాన్ని అన్ని దిశల్లోనూ అభివృద్ధి చేయవలసిందే. మరీ ముఖ్యంగా రష్యన్ సోషలిస్టులు మార్క్స్ సిద్ధాంతాన్ని స్వతంత్రంగా విస్తృతపర్చడం అత్యంత అవసరం. ఎందుకంటే ఈ సిద్ధాంతం సాధారణ మార్గదర్శక సూత్రాలను మాత్రమే చెబుతుంది. ఆ సూత్రాలను ఇంగ్లాండులో అన్వయించే తీరు ఫ్రాన్స్‌కు భిన్నంగా వుంటుంది. ఫ్రాన్స్‌లో జర్మనీకి భిన్నంగా, జర్మనీలో రష్యాకు భిన్నంగా వాటిని అన్వయించాల్సి వుంటుంది. అందువల్ల మా పత్రికలో సైద్ధాంతిక సమస్యలపై వ్యాసాలకు సంతోషంగా చోటు కల్పిస్తాము. వివాదాస్పద అంశాలను నిర్మొహమాటంగా చర్చించాల్సిందిగా కామ్రేడ్లను ఆహ్వానిస్తున్నాము (లెనిన్ రచనల కూర్పు, నాల్గవ సంపుటం, పేజీలు 211, 212).

పై ఉల్లేఖన లెనిన్ 1998-99 పార్టీ కార్యక్రమంలోనిది. 1913లో కారల్ మార్క్స్‌కు నివాళిగా రాసిన వ్యాసంలోని వాక్యాలు 1917 అక్టోబర్ విప్లవానికి కేవలం నాలుగేళ్ల ముందటివి. మొదట చూడగానే ఇవేవో వైరుధ్య భరితంగా కనిపించవచ్చు. మార్క్సిజం సత్యం గనకే సర్వశక్తివంతమైంది అని 1913 వ్యాసం నొక్కిచెబుతోంది. మార్క్స్ సిద్ధాంతంలో భాగంగా కారల్ మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగెల్స్‌లు రూపొందించిన ప్రతిదీ వేదవాక్యం లాంటిదనే భావనకు ఇది దారితీయొచ్చు. మరోవైపున లెనిన్ ఆరవ సంపుటం లోంచి తీసుకున్న రెండవ ఉల్లేఖనం 'మార్క్స్ సిద్ధాంతం సర్వసంపూర్ణమైనదీ అనుల్లంఘనీయమైనదీ కాదు అంటున్నది. ఈ వాక్యాలను ఊరికే పైపైన చూస్తే కేవలం పదిహేనేళ్ల కాలవ్యవధిలోనే లెనిన్ పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యానాలు చేశారనిపించవచ్చు. లెనిన్ సైద్ధాంతికంగా అస్థిమితంగా వున్నారని కూడా ఆరోపించవచ్చు.

ముందు నిలిచిన లెనిన్

అయితే గతితర్క సిద్ధాంతం, ఆచరణ బాగా తెలిసిన వారెవరైనా అలాంటి విమర్శతో ఏకీభవించరు. మార్క్స్ సూత్రీకరణలూ వాటికి అనుబంధంగా చెప్పినవి కూడా గతితార్కిక చారిత్రిక భౌతికవాదం పరిణామశీలతను శాస్త్రీయ స్వభావాన్ని నొక్కిచెప్పేవే. వాస్తవం ఏమంటే మార్క్స్ సిద్ధాంతం ఒక శాస్త్రానికి పునాదిరాయి మాత్రమే. సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఆ పునాదిని అన్ని దిశల్లోనూ నిరంతరాయంగా అభివృద్ధిపరచాల్సి వుంటుంది. ఒక్కో దేశానికి అనుగుణంగా మార్క్స్ సిద్ధాంతాన్ని విశదపర్చుకోవడం రష్యన్ విప్లవానికి చాలా అవసరమని అదే విభాగంలో లెనిన్ గట్టి గా చెప్పారు. ఆ విధంగా సైద్ధాంతిక అవగాహనకు పదును పెట్టుకోవడానికే మన పత్రికలో నిర్మొహమాటంగా చర్చలు జరగాలనీ, వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ విధమైన సైద్ధాంతిక సాహసం, విశ్వాసం వున్నందువల్లనే లెనిన్ ఆయన నాయకత్వం లోని బోల్షివిక్ పార్టీలు రష్యాలో సైన్యం సహకారంతో కార్మిక, కర్షక కలయికతో విప్లవానుకూల పరిస్థితులను సద్వినియోగపర్చుకోగలిగారు. ఆ విధంగానే అక్టోబరు విప్లవం జయప్రదం కాగలిగింది. లెనిన్ రాసిన ఏప్రిల్ థీసిస్ రూపుదిద్దుకుంటున్న విప్లవ పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషించగల సమర్థతకు నిదర్శనం, ఆ విధంగానే ఆయన వింటర్ ప్యాలెస్ ముట్టడికి సరైన సమయంలో సరైన దిశానిర్దేశం చేయగలిగారు.

రష్యాలో మార్క్సిజానికి పితృ సమానుడుగా పరిగణించబడే జార్జి ప్లెఖనోవ్ (1856-1918) పిడివాదాలపై కూడా ఈ క్రమంలో లెనిన్ ఎదుర్కొనవలసి వచ్చింది. ఫ్రెడరిక్ ఏంగెల్స్ శిష్యుడుగా పరిగణించబడే కారల్ కాట్‌స్కీ (1854-1938)తో కూడా అదే విధంగా తలపడవలసి వచ్చింది. అక్టోబరు విప్లవానికి, కార్మికవర్గ నియంతృత్వానికి వ్యతిరేకంగా కాట్‌స్కీ చాలా తీవ్రమైన రివిజినిస్టు వాదనలను ఎదుర్కొనాల్సి వచ్చింది. 'శ్రామికవర్గ విప్లవం విద్రోహి కాట్‌స్కీ' అన్న తన ప్రసిద్ధ రచనలో లెనిన్ ఆయన వాదనలను తిప్పికొట్టారు. లెనిన్ అనేక కీలకమైన సైద్ధాంతిక ఆచరణాత్మక రచనలు అందించాడు. అవేమంటే, కార్మికవర్గ పార్టీ సవివర సూత్రీకరణలు వ్యవస్థాగత నిర్మాణం, కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలు, విప్లవ దశలు, సామ్రాజ్యవాద గొలుసులో అత్యంత బలహీనమైన లింకును తెగ్గొట్టడం, ఒక దేశంలో సోషలిజం సిద్ధాంతం అభివృద్ధి స్థిరీకరణ, అందులో భాగమైన నూతన ఆర్థిక సిద్ధాంతం, పెట్టుబడి దారీ విధానం సామ్రాజ్యవాదంగా పెరగడం, కొమింటర్న్ ద్వారా కమ్యూనిస్టుల అంతర్జాతీయ కృషి ప్రాధాన్యత, అతి వాద సంస్కరణవాద పెడధోరణులపై పోరాటం, పార్టీ కార్యక్రమాన్ని ప్రజలను ఉత్తేజపర్చే నినాదాలుగా మలచి భూమి శాంతి ఆహారం వంటి పిలుపివ్వడం చూస్తాం. సోవి యట్లకే సమస్త అధికారం అన్న పిలుపు ఆఖరుదైనా చాలా ముఖ్యమైందే.

సిద్ధాంత పటిష్టతలో వెనకబాటు

అయితే లెనిన్ 54 ఏళ్లు కూడా నిండకుండానే కన్ను మూయడం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక పెద్ద విషాదం. ఆయన మరణానంతరం కూడా సోవియట్ యూనియన్‌లో చెప్పుకోదగిన విజయాలు సాధించబడ్డాయి. వ్యవసాయం, పరిశ్రమలు, ఆరోగ్యం, విద్య, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక శాస్త్రం, మహిళా సమానత సాధికారత, సంస్కృతి, గృహ నిర్మాణం, దారిద్ర్యం, నిరక్ష రాస్యతా నిర్మూలన తదితర రంగాల్లో సాధించిన ఘన విజయాలు బాగా తెలిసినవే. ఫాసిజాన్ని నాజీయిజాన్ని ఓడించడంలో సోవియట్ ఎర్రసైన్యం వీరోచిత పాత్ర ఒక మహా సంచలనాత్మక వాస్తవం. జాతీయ విముక్తి ఉద్యమాలకు నూతన స్వతంత్ర దేశాలకు సోవియట్ యూనియన్, సోషలిస్టు దేశాల కూటమి ఇచ్చిన తోడ్పాటును ప్రత్యేకంగా చెప్పుకోవాలి. యుగ ప్రాధాన్యతగల ఈ పరిణామాలకు పునాది వేసింది లెనినే. దోపిడీ వ్యవస్థల నుంచి దోపిడీ రహితమైన ప్రయోగాల వైపు సమానతా సమాజం, సోషలిజం ఆ తర్వాత దశల వైపు వెళ్లేందుకు బాట వేసింది అవే.

ఏమైనా లెనిన్ మరణించిన 67 ఏళ్ల తర్వాత సోవియట్ తూర్పు యూరప్ సోషలిస్టు ప్రయోగాలు విచ్ఛిన్నమైనాయి. లెనిన్ స్థాపించిన సోవియట్ కమ్యూనిస్టు పార్టీకి ఆ స్థితి ఎందుకు వచ్చిందనేది ఇక్కడ ప్రశ్న. 1992లో మద్రాసులో జరిగిన సీపీఐ(ఎం) 14వ మహాసభ ఇందుకు గల కారణాలను విశ్లేషించేందుకు ఒక ప్రయత్నం చేసింది. ఇప్పుడు మనం దాన్ని మరో రూపంలో చెప్పుకోవచ్చు. లెనిన్ చెప్పినట్టుగా చేయడంలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ విఫలమైంది. మార్క్స్ సిద్ధాంతం పునాది వేసిన శాస్త్రం పునాదిపై అన్ని దిశల్లో అభివృద్ధి చేయలేక పోయింది. 'శాస్త్రీయ సిద్ధాంతాన్ని నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించడం' అనే లెనిన్ సృజనాత్మక వైఖరి ప్రత్యక్ష ప్రభావం ఈ నాటి ప్రపంచంలో కూడా మనం చూడొచ్చు. చైనా ఆర్థిక రంగంలోనూ, విపరీత దారిద్ర్యం నిర్మూలనలోనూ గణనీయమైన సాధారణ అభివృద్ధి సాధిస్తున్నది. మొత్తం సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవడంలో సానుకూల ఫలితాలు ఇంకా వున్నాయి. ఇవన్నీ లెనిన్ నూతన ఆర్థిక విధానం ప్రయోగాలను చైనాకు నిర్దిష్టంగా అన్వయించిన ఫలితాలే. వియత్నాం, క్యూబా వంటి దేశాల గురించి కూడా ఇదే చెప్పొచ్చు.

"మొత్తంగా రష్యన్లను తీసుకుంటే గతంలో యూరప్‌కు వచ్చిన కులీనులు రాజవంశీకులకూ ఇప్పుడు వస్తున్న వారికి మధ్య చాలా తేడా కనిపిస్తోంది. వీరంతా మామూలు ప్రజలు. వారి ప్రతిభన నడతనూ బట్టి చూస్తే వారిలో కొందరు మన పార్టీలో వున్న అత్యుత్తమ శ్రేణికి చెందిన వారి కోవకు చెందుతారు. కష్ట సహిత, గుణవంతమైన సమర్థత, అదే సమయంలో సిద్ధాంతంపై పట్టు కనిపిస్తున్నాయి. ఇవి ప్రశంసనీయమైన లక్షణాలు."

కేరళలో అనుభవాలు

కేరళలో 1957 కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి మేము చేయడానికి ప్రయత్నిస్తున్నది కూడా కొంత పరిమితమైన అర్థంలో ఈ విధంగానే చూడవలసి వుంటుంది. ఎందుకంటే బూర్జువా భూస్వామ్య వ్యవస్థ వున్న దేశంలో కేరళ ఒక చిన్న రాష్ట్రం మాత్రమే. ఏమైనా భూసంస్కరణలతో మొదలుపెట్టి ప్రజా పంపిణీ వ్యవస్థ ఆరోగ్య వ్యవస్థ లను బలోపేతం చేయడం, శ్రమజీవులకు ఉపయోగకరంగా వుండేలా సంక్షేమ కార్యక్రమాలను సృజనాత్మకంగా అమలు పర్చడం, స్థానిక సంస్థల వరకూ అధికారాల వికేంద్రీకరణ, ప్రజా ప్రణాళికలు ఇవన్నీ లెనిన్ చూపిన మార్గంలో ఉత్తేజం పొంది చేపట్టిన చర్యలే, కేరళలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్రాన్ని విజ్ఞానాధారిత సమాజంగా ఆర్థిక వ్యవస్థగా పెంపొందించేందుకు ప్రపంచంలోని మధ్య తరహా ఆర్థిక వ్యవస్థల స్థాయికి చేర్చేందుకు ఉద్దేశించబడ్డాయి. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో దుర్భర దారిద్రాన్ని పూర్తిగా తొలగించేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలు తీసుకోవడం ఈ క్రమంలో చెప్పుకోదగిన మరో అంశం. దేశంలో నయా ఉదారవాద విధానాలు ప్రబలంగా అమలు జరుగుతున్న రీత్యా ఈ చర్యలు ఒక సమూలమైన మార్పునకు దారితీస్తాయి.


మారిన ప్రపంచంలో మన కర్తవ్యం

అనేక కారణాల వల్ల నేటి ప్రపంచం పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు సాంకేతిక ఆధారిత గూఢచర్యం, కృత్రిమ మేధ (ఎ.ఐ) పరికరాలు పనిచేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రతి దేశంలోని కమ్యూనిస్టులు వస్తున్న మార్పులను లోతుగా విశ్లేషించవలసి వుంది. వివిధ తరగతుల ప్రజల జీవితాలపై, ప్రజాస్వామిక ఉద్యమాలపై, ఆ మార్పుల తీరు తెన్నులు ప్రభావం ఎలా వుంటున్నదీ పరిశీలించాలి. అప్పుడు మాత్రమే విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి సరైన వైఖరి రూపొందించుకోవడం సాధ్యమవుతుంది. తన సహచరుల సాయంతో లెనిన్ ఒక్క చేత్తో చేసిన ఆ పని ఇప్పుడు శ్రామికవర్గ పార్టీ, పార్టీలూ మొత్తంగా సమిష్టిగా చేపట్టవలసి వుంటుంది. అభివృద్ధి చెందిన ఇతర యూరప్ పెట్టుబడిదారీ దేశాలన్నిటికంటే ముందుగా రష్యాలో విప్లవ వెల్లువ అవకాశాలను మార్క్స్, ఏంగెల్స్ దార్శనికతతో గ్రహించగలిగారనేది ఆసక్తికరమైన విషయం. ఆ దేశ విప్లవోద్యమం నుంచి కొంతమంది చాలా ప్రతిభావంతులైన కామ్రేడ్లు ముందుకు రావచ్చని కూడా వారు చెప్పగలిగారు.

1882లో వెలువడిన 'కమ్యూనిస్టు ప్రణాళిక' రష్యన్ ముద్రణకు మార్క్స్, ఏంగెల్స్ ఉభయులూ ముందు మాట రాశారు (దాన్ని జార్జి ప్లెఖనోవ్ జెనీవాలో అనువదించారు). రష్యన్ గ్రామసీమలలో ఉమ్మడి భూయాజమాన్య పద్ధతులు వున్న కారణంగా ఆ దేశం ఒకేసారి సోషలిస్టు సమాజంగా మారే అవకాశం గురించి వారు దాని చివరి పేరా గ్రాఫులో చర్చించారు. అయితే దీనికన్నా దశాబ్ది ముందే ఏంగెల్స్ 1872లో జర్మన్ విప్లవకారుడు ఫిలిప్ బెకర్‌కు రాసిన లేఖలో ఈ అంశం ప్రస్తావించాడు. జర్మన్ భాషలో వెలువడిన 'పెట్టుబడి' మొదటి అనువాదం ఇంగ్లీషులో ఫ్రెంచిలో కన్నా ముందే రష్యన్ భాషలో వచ్చింది. ఆ గ్రంథం మొదటి సంపుటంలో రష్యన్ విప్లవావకాశాలపై చర్చ వుంటుంది. దానికి రష్యన్ ప్రజల్లో విస్తారమైన ఆదరణ లభించింది. అదిచూసిన తర్వాతనే ఏంగెల్స్ తన లేఖలో ఇలా రాశాడు: "మొత్తంగా రష్యన్లను తీసుకుంటే గతంలో యూరప్‌కు వచ్చిన కులీనులు రాజవంశీకులకూ ఇప్పుడు వస్తున్న వారికి మధ్య చాలా తేడా కనిపిస్తోంది. వీరంతా మామూలు ప్రజలు. వారి ప్రతిభన నడతనూ బట్టి చూస్తే వారిలో కొందరు మన పార్టీలో వున్న అత్యుత్తమ శ్రేణికి చెందిన వారి కోవకు చెందుతారు. కష్ట సహిత, గుణవంతమైన సమర్థత, అదే సమయంలో సిద్ధాంతంపై పట్టు కనిపిస్తున్నాయి. ఇవి ప్రశంసనీయమైన లక్షణాలు."

మార్క్స్, ఏంగెల్స్‌లు రష్యన్ విప్లవ భవిష్యత్తు గురించిన ఏ మేధాశకలాలుగా భావించారో అదే మహా ప్రతిభావంతుడైన లెనిన్ విప్లవ సిద్ధాంతం, ఆచరణగా రూపుదాల్చిందన్నమాట.

అనువాదం : తెలకపల్లి రవి



మార్క్స్ సిద్ధాంతం ఒక శాస్త్రానికి పునాదిరాయి మాత్రమే. సోషలిస్టులు, కమ్యూనిస్టులు ఆ పునాదిని అన్ని దిశల్లోనూ నిరంతరాయంగా అభివృద్ధిపరచాల్సి వుంటుంది. ఒక్కో దేశానికి అనుగుణంగా మార్క్స్ సిద్ధాంతాన్ని విశదపర్చుకోవడం రష్యన్ విప్లవానికి చాలా అవసరమని అదే విభాగంలో లెనిన్ గట్టిగా చెప్పారు. ఆ విధంగా సైద్ధాంతిక అవగాహనకు పదును పెట్టుకోవడానికే మన పత్రికలో నిర్మొహమాటంగా చర్చలు జరగాలనీ, వివాదాలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ విధమైన సైద్ధాంతిక సాహసం, విశ్వాసం వున్నందు వల్లనే లెనిన్ ఆయన నాయకత్వంలోని బోల్షివిక్ పార్టీలు రష్యాలో సైన్యం సహకారంతో కార్మిక, కర్షక కలయికతో విప్లవానుకూల పరిస్థితులను సద్వినియోగపర్చుకోగలిగారు. ఆ విధం గానే అక్టోబరు విప్లవం జయప్రదం కాగలిగింది.

మోదీ నిజమైన రామభక్తుడే!

- బి.ఆర్. బాపూజీ

అధర్మంగా ఏది వచ్చినా, అధికారమైనా, ఇంద్రుడి నగరమైనా, తను తీసుకోననీ, రాజ్యం ఎలా చెయ్యాలో, భరతుడికి రాముడు చెప్పిన సూత్రాల్నే తన ప్రభుత్వమూ పాటిస్తున్నదనీ, ప్రధాని మోదీ అన్నట్టు పత్రికల్లో ఒక వార్త!

మోదీ అన్నది అక్షరాలా నిజం. దీనికి రుజువులు, 2013లో మోదీ పేరుని ప్రధాని పదవికి, బీజేపీలో ప్రతిపాదించడం ఎంత 'ధర్మం'గా జరిగిందో, ఆ నాటి సంఘటనలు గుర్తుచేసుకుంటే తెలుస్తుంది. (ఈ వివరాలు, ఆ నాటి పత్రికల్లో వచ్చినవి. గూగుల్‌లో దొరుకుతాయి). అలాగే, రాముడు అయోధ్యకి రాజు కావడం ఎంత 'ధర్మంగా'జరిగిందో, వాల్మీకి 'రామాయణం'లో, 'అయోధ్యాకాండ' నుంచీ మొదలుపెట్టి, 'యుద్ధ కాండ'లో చివరివరకూ చదివితే తెలుస్తుంది. (వాల్మీకి రామాయణానికి తెలుగు అనువాదం, దాదాపు 120 ఏళ్ల కిందట, చదలువాడ సుందర రామశాస్త్రులు గారిది, వావిళ్ల వారు వేశారు. అన్ని కాండలూ, సారస్వత పరిషత్ వారి లైబ్రరీలో ఇప్పటికీ వుండి వుండాలి. ప్రతి పదార్థాలూ, తాత్పర్యాలూ, టీకా అన్నీ చాలా వివరంగా వుంటాయి. లేదా, అన్ని కాండలకీ, పుల్లెల రామచంద్రుడు 30 ఏళ్ల కిందట చేసిన తేలికైన అనువాదాన్నయినా చూడవచ్చును. రామచంద్రుడు గారు, 1967కీ 70కీ మధ్య, ఉస్మానియా యూనివర్సిటీలో, మూడేళ్ల బియ్యేలో మాకు 'సంస్కృతం'బోధించిన ముగ్గురు విద్వాంసులలో ఒకరు. రామచంద్రుడుగారు ఎటువంటి ప్రశ్నని అయినా, భిన్నాభిప్రాయాన్ని అయినా ఎంతో సహనంతో వినేవారు.ఆయన ఇప్పుడు లేరు.)

ముందు, రాముడి పట్టాభిషేకం గురించి చూద్దాం. తను, అయోధ్యకి రాజు అవడం 'అధర్మం' అని రాముడికి చాలా స్పష్టంగా తెలుసు. ఈ విషయానికి ఆధారం, అయోధ్యాకాండలో, 107వ సర్గలో, 3వ శ్లోకంలో వుంది. రాముడే భరతుడికి స్వయంగా చెపుతున్నాడు. "నీ తల్లి అన్యాయంగా ఈ పని చెయ్యలేదు. మన తండ్రి, నీకే రాజ్యం ఇస్తానని మీ తాతకి వాగ్దానం చేసి వున్నాడు" అని రాముడే ఒప్పుకు న్నాడు. మరి, ఈ నిజం తెలిసి కూడా, భరతుడు తాతగారి ఇంటికి వెళ్లినప్పుడు, రాముడు పట్టాభిషేకానికి సిద్ధపడడం ధర్మమేనా? సింహాసనం మీద కూర్చునే హక్కు తనకి లేనప్పుడు, భరతుడు తెచ్చిన పాదుకల్లో కాళ్లు పెట్టి ఇవ్వడానికి అంగీకరించడం ధర్మమేనా? చివరికి వనవాసం ముగిశాక, మళ్లీ అయోధ్య రాజుగా సింహాసనం ఎక్కడం ధర్మమా, అధర్మమా?



ఇప్పుడు, ప్రధానిగా మోదీకి బీజేపీలో వచ్చిన అవకాశం, ధర్మంగానే వచ్చిందోలేదో చూద్దాం. 2013లో, మోదీ పేరు ప్రధాని అభ్యర్థిగా తెరమీదకు వచ్చేనాటికి, బీజేపీలో, మోడీ కన్నా ఎంతో అనుభవమూ, సీనియారిటీ వున్న నాయకులు ఎందరో! ఉదాహరణకి, లాల్‌కృష్ణ అద్వా నీ, మురళీ మనోహర్ జోషీ, సుష్మాస్వరాజ్ లాంటి వారు న్నారు. వీరిలో అద్వానీ ముఖ్యుడు. గుజరాత్‌లో, 2002లో, మతం పేరుతో జరిగిన మారణకాండలో, మోడీ రాజ ధర్మాన్ని పాటించలేదనీ, అతన్ని ఆ పదవి నుంచీ తప్పించా లనీ, వాజ్‌పేయి లాంటి వారు, అభిప్రాయపడినా, మోడీని ఆదుకున్నది అద్వానీ. ఆ తర్వాత పదేళ్ళకి, ప్రధాని అభ్యర్థిత్వానికి మోదీ పేరుని కొందరు ప్రతిపాదిస్తే, ఆ సమావేశానికి వెళ్ళకుండా, అనేక కారణాలు ఒక లేఖ ద్వారా తెలిపి, అద్వానీ తదితర సీనియర్లు నిరసన తెలిపినా, ఫలితం లేకపోయింది. ఆరెస్సెస్ ఒత్తిడితో, ఎంతో కాలంగా వున్న సీనియర్ నాయ కుల్ని ఖాతరు చెయ్యకుండా జరిగిన నిర్ణయం అది. మరి అలాంటప్పుడు, మోడీకి ఆ అవకాశం ధర్మంగానే వచ్చినట్టా? "ఇంతమంది సీనియర్లు వుండగా, వాళ్లందరి ఆమోదమూ లేకుండా, నాకు అవకాశం ఇవ్వ వద్దు"అని చెప్పడం ధర్మం కాదూ?

"తక్కువ సమయంలో, ఎక్కువ లాభం వచ్చే పనుల్లో ఆలస్యం చేయకూడదని భరతుడికి శ్రీరాముడు నిర్దేశించారని మోడీ చెప్పారు." అని! అదే వార్తలో ఇంకో విషయం. ఈ విషయంలో కూడా, మోదీ ప్రభుత్వం శ్రీరాముల వారినే అనుసరించింది. రోజుకి 12గంటల చొప్పున, 4రోజులు పని చేయించుకునే అవకాశం కంపెనీల వారికి ఇచ్చే కార్మిక చట్టాన్ని 2022 జులై ఒకటి నుంచీ మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్నది. అటు అయోధ్య ప్రభువు రాముల వారికీ, ఇటు భారత ప్రధాని మోదీకీ పట్టని ఒక విషయం ఏమిటంటే, "ఒక పరిమిత కాలంలో, నాలుగోవంతు పని ఎక్కువ చేసి, 50వ ఏట చనిపోవలసిన వాడు, 37వ ఏట చనిపోతాడు" (డాక్టర్ రిచర్డ్‌సన్, 'వర్క్ అండ్ ఓవర్‌వర్క్', 1863.)

చివరిగా, స్త్రీల పట్ల శ్రీరాముల వారి ఔదార్యం గురించి శూర్పణఖ ముక్కూ, చెవులూ కోయమని శ్రీరాములవారు లక్షమణ స్వామి వారికి చెప్పారు. 2002లో, మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, బిల్కీస్‌బానో అనే గర్భిణిపైన సామూహిక అత్యాచారం చేసిన నేరస్తుల్ని, విడుదల చేయాలని, ఇటీవల గుజరాత్ ప్రభుత్వం సిఫారస్ చెయ్యడమూ, దానికి కేంద్రంలో వున్న మోదీ ప్రభుత్వం ఆమోదముద్ర వేయడమూ కూడా ధర్మమార్గంలోనే జరిగాయని భావించాలా?

దీన్ని బట్టి తేలేదేమిటంటే, మోదీ నిజమైన రామభక్తుడే!

"తక్కువ సమయంలో, ఎక్కువ లాభం వచ్చే పనుల్లో ఆలస్యం చేయకూడదని భరతుడికి శ్రీరాముడు నిర్దేశించారని మోదీ చెప్పారు." అని! అదే వార్తలో ఇంకో విషయం.ఈ విషయంలో కూడా, మోదీ ప్రభుత్వం శ్రీరాముల వారినే అనుసరించింది. రోజుకి 12 గంటల చొప్పున, 4 రోజులు పనిచేయించుకునే అవకాశం కంపెనీల వారికి ఇచ్చే కార్మిక చట్టాన్ని 2022 జులై ఒకటి నుంచీ మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్నది. అటు అయోధ్య ప్రభువు రాముల వారికీ, ఇటు భారత ప్రధాని మోదీకీ పట్టని ఒక విషయం ఏమిటంటే, "ఒక పరిమిత కాలంలో, నాలుగో వంతు పని ఎక్కువ చేసి, 50వ ఏట చనిపోవలసిన వాడు, 37వ ఏట చనిపోతాడు" (డాక్టర్ రిచర్డ్ సన్, 'వర్క్ అండ్ ఓవర్ వర్క్', 1863.)

బిజినెస్

ఎల్ఐసీ నుంచి కొత్త పెన్షన్ ప్లాన్

- జీవన్‌దార-2 ఆవిష్కరణ
- కనీస పెన్షన్ రూ.12వేలు పాలసీపై రుణం



హైదరాబాద్ : ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ) కొత్త పెన్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది. జీవన్ ధారా-2 పేరుతో ముంబయిలో దీన్ని ఎల్ఐసీ ఛైర్‌పర్సన్ సిద్ధార్థ మహంతి ఆవిష్కరించారు. ఈ కొత్త పాలసీ సోమవారం నుంచి అందుబాటులోకి వచ్చింది. ఇది వ్యక్తిగత, పొదుపు, డిఫర్డ్ యాన్యుటీ, నాన్ లింక్డ్ ప్లాన్ అని ఎల్ఐసీ తెలిపింది. 20 ఏళ్లు దాటిన వారు ఈ ప్లాన్‌కు అర్హులు. అదే విధంగా ఎంచుకునే యాన్యుటీ ఆప్షన్‌ను బట్టి గరిష్ఠ వయస్సు 80, 70, 65 ఏళ్లుగా ఉంది. పెన్షన్ (యాన్యుటీ) హామీని నెలకు, మూడు నెలలు, ఆరు నెలలు, వార్షిక పద్ధతిని ఎంచుకోవచ్చు. వయసు పెరిగినకొద్దీ అధిక యాన్యుటీ రేట్లు అందుకోవచ్చు. పాలసీదారులు రెగ్యులర్, సింగిల్ ప్రీమియంలను ఎంచుకోవడానికి వీలుంది. సింగిల్ లైఫ్ యాన్యుటీ, జాయింట్ లైఫ్ యాన్యుటీలుంటాయి. రెగ్యులర్ ప్రీమియంలో వాయిదా వ్యవధి ఐదేళ్ల నుంచి 15 ఏళ్ల లోపు ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ ప్లాన్‌లో పాలసీదారుడు చనిపోతే వచ్చే ఆ మొత్తాన్ని ఒకేసారి లేదా వాయిదాల్లో నామినీలు తీసుకోవచ్చు. పాలసీదారుడు మరణిస్తే ప్రీమియం మొత్తానికి 105 శాతం సొమ్మును నామినీకి చెల్లిస్తుంది. ఆప్షన్ 2-10 ఎంచుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. జాయింట్ లైఫ్ ఎంచుకుంటే డిఫర్‌మెంట్ పీరియడ్‌లో ఒక వ్యక్తికి ఏదైనా జరిగితే జీవించి ఉన్న వ్యక్తికి యాన్యుటీ కొనసాగుతుంది. ఆ వ్యక్తి కూడా మరణించినప్పుడు నామినీకి ఆ మొత్తం చెల్లిస్తారు. జీవన్ ధారా-2లో నెలకు కనీస పెన్షన్ రూ.1000 నుంచి ప్రారంభమవుతుంది. ఏడాదికి రూ.12 వేలు చొప్పున లభిస్తుంది. సింగిల్ ప్రీమియం అయితే కనీసం రూ.లక్ష చెల్లించాల్సి ఉంటుంది. అదే రెగ్యులర్ ప్రీమియం అయితే ఏడాదికి కనీస మొత్తం రూ.11 వేలు చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. గరిష్ఠ ప్రీమియంపై ఎలాంటి పరిమితులు విధించలేదు. జాయింట్ లైఫ్ యాన్యుటీ కొనుగోలు పాలసీ భాగస్వామిగా కుటుంబ సభ్యులను ఎవరినైనా ఎంచుకోవచ్చు. పాలసీపై రుణ సదుపాయం లభిస్తుంది. ఈ పాలసీని ఆన్‌లైన్, ఏజెంట్ల వద్ద కొనుగోలు చేయవచ్చని ఎల్ఐసీ వెల్లడించింది.

ఎస్‌బీఐ ఉద్యోగులు స్ఫూర్తిదాయకం

- గవర్నర్ తమిళిసై ప్రశంస
- సాయుధ దళాలకు భారీ సాయం



నవతెలంగాణ - హైదరాబాద్

సాయుధ దళాల ఫ్లాగ్ డే ఫండ్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) హైదరాబాద్ సర్కిల్ ఉద్యోగులు భారీ సాయాన్ని ప్రకటించారు. రూ.34,16,750 విలువ చేసే చెక్కును తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ (తెలంగాణ) డైరెక్టర్ కల్నల్ రమేష్ కుమార్, డిజిఎం అండ్ సిడిఒ జితేంద్ర కుమార్ శర్మ, సిఎస్ఒ లెఫ్టినెంట్ కాడర్ అతుల్య ఆనంద్, ఎస్‌బిఐ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ.. "ఎస్‌బిఐ సిబ్బంది అందించిన సహకారం ఒక ఉదాత్తమైన ఉద్దేశ్యంతో కూడింది. ఇలాంటి పనులు స్ఫూర్తినిస్తాయి. ఎస్‌బిఐ ఉద్యోగులు స్ఫూర్తిదాయకం. ఇతర సంస్థలు, పౌరులు అనుకరించాలి. యుద్ధ అనుభవజ్ఞులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువుల సంక్షేమానికి మద్దతుగా ఎస్‌బిఐ సహకారం అందించడం గొప్ప అంశం." అని అన్నారు. ఎస్‌బిఐ హైదరాబాద్ సర్కిల్ హెడ్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ.. "తమ సంస్థ సమాజానికి, దేశానికి తిరిగి ఇవ్వాలని విశ్వసిస్తుందన్నారు. సాయుధ దళాల కుటుంబాల పురోగతికి సహాయపడే లక్ష్యంతో హైదరాబాద్ సర్కిల్ సిబ్బంది సమిష్టిగా విరాళాలు అందించారు. యుద్ధ అనుభవజ్ఞులు, మాజీ సైనికులు, యుద్ధ వితంతువులకు, సైనికులకు సాయం అందించడంలో ఎస్‌బిఐ ఎప్పుడూ ముందుంటుంది." అని అన్నారు.

స్లిమ్ ఎక్స్‌తో రూ.100 కోట్ల ఆదాయం లక్ష్యం

- హార్డ్‌విన్ వెల్లడి


Hardwyn

హైదరాబాద్ : తాము కొత్తగా ఏర్పాటు చేసిన అనుబంధ సంస్థ స్లిమ్ ఎక్స్‌తో రూ.100 కోట్ల ఆదాయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని హార్డ్‌విన్ ఇండియా లిమిటెడ్ తెలిపింది. తమ ఈ సంస్థ అత్యాధునిక సాంకేతికతతో అల్యూమినియం ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు పేర్కొంది. రూ.20 కోట్ల ప్రారంభ పెట్టుబడితో వచ్చే రెండేళ్లలో రూ.100 కోట్ల రెవెన్యూ అంచనా వేస్తున్నట్లు హార్డ్‌విన్ ఎండి రుబుల్‌జీత్ సింగ్ సయాల్ పేర్కొన్నారు. అల్యూమినియంలో ఆర్కిటెక్చర్, ఇంటీరియర్ డిజైన్, లైటింగ్, ఎలక్ట్రానిక్స్ తదితర వాటిలో అల్ట్రా స్లిమ్ ప్రొఫైల్‌లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో డ్రాగన్‌హిల్ విస్తరణ

హైదరాబాద్ : సంప్రదాయ, ఫ్యాషన్ దుస్తుల బ్రాండ్ డ్రాగన్ హిల్ తెలుగు రాష్ట్రాల్లో విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. కల్వకుర్తి, సంగారెడ్డి, ఖమ్మం, ఆర్మూర్, నిర్మల్, అనకాపల్లిలో కొత్త స్టోర్లను ప్రారంభించినట్లు వెల్లడించింది. దక్షిణాదిలో ప్రవేశాన్ని వేడుక చేసుకోవడానికి డ్రాగన్ హిల్ 50 శాతం వరకు తగ్గింపు ఆఫర్లను అందిస్తున్నట్లు డ్రాగన్ హిల్ వ్యవస్థాపకుడు మయూర్ సోలంకి తెలిపారు.

ఐఎంటిలో హెచ్‌ఆర్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్



హైదరాబాద్ : ఐఎంటి హైదరాబాద్‌లో హెచ్‌ఆర్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్-2024ను నిర్వహించారు. ఆ సంస్థ హ్యూమన్ రిసోర్స్ క్లబ్ సినర్జీ కీలక పాత్ర పోషించిన ఈ సదస్సును 'ఎంపవరింగ్ ఫ్యూచర్ వర్క్‌ఫోర్స్: స్ట్రాటజీస్ ఫర్ ఇన్‌క్లూజివ్ లీడర్‌షిప్' నేపథ్యంతో ఏర్పాటు చేశారు. దీనికి ప్రొఫెసర్లు ఉమారావు గండూరి, వెంకట చక్రపాణి, తుంప డే, రోమీనా మాథ్యూ, మాళవిక జోషి హాజరై ప్రసంగించారు. సంస్థల్లో మానవ వనరుల నిర్వహణ, నాయకత్వంపై చర్చించారు.

రెచ్చిపోయిన హిందూత్వ శక్తులు

- 'రామ్ కే నామ్' చిత్ర ప్రదర్శన అడ్డగింత
- నిర్వాహకుల అరెస్టు

న్యూఢిల్లీ : అవార్డును గెలుచుకున్న ఆనంద్ పట్వర్ధన్ డాక్యుమెంటరీ 'రామ్ కే నామ్' ప్రదర్శనను హైదరాబాద్‌లో హిందూత్వ గ్రూపులు అడ్డుకున్నాయి. అయితే, ఈ విషయంలో పోలీసుల తీరు చర్చకు దారి తీసింది. కార్యక్రమానికి అంతరాయం కలిగించిన హిందూత్వ గ్రూపులకు చెందిన వ్యక్తులను అరెస్టు చేయటానికి బదులు నిర్వాహకులను అరెస్టు చేశారు. దీంతో పలువురు సామాజికవేత్తలు, కార్యక్రమ నిర్వాహకులు పోలీసుల తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఈవెంట్ జరిగిన మార్లీస్ జాయింట్ బిస్ట్రో యాజమాన్యం, ఆర్గనైజింగ్ బాడీ హైదరాబాద్ సినీఫిల్స్ సభ్యులతో సహా నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. పోలీసులు వారిపై ఐపీసీలోని పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పట్వర్ధన్ డాక్యుమెంటరీ 1990ల నాటి రామజన్మభూమి ఉద్యమం, 1992 డిసెంబర్ 6 నాటి బాబ్రీ మసీదు కూల్చివేత గురించి వివరిస్తుంది.

ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ పంగనామాలు..

- ఆ పార్టీకి ఇప్పటికే అనేక వర్గాలు దూరమయ్యాయి...
- కరెంటు కోతలు కూడా షురూ అయ్యాయి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికార కాంగ్రెస్ 'ఆరు గ్యారెంటీల'కు పంగనామాలు పెట్టబోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పనితీరుతో ఇప్పటికే అనేక వర్గాలు ఆ పార్టీకి దూరమయ్యాయని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఇప్పటికే కరెంటు కోతలు షురూ అయ్యాయనీ, ముమ్ముందు పరిస్థితి ఎలా ఉండబోతుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికలప్పుడు పరిస్థితి అంతా బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నట్టే కనబడిందని చెప్పారు. కానీ ఫలితాలు మాత్రం మరోలా వచ్చాయని తెలిపారు. సోషల్ మీడియాలో పార్టీపై జరిగిన దుష్ప్రచారాన్ని సైతం తిప్పికొట్టలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభూత కల్పనలు, అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. అధికారంలోకి వస్తామని ఆ పార్టీ కూడా కలగనలేదని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ అక్రమ, అపవిత్ర బంధం నల్లగొండ మున్సిపాల్టీలో అవిశ్వాసంతో బయటపడిందన్నారు. ఈ అంశాలన్నింటినీ ప్రజలకు విడమరిచి చెప్పటం ద్వారా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు.

గుత్తా ఇంటికి కేటీఆర్...

తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో కేటీఆర్... సోమవారం సాయంత్రం శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇంటికి వెళ్లారు. తన కుమారుడు అమిత్ రెడ్డికి నల్లగొండ ఎంపీ టిక్కెట్‌ను ఇవ్వాలంటూ గుత్తా బీఆర్ఎస్ అధిష్టానాన్ని కోరుతున్నారు. అయితే మాజీ మంత్రి, ప్రస్తుత సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి...దీనికి అడ్డుపడుతున్నారని గుత్తా ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు తేరా చిన్నపరెడ్డి, చాడా కిషన్‌రెడ్డి లాంటి వారు కూడా ఆ టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో తన కుమారుడికి ఎంపీ టిక్కెట్ ఇవ్వకపోతే పార్టీని వీడతాననే సంకేతాలను గుత్తా తన అనుచరుల ద్వారా బీఆర్ఎస్ అధిష్టానానికి పంపారు. ఈ క్రమంలో ఆయన్ను బుజ్జగించేందుకు కేటీఆర్ రంగంలోకి దిగారు.

ఆత్మ విమర్శ తక్కువ.. పరనింద ఎక్కువ...

(మొదటిపేజీ తరువాయి)

17 ఎంపీ స్థానాలపై నిర్వహించిన సమీక్షా సమావేశాలు 'ఆత్మ విమర్శ తక్కువ.. పరనింద ఎక్కువ...' అనే రీతిలో సాగాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి నుంచి తేరుకుని, పార్లమెంటుపై దృష్టి పెట్టాలంటూ అగ్రనేతలు క్యాడర్‌కు దిశా నిర్దేశం చేసినట్టు పైకి కనబడుతున్నా... కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలపైన్నే వారు తమ ఫోకసంతా పెట్టారు తప్పితే పార్టీ బలోపేతానికి నిర్దిష్ట కార్యాచరణ ఇవ్వలేకపోయారనే విమర్శలు ఇప్పుడు వెల్లువెత్తుతున్నాయి. సీఎం రేవంత్ వంద రోజుల్లో అమలు చేస్తామన్న వాగ్దానాలపైన్నే బీఆర్ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్‌రావుల వాగ్బాణాలు కొనసాగాయి తప్ప పార్టీ నిర్మాణం, దాని బలోపేతంపై వారు లోతైన చర్చ చేయలేకపోయారంటూ పలువురు నేతలు బాహాటంగానే విమర్శించటం గమనార్హం. అయితే వివిధ పార్లమెంటు నియోజకవర్గాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నేతలు మాత్రం బీఆర్ఎస్ అధిష్టానానికి మాస్టర్ స్ట్రోక్ ఇచ్చారనే చెప్పాలి. వారు లేవనెత్తిన అంశాలకు ఎలా సమాధానం చెప్పాలో తెలియక నేతలు తలలు పట్టుకున్నారు. ముఖ్యంగా పదేండ్లుగా ప్రభుత్వంపైన పెట్టిన దృష్టి, పార్టీపై పెట్టలేదంటూ కిందిస్థాయి కార్యకర్తలు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేశారు. క్యాడర్‌ను అస్సలు పట్టించుకోలేదనీ, కార్యకర్తలకు సంబంధం లేకుండా సంక్షేమ కార్యక్రమాలను నేరుగా లబ్దిదారులకు అందజేయటం కూడా పార్టీకి తీరని నష్టం చేకూర్చిందనే విషయాన్ని పలు జిల్లాలకు చెందిన నేతలు అధిష్టానం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ప్రజల్లో పార్టీకి కావాల్సినంత మైలేజీ రాలేదంటూ తేల్చి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలే కేంద్రంగా పార్టీ నడిచింది తప్ప పార్టీ కేంద్రంగా ఎమ్మెల్యేలు వ్యవహరించలేదంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆ ముగ్గురిని కలిసిందే లేదు...

పదేండ్ల కాలంలో పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును తాము కలిసిందే లేదని పలు నియోజకవర్గాలకు చెందిన సీనియర్ నేతలు సైతం సమీక్షల సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. వారిని కలిసేందుకు వస్తే అపాయింట్‌మెంట్లు దొరికేవి కావనీ, ఒకవేళ దొరికినా ఎమ్మెల్యేలు తమను కలవనీయకుండా అడ్డుకున్నారంటూ వారు వాపోయారు. దీంతో సొంత పార్టీ నాయకులే ఈసారి ఓడించారని తెలిపారు. క్షేత్రస్థాయిలో నిర్మాణం, కమిటీలు, అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయకపోవటం కూడా అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బ కొట్టిందంటూ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు తమ అనుచరులు, అనుయాయులు, మాట వినేవారినే అన్ని రకాలుగా ప్రోత్సహించటంతో మిగతా క్యాడర్ నైరాశ్యంలో మునిగిపోయిందంటూ వారు తమ బాధను వ్యక్తం చేశారు.

'తెలంగాణ' పదమే లేకుండా చేశారు...

తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చటం ద్వారా పార్టీ పేరులో తెలంగాణ పదమే లేకుండా చేశారంటూ సమీక్షల సందర్భంగా నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. 'తెలంగాణ గొంతుక, తెలంగాణ బలం, గళం, దళం మనమే' అంటున్నప్పుడు అసలు పార్టీ పేరులోనే ఆ పదం లేకపోతే ప్రజలు ఎలా రిసీవ్ చేసుకుంటారంటూ మహిళా నేతలు సైతం నిలదీశారు. అందువల్ల తక్షణమే బీఆర్ఎస్ పేరును ఉద్యమ పార్టీ అని చెప్పుకునేందుకు వీలుగా టీఆర్ఎస్ అని మార్చాలంటూ పలువురు పట్టుబట్టారు. మరోవైపు సన్నాహక సమావేశాల్లో అగ్రనేతలు కేటీఆర్, హరీశ్‌రావు తదితరులు రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్‌పై చేసిన వ్యాఖ్యలపై సొంత పార్టీ నేతలే పెదవి విరిచినట్టు సమాచారం. 'కాంగ్రెస్ ప్రభుత్వంపై త్వరలోనే ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడుతుంది, రెండు మూడేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది...' తదితర కామెంట్లు చేయకుండా ఉండాల్సిందంటూ సీనియర్లు హితవు పలికినట్టు తెలిసింది.

సర్దిచెప్పిన ఆ ఇద్దరు...

సన్నాహక సమావేశాల సందర్భంగా నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను విని, వారి ఆవేదనను, ఆక్రందనను చవిచూసిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు క్యాడర్‌కు సర్దిచెప్పేందుకు ప్రయత్నించారు. తీవ్ర నైరాశ్యంలో, అంతకుమించిన ఆగ్రహంలో ఉన్న నేతలను శాంతింపజేసేందుకు వారు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్నామనీ, జిల్లాల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను, అభిప్రాయాలను అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకుపోతామంటూ వారు భరోసానిచ్చారు. పార్టీ నిర్మాణం, బలోపేతం, శిక్షణా తరగతులు తదితర హామీలనివ్వటం ద్వారా క్యాడర్‌లో ఉన్న అసంతృప్తిని తగ్గించేందుకు వారు ప్రయత్నించి, సఫలీకృతులయ్యారు.

సీనియర్ల సమన్వయం...

పార్లమెంటు సన్నాహక సమావేశాలన్నింటినీ సీనియర్ నేతలు పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, మధుసూదనాచారి, వేముల ప్రశాంత్‌రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి దగ్గరుండి నడిపించగా, మరో సీనియర్ రావుల చంద్రశేఖరరెడ్డి సమన్వయపరిచారు. ప్రతీ రోజూ జరిగిన రివ్యూ తాలూకూ రిపోర్టులను ఆ మరుసటి రోజు కేసీఆర్ వద్దకు పంపారు. ఆయన వాటన్నింటినీ పరిశీలించి, మంచి సూచనలు, సలహాలనిచ్చిన జిల్లా నేతలకు ఫోన్లు చేసి అభినందించినట్టు నేతలు తెలిపారు. త్వరలోనే పార్టీలోని సీనియర్లు, ముఖ్యులతో కేసీఆర్ భేటీ అయి ఎంపీ స్థానాలపై వచ్చిన రిపోర్టులపై సమగ్రంగా చర్చించి, భవిష్యత్ కార్యాచరణను ప్రకటించనున్నారు. ఫిబ్రవరి మొదటి వారం నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించనున్నారు.

బీఆర్ఎస్ పార్లమెంటరీ నియోజకవర్గాల సమీక్షా సమావేశాలు విజయవంతం

- విలేకర్ల సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గాల వారీ సమీక్షాసమావేశాలు విజయవంతంగా ముగిశాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధుసూదనాచారి, బడుగుల లింగయ్య యాదవ్, రావుల చంద్ర శేఖర్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 16 పనిదినాల్లో సుమారు 125 గంటల పాటు సమీక్షా సమావేశాలు జరిగాయని తెలిపారు. ఒక్కో అసెంబ్లీ నియోజక వర్గం నుంచి సగటున 70 నుంచి 100 మంది చొప్పున పాల్గొన్నారని చెప్పారు. ప్రజలు బీఆర్ఎస్ ను పూర్తిగా తిరస్కరించలేదనీ, ఫలితాలు కుంగిపోయే విధంగా లేవన్నారు. కేవలం 1.85 శాతం ఓట్ల తేడాతో మాత్రమే..బీఆర్ఎస్ ఓడిందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో గెలిచిన వారికి హుందాతనం కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు గ్రామ స్థాయిల్లో చేస్తున్న భౌతిక దాడులు దౌర్జన్యాలు చూస్తే.. వారి అపరిపక్వతకి అద్దంపడుతున్నాయని విమర్శించారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలుపించుకునేందుకు ద్విగుణీకృత ఉత్సాహంతో పాల్గొనాలని కార్యకర్తలకు సూచించారు.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను పరామర్శించిన మండలి ఛైర్మెన్ గుత్తా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇటీవల స్వల్ప అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందిన శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ని శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ ఛైర్మెన్ బండ ప్రకాష్ హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య గురించి వాకబు చేశారు.

అంగన్‌వాడీలపై అమానుషం

ఆంధ్రప్రదేశ్‌లో అర్ధరాత్రి దీక్షా శిబిరంలో దుశ్శాసన పర్వం

- లైట్లు ఆపేసి విరుచుకుపడిన మగ పోలీసులు
- నిరవధిక దీక్ష చేస్తున్న వారిపైన దారుణ ప్రవర్తన
- నిర్బంధానికి వ్యతిరేకంగా వామపక్షాల నిరాహారదీక్ష



అమరావతి : అంగన్‌వాడీలపై ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అమానుషదాడికి దిగింది. సమస్యలు పరిష్కరించాలని కోరిన పాపానికి వారిపై పైశాచికత్వానికి దిగింది. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా అర్ధరాత్రి విరుచుకుపడింది. నిరవధిక నిరాహార దీక్ష శిబిరంలో నిస్సిగ్గుగా దుశ్శాసన పర్వానికి దిగింది. నాటి తెలుగుదేశం ప్రభుత్వం అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించిన ఘనతను మూటగట్టుకోగా, నేటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అర్ధరాత్రిపూట మహిళలపై పోలీసులచేత దాడి చేయించిన ఖ్యాతిని సొంతం చేసుకుంది. ప్రభుత్వం నుంచి అందిన ఆదేశాలతో ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత మూడు గంటల ప్రాంతంలో వీధిలైట్లు ఆపేసి మరీ దీక్షా శిబిరంలోకి ప్రవేశించిన వందలాది మంది మగ పోలీసులు ఇష్టం వచ్చినట్లు దాడికి దిగారు. కష్టాలు తీర్చాలని కోరుతూ రోజుల తరబడి ఆందోళన చేస్తున్నారని, వారిలో కొందరు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారని, అక్కడున్న వారందరూ మహిళలేనన్న కనీస స్పృహ కూడా లేకుండా కక్షకట్టినట్టు వ్యవహరించారు. ఈ అమానవీయ ప్రవర్తన కారణంగా నిరవధిక దీక్షలో ఉన్న రామలక్ష్మి ప్రాణాపాయ స్థితిలో పడ్డారు. ఈ ఘటనలను చిత్రీకరించడానికి ప్రయత్నించిన మీడియా ప్రతినిధుల మీదా పోలీసులు జులుం చేశారు. ఈ అమానుష అరెస్ట్ పర్వం ముగిసిన తరువాత దీక్షా శిబిరంలో ఎక్కడ చూసినా పగిలిన గాజులు, చినిగిన చీర ముక్కలు, తెగిన చెప్పుల కుప్పలు కనిపించాయి. వీటి మధ్యనుంచే ఒక పోలీస్ అధికారి 'ఆపరేషన్ సక్సెస్' అని పై అధికారులకు చెప్పడం వినిపించింది. మరోవైపు అంగన్‌వాడీ సంఘాలు ప్రకటించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి కోటి సంతకాలతో జిల్లాల నుండి బయలుదేరిన అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ఈ నిర్బంధాన్ని దాటుకుని వేలాదిమంది విజయవాడకు చేరుకున్నారు. వీరిలో పలువురు దఫాలు, దఫాలుగా బిఆర్‌టిఎస్ రోడ్డుకు చేరుకుని నిరసన తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గుంపులు, గుంపులుగా అంగన్‌వాడీలు బిఆర్‌టిఎస్‌కు రావడం పోలీసులు అరెస్ట్ చేయడం కనిపించింది. బస్టాండ్, రైల్వేస్టేషన్‌లతోపాటు నగరంలోని పలు ప్రాంతాల్లోనూ అరెస్టుల పరంపర కొనసాగింది. దీంతో విజయవాడ ఉద్రిక్తంగా మారింది. అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం వ్యవహరించిన అమానుష ధోరణి చర్చనీయాంశమైంది. పలువురు ఈ చర్యను ఖండించారు. నిర్బంధానికి నిరసనగా వామపక్ష నాయకులు సిపిఎం కార్యాలయంలో నిరాహారదీక్ష ప్రారంభించారు.

మద్యం ధరలు పెంచకుండానే అదాయం పెంచుకోండి

- డ్రగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి
- టూరిజం అభివృద్ధికిచర్యలు చేపట్టండి
- బడ్జెట్‌పై సమీక్షలో అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి సూచనలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మద్యం ధరలు పెంచకుండానే మరిన్ని ఆదాయ మార్గాలను పెంచే చర్యలను చేపట్టాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. ప్రీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖలపై మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన సోమవారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ ఎలైట్ బార్లు, షాప్‌లు మొదలైనవాటిని ఏర్పాటు చేయడానికి ఏకీకృత వ్యవస్థను ఏర్పాటు చేసి మార్గదర్శకాలను రూపొందించాలన్నారు. అబ్కారీ, పోలీసు, సమాచార శాఖలతో కూడిన మల్టీ డైమెన్షనల్ టీమ్‌లను ఏర్పాటు చేసి డ్రగ్స్ ముప్పుపై అవగాహన కల్పనకు ప్రణాళికను రూపొందించాలని పురాతన కట్టడాలు, దేవస్థానాలను పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసేందుకు ఎండోమెంట్, టూరిజం, ఆర్టీసీ శాఖల సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో సహజసిద్ధమైన ప్రదేశాలున్నప్పటికీ సరైన మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడంతో అవి ప్రాచుర్యంలోకి రాలేదన్నారు. పర్యాటక కేంద్రాలుగా అభివద్ధి చేయాల్సిన ప్రాంతాలను గుర్తించి సమగ్ర పర్యాటక విధానాన్ని రూపొందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కార్యాలయ భవనాల నిర్మాణం, చెక్‌పోస్టుల పటిష్టత చేపట్టాలని ఎక్సైజ్ శాఖ ఈ సందర్భంగా ప్రతిపాదించింది. అలాగే పర్యాటక శాఖ కొత్త టూరిస్టు ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు స్పిల్ ఓవర్ పనులకు నిధులను అందించాలని పర్యాటక శాఖ కోరింది. ఈ సమీక్షలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, ఎక్సైజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, టూరిజం అండ్ కల్చర్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

8న దేశవ్యాప్తంగా 'కేరళ సంఘీభావ దినోత్సవం'

- అనుబంధ సంఘాలకు సీఐటీయూ పిలుపు

న్యూఢిల్లీ : ఫిబ్రవరి 8న దేశవ్యాప్తంగా 'కేరళ సంఘీభావ దినోత్సవం' నిర్వహించాలని తన అనుబంధ సంఘాలు, సమాఖ్యలకు సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) సోమవారం పిలుపు పిలుపునిచ్చింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేరళలోని ఎల్‌డీఎఫ్ ప్రభుత్వంపై అనుసరిస్తు వివక్షకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 8న ఢిల్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్, మంత్రులు నిరసన ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో అదే రోజున దేశవ్యాప్తంగా కేరళ సంఘీభావ దినోత్సవం నిర్వహించాలని సీఐటీయూ పిలుపునిచ్చింది. రాజ్యాంగం కల్పించిన రాష్ట్రాల హక్కుల పరిరక్షణకు, సమాఖ్యవాదం రక్షణ కోసం ఈ సంఘీభావ దినోత్సవం సందర్భంగా దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ ప్రదర్శనలు నిర్వహించాలని సిఐటియు పిలుపునిచ్చింది. రాజ్యాంగంలోని సమాఖ్య నిర్మాణంపై దాడులను, ప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలపై కేంద్రం వివక్షను నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని సీఐటీయూ ఈ సందర్భంగా తెలిపింది. గత ఏడాది ఆగస్టు 24న జరిగిన సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ఐక్య వేదిక జాతీయ సమావేశంలో సమాఖ్య నిర్మాణంపై జరిగే అన్ని రకాల దాడులను వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేసింది. నిరంకుశ మోడీ పాలనకు వ్యతిరేకంగా తీవ్ర ప్రచారం నిర్వహించాలని తన అన్ని కమిటీలు, యూనిట్లుకు సీఐటీయూ పిలుపునిచ్చింది. కేరళలోని ఎల్‌డీఎఫ్ నేతృత్వంలోని ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా అనుకూల విధానాలను అనుసరిస్తోందని, అలాగే ప్రజా సంక్షేమం, ప్రభుత్వ సంస్థలను రక్షించడానికి గట్టిగా నిలబడుతోందని సీఐటీయూ తెలిపింది. కాబట్టి కేరళ సంఘీభావ దినోత్సవాన్ని భారీ స్థాయిలో నిర్వహించాలని తన అనుబంధ సంస్థలకు, సభ్యులకు సీఐటీయూ విజ్ఞప్తి చేసింది.

హర్షిత తెలిస్తే సంప్రదించండి

- లీగల్ సర్వీసెస్ అథారిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మానసిక రోగి హర్షిత అలియాస్ హరిత రాజా తెలిసినా లేదా గుర్తించగలిగిన వారు తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీని ఫోన్ నెంబర్ 040-2344 6723లో సంప్రదించాలని అథారిటీ సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆమెను ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో రెండు సంవత్సరాల పాపతో ఉన్న ఆమెను గరియాబాద్ జిల్లా సఖి వన్ స్టాప్ సెంటర్ కాపాడి బిలాస్ పూర్‌లోని మానసిక చికిత్సాలయంలో చేర్చిందని తెలిపారు. అయితే ఆమెకు భాషాపరమైన ఇబ్బంది ఉండటంతో ఆమెను తెలంగాణ రాష్ట్రానికి తరలించాలని ఛత్తీస్‌ఘడ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్య కార్యదర్శి తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి లేఖ రాశారు. దీని ఆధారంగా తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మెన్ జస్టిస్ పి.శ్యాం కోషీ, సభ్య కార్యదర్శి ఎస్.గోవర్ధన్ రెడ్డి ఒక బృందాన్ని ఛత్తీస్‌ఘడ్‌కు పంపించారు.

రంగారెడ్డి కలెక్టరేట్ ఉద్యోగులకు 24 శాతం హెచ్‌ఆర్‌ఏ ఇవ్వాలి

- ఉద్యోగుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి : మంత్రి పొన్నంకు టీఎన్జీవో వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి కలెక్టరేట్ ఉద్యోగులకు 24 శాతం హెచ్‌ఆర్‌ఏ చెల్లించాలని టీఎన్జీవో కేంద్ర సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరింది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావును టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ఎం సత్యనారాయణగౌడ్ కలిసి వినతిపత్రం సమర్పించారు. లక్డికాపూల్‌లో ఉండే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం కొంగర కలాన్‌కు మారడం వల్ల ఉద్యోగులకు 24 శాతం హెచ్‌ఆర్‌ఏ అమలు చేయడం లేదని తెలిపారు. కొంగరకలాన్ ప్రాంతం ఆదిభట్ల జీహెచ్‌ఎంసీ పరిధిలో ఉన్నందున 24 శాతం హెచ్‌ఆర్‌ఏను అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామంటూ వారు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, నాయకులు బుచ్చిరెడ్డి, మాధవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై మంత్రి పొన్నం కసరత్తు

ఆయా శాఖల ఉన్నతాధికారులతో సమీక్షలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వచ్చే ఆర్థిక సంవత్సరంలో తన శాఖలకు సంబంధించి బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించేందుకు రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు. సోమవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో బీసీ సంక్షేమం, రవాణా శాఖల ప్రతిపాదనలపై వేర్వేరుగా ఆయా శాఖల ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. వెనుకబడిన తరగతుల సంక్షేమానికి సంబంధించి గత బడ్జెట్‌లో ప్రతిపాదించిన అంశాలు, కేటాయించిన నిధులు, చేసిన ఖర్చుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గణాంకాలను వెల్లడించారు. బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం దానికి సంబంధించిన వివరాలు తెలిపారు. బీసీ గురుకుల పాఠశాలలు, స్కాలర్‌షిప్‌ల కోసం కేటాయించిన నిధులు, కళ్యాణ లక్ష్మి కోసం కేటాయించిన నిధుల వివరాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలకు అదనపు బడ్జెట్ ఎంత అవసరమవుతుందో అంచనాలు రూపొందించాలని ఈ సందర్భంగా మంత్రి అధికారుల్ని ఆదేశించారు. వాషర్‌మెన్ ఫెడరేషన్‌కి దోభి ఘాట్ల నిర్మాణం, విద్యుత్ సబ్సిడీ, నాయి బ్రాహ్మణుల విద్యుత్ సబ్సిడీకి ఖర్చవుతున్న నిధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీసీ కులగణనకు కావల్సిన నిధులపైనా చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావల్సిన నిధుల వివరాలు అడిగారు. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో బీసీ సంక్షేమానికి అమలవుతున్న విధానాలపై అధ్యయనం చేయాలని సూచించారు.



రవాణాపై...

రవాణాశాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష నిర్వహించారు. టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, రవాణాశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, కార్యదర్శి జ్యోతి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసీకి గతేడాది కేటాయింపులు, విడుదలైన నిధులు, చేసిన ఖర్చులు అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి పథకం అమలు, కొత్త బస్సుల కొనుగోలు కోసం ఆర్టీసీకి అవసరమైన బడ్జెట్ కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు. త్వరలో ఆర్థికమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన సమావేశం జరుగుతుందనీ, అప్పటికి పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల్ని ఆదేశించారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించి పీఎఫ్, సీసీఎస్, బాండ్స్‌కి సంబంధించి బడ్జెట్ కేటాయింపులను సమీక్షించారు.

మంత్రిని కలిసిన ఏఎమ్‌వీఐ అభ్యర్థులు

అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అభ్యర్థులు సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిశారు. గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి కేటీఆర్ చేసిన ట్వీట్ వల్ల సర్వీస్ రూల్స్‌ను మార్చేసి నోటిఫికేషన్ వేశారనీ, దానివల్ల అర్హులైన ఆటోమొబైల్ విద్యనభ్యసించిన అభ్యర్థులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.

ఫెన్సింగ్ పోటీ విజేతలకు సన్మానం

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పథకాలు సాధించిన బీసీ గురుకుల విద్యార్థులను సచివాలయంలోని తన ఛాంబర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. నల్గొండ జిల్లా తుమ్మడం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన జీ భవజ్ఞ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించగా, ముగ్గురు విద్యార్థులు ఎమ్ అక్షయ (8వ తరగతి), కె.హరిప్రియ (7వ తరగతి), జె.మనస్విని (8వ తరగతి) రజత పతకం సాధించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్‌జేపీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు , ప్రిన్సిపాల్ రాములు, పీఈటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు సముచిత స్థానం

- త్వరలో అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు
- కోమటిరెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని నిలదీయాలి : మాజీ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించనున్నట్టు మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ ఇప్పటి వరకు జరిగిన 16 సమావేశాల్లో దాదాపు 112 గంటల పాటు చర్చించినట్టు తెలిపారు. కార్యకర్తలు, నాయకుల నుంచి సంస్థాగత బలోపేతంపై పలు సూచనలు వచ్చాయని తెలిపారు. త్వరలోనే అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకోసం కమిటీలను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. గతంలో చేసిన పొరపాట్లు మళ్లీ చేయకుండా కష్టపడ్డ వారికి గుర్తింపు ఇస్తామని తెలిపారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ఆరు గ్యారంటీల్లో 13 హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మరో 20 రోజుల్లో నెరవేర్చాలనీ, లేకపోతే పార్లమెంటు ఎన్నికల కోడ్ వస్తుందని హెచ్చరించారు.

బీఆర్ఎస్‌ను ముక్కలు చేస్తానని బెదిరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి ముందుగా నల్లగొండ సాగు, తాగు నీటి కటకట గురించి మాట్లాడాలని హరీశ్‌రావు సవాల్ చేశారు. కృష్ణా రివర్ బోర్డులో చేరేందుకు రెండు నెలల్లోనే సంతకం పెట్టిన సీఎం రేవంత్ రెడ్డిని నిలదీయాలని సూచించారు. కాళేశ్వరం నీళ్లు వాడుకునే అవకాశమున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని విమర్శించారు.

భవిష్యత్ తరాల కోసం పుస్తకాలు

- డిప్యూటీ సీఎం భట్టీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజన సంస్కృతి గొప్పతనాన్ని భవిష్యత్ తరాలు తెలుసుకునేలా మరిన్ని పుస్తకాలు రావాల్సిన అవసరముందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సోమవారం సచివాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన తెలంగాణ గిరిజన సంస్కృతిపై భాషా, సాంస్కృతిక శాఖ ప్రచురించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు గొప్ప వారసత్వ సాంస్కృతిక చరిత్ర ఉందని తెలిపారు.



ఇజ్రాయెల్ దాడులతో గాజాలో 25 వేల మందికిపైగా మృతి

గాజా :పాలస్తీనా భూభాగం కోసం ఇజ్రాయెల్ గత మూడున్నర నెలలుగా గాజాపై యుద్ధం చేస్తున్న సంగతి తెలిసిందే. గతేడాది అక్టోబర్ 7వ తేదీన ప్రారంభమైన ఈ యుద్ధం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఇజ్రాయెల్ దాడుల వల్ల ఇప్పటివరకు 25, 105 మంది మృతి చెందారు. గడచిన 24 గంటల్లో 178 మంది పాలస్తీనియన్లు మతి చెందారని పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ ప్రతినిధి అష్రఫ్ అల్‌ఖుద్రా ఆదివారం తెలిపారు. వేలాది మంది మృతి చెందడానికి కారణమైన ఇజ్రాయెల్ చర్యలను ఐక్యరాజ్యసమితి జనరల్ సెక్రటరీ ఆంటోనియా గుటెరస్ తీవ్రంగా ఖండించారు. జనవరి 21, 22 తేదీల్లో ఉగాండా రాజధాని కంపాలాలో జీ77 ప్లస్ చైనా సమ్మిట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్ని యుఎన్ సెక్రటరీ జనరల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గుటెరస్ అల్‌జజీరాతో మాట్లాడుతూ.. 'నేను యుఎన్ సెక్రటరీ జనరల్‌గా ఉన్న సమయంలో ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలు, సామూహిక విధ్వంసం, పౌరుల మరణాలు ఊహించని స్థాయిలో పెరిగాయి. ఇజ్రాయెల్ చర్యల్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. కేవలం రెండు మార్గాలే ఈ సమస్యకు పరిష్కారం. ఒకటి, పాలస్తీనియన్ల రాజ్యాధికార హక్కును అంగీకరించడం. రెండోది రెండు రాష్ట్రాల ఏర్పాటుకు అంగీకరించడం. వీటిద్వారానే దశాబ్దాల తరబడి కొనసాగుతున్న ఈ సమస్యకు మార్గాలు.' అని ఆయన అన్నారు.

ఏపీలో 2024 ఓటర్ల తుది జాబితా విడుదల

న్యూఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 2024 ఓటర్ల తుది జాబితాను కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాల వారీగా విడుదల చేసింది. సీఈఓ ఆంధ్రా వెబ్‌సైట్‌లో జిల్లాల వారీగా తుది ఓటర్ల జాబితా విడుదల చేసినట్టు ప్రకటనలో తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ స్థానాల వారీగా ఓటర్ల జాబితాలను ఎన్నికల సంఘం ప్రచురించింది. నియోజకవర్గాల వారీగా పీడీఎఫ్ ఓటర్ల జాబితాలను సీఈఓ ఆంధ్రా వెబ్‌సైట్‌లో ఈసీ అప్ లోడ్ చేసింది. ఓటర్ల జాబితాను ఎక్కడికక్కడే విడుదల చేయాలని ఈసీ.. జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.

గురుకుల పాఠశాలలో విద్యార్థిని మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి


(ఫైల్)

గురుకుల పాఠశాలలో ప్రార్థన సమయంలో ఓ విద్యార్థిని కండ్లు తిరిగి కింద పడిపోయి మృతి చెందింది. ఈ ఘటన సోమవారం నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి పట్టణంలో జరిగింది. ఎస్ఐ వీరబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం.. పీఏపల్లి మండలం, అంగడిపేట గ్రామానికి చెందిన దాసరి ఆంజనేయులు - అండాలు కూతురు దాసరి భార్గవి(14) స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది. భార్గవి ఉదయం పాఠశాలలో ప్రార్థన చేస్తున్న సమయంలో కండ్లు తిరిగి కింద పడిపోయింది. ఉపాధ్యాయులు వెంటనే విద్యార్థిని పట్టణంలోని మెడికేర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరిశీలించిన వైద్యులు బాలిక పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వైద్యులు పరిశీలించి అప్పటికే మృతిచెందినట్టు చెప్పారు. దీంతో ఆగ్రహించిన బాలిక కుటుంబ సభ్యులు, బంధువులు స్థానిక రహదారిపై గంటకుపైగా రాస్తారోకో నిర్వహించారు. విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సంఘటనా స్థలానికి వచ్చి విద్యార్థిని తల్లిదండ్రులను ఓదార్చారు. పాఠశాల విద్యార్థిని మృతి చెందడం ఎంతో బాధాకరమని, కుటుంబ సభ్యులు అధైర్య పడొద్దని చెప్పారు. విద్యార్థిని కుటుంబంలో ఒకరికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థిని మృతి పట్ల విచారణ జరిపిస్తామన్నారు. అదేవిధంగా గురుకుల విద్యాలయాల తరపున బాలిక తల్లిదండ్రులకు రూ.50 వేలు అందజేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారికి అప్పగించారు. బాలిక తండ్రి దాసరి అంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వీరబాబు తెలిపారు. విద్యార్థిని మృతిపై అనుమానాలున్నాయంటూ విద్యార్థి సంఘాల నాయకులు నిరసన తెలిపారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



అయోధ్య రామమందిర కార్యక్రమం సందర్భంగా హైదరాబాద్‌లోని రాంకోఠిలో స్పేర్ పార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

హైకోర్టుకు యూనివర్సిటీ భూములివ్వడం అన్యాయం

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ

నవతెలంగాణ-రాజేంద్రనగర్



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు భవన నిర్మాణానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములు వంద ఎకరాలు కేటాయించడం అన్యాయమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ అన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థుల నిరసనకు సోమవారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ తరపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీని సంప్రదించకుండా.. ఉద్యానవన యూనివర్సిటీకి చెందిన 43.6 ఎకరాలు, వ్యవసాయ యూనివర్సిటీ భూములు 57.4 ఎకరాలను హైకోర్టు నిర్మాణానికి కేటాయించడం సరికాదన్నారు. తొందరపాటుతో జీఓ 55 తీసుకొచ్చారన్నారు. దీని వల్ల యూనివర్సిటీలో ఉన్న 400 రకాల వృక్ష జాతులు, 80 రకాల పక్షి జాతులు, 350 అరుదైన జాతులు అంతరించి, జీవవైవిధ్యం నష్టపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ పరిశోధనలకు, జీవ వైవిధ్యానికి నష్టం చేసే చర్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతన విత్తన అభివృద్ధి, వంగడాల అభివృద్ధి, వ్యవసాయంలో నూతన సంస్కరణల అమలుకు వేలాది ఎకరాల భూమి అవసరం అన్నారు. ఈ భూములను యూనివర్సిటీకే ఉంచి, హైకోర్టుకు వేరే ప్రాంతంలో భూములు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు మద్దతుగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్, జిల్లా నాయకులు ఎం.స్టాలిన్, వేణు ప్రకాశ్, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రాజ్‌కుమార్, శ్రీజ, శంకర్, వంశీ, అరవింద్, మధుకర్, శివజ్యోతి, నవీన్, విక్రమ్‌రెడ్డి, భానుచందర్, సుభాష్, అజయ్, సురేందర్, తేజ తదితరులు పాల్గొన్నారు.

దిల్‌సుఖ్‌నగర్ బస్ డిపోలో అగ్నిప్రమాదం

- రెండు బస్సులు దగ్ధం..!



నవతెలంగాణ - చైతన్యపురి

హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ ఆర్టీసీ డిపోలో సోమవారం ఆగి ఉన్న బస్సులో మంటలు చెలరేగి మరో బస్సుకు వ్యాపించాయి. ఈ ఘటనలో రెండు బస్సులు దగ్ధమయ్యాయి. డిపోలో తెల్లవారుజామున ఆగి ఉన్న బస్సులో ఒక్కసారిగా పొగలు వచ్చాయి. గమనించిన సిబ్బంది వెంటనే అధికారులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. అయితే ఫైర్ సిబ్బంది వచ్చేలోపే మంటలు లేచి ఇంకో బస్సుకు కూడా అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను ఆర్పారు. మిగతా బస్సులకు మంటలు వ్యాప్తి చెందకుండా అదుపులోకి తీసుకొచ్చారు. డిపో మేనేజర్ హరి మలక్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగినట్టు భావిస్తున్నారు.

రియల్ అభివృద్ధికి చేయూత

- శివారు ప్రాంతాల్లో ఇండస్ట్రియల్, ఫార్మా క్లస్టర్లు
- మూసీకి కొత్త హంగులు :ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (ఎన్ఆర్ఏడీసీ) తెలంగాణా విభాగం ప్రతినిధి బృందం ఆయనను కలిసి రియల్ రంగం అభివృద్ధికి పలు సూచనలు, ప్రతిపాదనలను అందచేసింది. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్ర ఖజానాకు పెద్ద ఎత్తున ఆదాయ మార్గాలు తెచ్చే రంగాలను తమ ప్రభుత్వం ఇబ్బంది పెట్టదనీ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. మూసీ నదీ పరివాహక ప్రాంత అభివృద్ధితో పాటు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం వల్ల హైదరాబాద్ నగరం ప్రపంచ పటంలో దూసుకు పోతున్నదని చెప్పారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చడానికి శివారు ప్రాంతాల్లో పారిశ్రామిక, ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేస్తామని వివరించారు. ధరణి పై తగు సూచనలు, సలహాలను అందచేస్తే తాను పరిశీలించడంతో పాటు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అందిస్తానని వారికి తెలిపారు. డబ్బులు చెల్లించి రెండు మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్. దరఖాస్తులను పరిష్కరించే విషయంలో ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

సమస్యలపై వినత పత్రం

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, అభివద్ధికి పలు సూచనలను ఉప ముఖ్యమంత్రికి ఎన్ఆర్ఏడీసీ సభ్యులు అందజేశారు. భవన నిర్మాణ అనుమతులకు ప్రస్తుతం ఉన్న 10 శాతం మార్టిగేజ్ విధానాన్ని ఎత్తి వేయాలనీ, రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గించాలనీ, జీఓ నెంబర్ 50ని ఎత్తివేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరిస్తే పెద్ద ఎత్తున నిర్మాణాలు ప్రారంభమై ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని పేర్కొన్నారు. టీఎస్‌బీపాస్ ద్వారా రంగారెడ్డి జిల్లాలో రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై దృష్టి పెట్టాలని విన్నవించారు. రాష్ట్రంలో ఆరు నెలలుగా పర్యావరణ కమిటీ లేదనీ, వెంటనే ఆ కమిటీని నియమించాలని కోరారు. నిర్మాణాలకు తీసుకుంటున్న తాత్కాలిక విద్యుత్‌పై యూనిట్‌కు రూ.9 నుంచి రూ. 14 పెంచారనీ, దీనిని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఏడీసీ సంఘం నాయకులు మేకా విజయ సాయి, కె. శ్రీధర్ రెడ్డి, కాశీ ప్రసాద్, దశరథ్ రెడ్డి, చలపతి రావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలపై కుక్కల దాడి కలచివేసింది

వారిని తల్లిదండ్రులు ఒంటరిగా వదలొద్దు

- కుక్కల, కోతుల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ : దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- ఆస్పత్రిలో చిన్నారికి పరామర్శ



నవతెలంగాణ-మట్టెవాడ

పిల్లలపై కుక్కల దాడి ఘటన తనను కలచివేసిందని దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ నగర పరిధి 21వ డివిజన్ ఎల్‌బీనగర్‌లో ఆదివారం కుక్కల దాడిలో గాయపడి గార్డియన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని మంత్రి పరామర్శించారు. ప్రభుత్వపరంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ.. ఆడుకుంటున్న పిల్లలపై కుక్కలు దాడి చేశాయని, ఇదే క్రమంలో తప్పించుకునే క్రమంలో బాబు పరుగెత్తి ఇంటి గద్దెపై పడటం వల్ల తీవ్ర గాయాలయ్యాయని చెప్పారు. చేతులపై కుక్క గాట్లు ఉన్నాయని, పిల్లలకు యాంటీరెబీస్ ఇంజక్షన్‌లు ఇచ్చినట్టు చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. బాబుకు ప్లాస్టిక్ సర్జరీ అవసరం ఉన్నట్టుగా వైద్యులు చెప్పారని, ప్రభుత్వం నుంచి ఎల్ఓసి అందజేసి ఆదుకుంటామని అన్నారు.

బల్దియా నుంచి ప్రతి రోజూ 30 కుక్కలను పట్టుకొని శస్త్ర చికిత్సలు నిర్వహించి 2-3 రోజులు పర్యవేక్షణలో ఉంచుతున్నట్టు చెప్పారు. కుక్కలకు శస్త్ర చికిత్సలు చేసి సంతానోత్పత్తిని కట్టడి చేయడం జరుగుతుందన్నారు. పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడూ జీడబ్ల్యుఎంసి అధికారులు అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. మంత్రి వెంట బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, గార్డియన్ ఆస్పత్రి అధినేత డాక్టర్ కాళీ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

బీసీలను వంచించిన బీఆర్ఎస్

- పూలే విగ్రహం అసెంబ్లీలో పెట్టాలనడం మరీ విడ్డూరం
- 10 ఏండ్లు అధికారంలో ఉన్నపుడు యాదికి లేదా?
- ఎమ్మెల్సీ కవితకు మంత్రి పొన్నం కౌంటర్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీసీలను వంచించిన బీఆర్ఎస్ ఇప్పుడు బీసీల సంక్షేమం గురించి మాట్లాడ్డం వింతగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మహాత్మాజోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీలో ప్రతిష్టించాలని ఆ పార్టీ కోరడం మరీ విడ్డూరంగా ఉందన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్నపుడు ఆ మహనీయుడు యాదికి లేదా?అని ఎక్స్ వేదికగా సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ప్రశ్నించారు. ఆయన్ను గుర్తు చేసిన తెలంగాణ ఓటర్ల చైతన్యానికి వందనమని అన్నారు. అణచివేతకు వ్యతిరేకంగా పూలే సలిపిన పోరాటమే తమ ప్రభుత్వానికి ఆదర్శమని స్పష్టం చేశారు. అందుకే పూలే ప్రజాభవన్ అని పెట్టుకున్నామనీ, ప్రజాపాలన అందిస్తున్నామని వివరించారు. ఆయన తమకు సర్వదా స్మరణీయుడని అన్నారు. నియంతృత్వానికి ఎదురుతిరిగితే ఒక బీసీ మహిళ అని చూడకుండా జగిత్యాల మున్సిపల్ చైర్మెన్‌ను ఏడిపించింది కవిత కాదా?అని ప్రశ్నించారు. తాను మంత్రిగా ఉండి ఉద్యమకారుడిగానే అణగారిన వర్గాలకు అప్పన్ని అని పొన్నం అన్నారు. బీసీల హక్కుల కోసం పోరాడతానని చెప్పారు. బీఆర్ఎస్ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక అధ్యక్ష పదవి, ప్రతిపక్ష నాయకుడిని బీసీలకు ఇవ్వగలరా?అని నిలదీశారు. గత ప్రభుత్వంలో శాసనసభ స్పీకర్, మండలి చైర్మెన్ పదవులను బీసీలకు ఎందుకివ్వలేదని అడిగారు.

పూలే విగ్రహ ఏర్పాటుపై రాజకీయ రంగు పులుముతారా?

- అసెంబ్లీలో బడుగులకు స్థానమివ్వరా...
- మంత్రి పొన్నంకు ఎమ్మెల్సీ కవిత కౌంటర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జోతిరావు పూలే విగ్రహ ఏర్పాటు చేయాలని రాజకీయాలకతీతంగా కోరుతుంటే రాజకీయ రంగు ఎందుకు పులుముతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. భారత జాగృతి సంస్థ కోరడమే అభ్యంతరమా? లేక పూలే విగ్రహం ఏర్పాటు చేయడమే అభ్యంతరమా?అని ఎక్స్ వేదికగా సోమవారం ఆమె అడిగారు. అసెంబ్లీలో బడుగులకు స్థానమివ్వరా?అని నిలదీశారు. స్ఫూర్తిదాయక వీరులకు కాంగ్రెస్ ఇచ్చే గౌరవం ఇదేనా?అని ప్రశ్నించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే జాగృతి సంస్థ ద్వారా పోరాటం చేసి అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా పూలే విగ్రహ ఏర్పాటు కోసం రాజకీయాలకతీతంగా మరో పోరాటాన్ని సాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రాజకీయాల కోసం సంకుచిత మనస్తత్వంతో ఈ మహాకార్యాన్ని అవహేళన చేయరని ఆశిస్తున్నానని అన్నారు. పూలే మహోన్నతుడనీ, అణగారిన వర్గాల్లో చైతన్యం నింపిన మహామనిషి అని చెప్పారు. ఏప్రిల్ 11 నాటికి పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని ఆమె కోరారు.

అంగడీ కార్యకర్తలపై ధమన కాండ దుర్మార్గం :పీవోడబ్ల్యూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆధ్రప్రదేశ్‌లోని అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా ఆందోళనలు కొనసాగిస్తున్నారనీ, వారి సమస్యలను పరిష్కరించకపోగా శాంతియుతంగా ఆందోళన కొనసాగిస్తున్న వారిపై ప్రభుత్వం దమనకాండ కొనసాగించటం దుర్మార్గమని ప్రగతి శీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జీ ఝాన్సీ, అందె మంగ సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. తెల్లవారు జామున విజయవాడలో అంగన్‌వాడీ సంఘాల జేఏసీ నిర్వహిస్తున్న నిరవధిక నిరాహార దీక్ష శిబిరంపై పోలీసులు దాడి చేసి మహిళలపై అత్యంత కిరాతకంగా వ్యవహరించి అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. అరెస్ట్ సందర్భంగా కరెంట్ తీసేశారనీ, పురుష పోలీసులు దురుసుగా, అనుచితంగా వ్యవహరించారని తెలిపారు. మహిళలను బూట్లతో తొక్కుతూ అమానుష దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దుర్మార్గ చర్యల్ని ఖండిస్తున్నామని తెలిపారు. చట్ట విరుద్ధంగా, వ్యవహరించిన పోలీసులపై కేసులు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి ఫొటోగ్రాఫర్లపై పోలీస్ దౌర్జన్యం

- ఏపీయూడబ్ల్యూజే ఖండన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజాశక్తి ఫొటోగ్రాఫర్లపై పోలీసుల దౌర్జన్యం అమానుషమని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఐ.వి.సుబ్బారావు, చందు జనార్ధన్, విజయవాడ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు చావా రవి, ఆర్.సూర్యకిరణ్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కంచల జయరాజ్, దాసరి నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఏచూరి శివ, సీహెచ్.రమణారెడ్డిలు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అంగన్‌వాడీల చలో విజయవాడ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు మహిళలను అరెస్ట్ చేస్తున్న పోలీసుల తీరును చిత్రిస్తున్న ఫొటోగ్రాఫర్లతో పాటు విలేకర్లపై విజయవాడ డీసీపీ విశాల్ గున్ని నాయకత్వంలో పోలీసులు దౌర్జన్యానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాలకు కేంద్రమైన విజయవాడ నగరంలో నిత్యం అనేక సమస్యలపై ప్రజలు ఆందోళనలు చేస్తుంటారనీ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం మీడియా బాధ్యత అని గుర్తు చేశారు. విధి నిర్వహణలో భాగంగా ఫొటోలు తీస్తున్న వారిపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడటం వారి అధికార అహంకారానికి నిదర్శనమని విమర్శించారు. ఫొటోగ్రాఫర్ల విధులను అడ్డుకోవడం, వారిని పోలీస్ వ్యాన్‌లో ఎక్కించి భయపెట్టే చర్యల కు పాల్పడడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రజాశక్తి ఫొటోగ్రాఫర్ రామును అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారనీ, మరో ఫొటోగ్రాఫర్ రమణపై పోలీస్ ఉన్నతాధికారి సమక్షంలో మీడియా అయితే ఏమిటంటూ చులకనగా మాట్లాడారని తెలిపారు.

నవతెలంగాణపై స్పందన

ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





ప్రతీ సోమవారం చేనేత వస్త్రాలు ధరించాలి



ఉప్పల శ్రీనివాస గుప్త

నవతెలంగాణ- నాగోల్

ప్రతీ సోమవారం చేనేత వస్త్రాలను ధరించి, నేతన్నలకు చేయూతనిద్దామని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే సదుద్దేశంతో తాను ప్రతీ సోమవారం చేనేత వస్త్రాలు ధరిస్తున్నట్టు తెలిపారు. ఈ ఆలోచన ప్రతి ఒక్కరిలో కలిగి చేనేత వస్త్రాలపై ఆసక్తిని కనబరిచి, వాటిని ధరిస్తూ నేతన్నలకు ఆసరాగా ఉంటారని ఆకాంక్షిస్తున్నట్టు చెప్పారు.

క్రీడలతో మానసికోల్లాసం:అర్జున్



నవతెలంగాణ- బడంగ్‌పేట్

క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బడంగ్‌పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రదానోపాధ్యాయులు అర్జున్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గణతంత్ర వేడుకల్లో బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేయనున్నట్టు తెలిపారు.

నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం



• ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - హస్తినాపురం

ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధే తన లక్ష్యం అని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధి హస్తినాపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీల యందు దాదాపు రెండు కోట్ల తొంబై ఒక లక్షల రూపాయల వ్యయంతో సోమవారం చేపట్టిన పలు అభివృద్ధి పనులను మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్‌తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ప్రధాన సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. మిగిలిన వాటిని కూడా కూడా ప్రణాళికబద్ధంగా పరిష్కరించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి, రఘుమారెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డి, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

'ఐ ఫాక్టో' జాతీయ ఉపాధ్యక్షులుగా రత్న ప్రభాకర్



నవతెలంగాణ - ధూల్ పేట్

అఖిల భారత యూనివర్సిటీ, కాలేజ్ టీచర్ల సంఘాల సమాఖ్య(ఏఐఎఫ్యుసిటీఓ) జాతీయ ఉపాధ్యక్షులుగా ప్రభుత్వ సిటీ కళాశాల వాణిజ్య విభాగం అధ్యక్షులు డాక్టర్ జె.రత్న ప్రభాకర్ వరుసగా మూడోసారి ఎంపికయ్యారు. ఈ నెల 19 నుండి 21 వరకు కాన్పూర్‌లో జరిగిన అఖిల భారత అధ్యాపకుల సదస్సులో రత్న ప్రభాకర్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉన్నత విద్యా రంగంలో పనిచేస్తున్న 8 లక్షల మంది అధ్యాపకుల సమస్యల పరిష్కారంలో ఐ ఫాక్టో ప్రజాస్వామ్య పద్ధతులలో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రభుత్వాలతో చర్చిస్తూ, నిరంతరం అధ్యాపక సమస్యలపై దేశ వ్యాప్తంగా పనిచేస్తున్నది, సెక్యులర్ వ్యవస్థ అని తెలిపారు.ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన ఈ సంఘ 33వ జాతీయ సభలో ఉత్తర ప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి బ్రిజేష్ పాఠక్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారని చెప్పారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన యూనివర్శిటీ, కాలేజ్ ప్రొఫెసర్స్ అధిక సంఖ్యలో హాజరయ్యారన్నారు. నూతన 'జాతీయ విద్యా విధానం అమలు-ఉన్నత విద్య పై ప్రభావం' అనే అంశంపై జాతీయ స్థాయిలో విస్తృతమైన చర్చ జరిగిందన్నారు. అనంతరం డాక్టర్.రత్న ప్రభాకార్‌ను కళాశాల అధ్యాపక వర్గం అభినందించింది.

సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-బడంగ్ పేట్

జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న 21వ వార్డులో డ్రయినేజీ, సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డిని వార్డు కౌన్సిల్ షేక్ పమీద అఫ్జల్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ వార్డులోని వాదిహే ముస్తాఫా కాలనీలో నెలకొని ఉన్న డ్రయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. జల్‌పల్లి మున్సిపల్‌లో సమస్యల పరిష్కారానికి తన వంతు కషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

'నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయండి'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రొఫెసర్ కోదండరామ్‌ను కోరినట్లు తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దార సత్యం తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించకుండా తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. అలాగే ఇంతకుముందు టీఎస్‌పీఎస్‌సీ వేసిన నోటిఫికేషన్ పరీక్షలను త్వరలో నిర్వహించాలని కోరారు. ప్రతీ నియోజకవర్గానికి ఒక కోచింగ్ సెంటర్‌ను ఉచితంగా ఏర్పాటు చేయలన్నారు. దీనిపై ప్రొ.కోదండరాం సానుకూలంగా స్పందించారని తెలిపారు. కోదండరాం, బర్రెలక్క మధ్యలో సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భైరి రమేష్, తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు నాగయ్య, తెలంగాణ జన సమితి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ దార సత్యం, హైకోర్టు అడ్వకేట్ రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులపై చర్యలు



•జోనల్ కమిషనర్ టి. వెంకన్న

నవతెలంగాణ-ధూల్ పేట్

ప్రజావాణిలో అందిన ఫిర్యాదుల పరిష్కారానికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న తెలిపారు. జోనల్ కమిషనర్ వెంకన్న పర్యవేక్షణలో సోమవారం చాంద్రాయణ గుట్ట నర్కి పూల్ బాగ్ లోని జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ మేరకు ప్రజల నుంచి పలు సమస్యలపై సర్కిల్ -9 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం, ఆస్తి పన్ను, రోడ్డు విస్తరణ, చెట్ల కొమ్మలు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులు అందాయన్నారు. వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిశ్రీతీ ప్రజలు సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ జాయింట్ కమిషనర్ శైలజ, ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, జోన్ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ (యూబీడీ) అమీనా బీ, ఎ. యం సీ రాజారావు, అసిస్టెంట్ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

'ఎంతో మంది కృషి వలనే రామ మందిర నిర్మాణం'



నవతెలంగాణ - చైతన్యపురి

ఎంతో మంది కృషి వలనే రామ మందిర నిర్మాణం జరిగిందని జీ.పుల్లారెడ్డి మెమోరియల్ స్కూల్ ప్రిన్సిపల్ జయశ్రీ అన్నారు. రామజన్మ భూమి అయోధ్యలో భవ్యరామ మందిరంలో బాల రామ విగ్రహం ప్రాణప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ జీ. పుల్లారెడ్డి మెమోరియల్ స్కూల్ విద్యార్థులు రాముడు, సీత, లక్ష్మణ, హనుమ వేషధారణలో దిల్‌సుఖ్‌నగర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు.



అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజ గౌలిపుర సంయుక్తంగా గౌలిపుర హనుమాన్ దేవాలయం వద్ద ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గౌలిపుర మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, కార్పొరేటర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

నవతెలంగాణ- సంతోష్‌నగర్

తెలంగాణ రవాణా శాఖ కానిస్టేబుళ్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ- నాగోల్

తెలంగాణ రవాణా శాఖ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుళ్ల సంఘం నూతన కమిటీని ఆదివారం నాగోల్ డివిజన్‌లోని ఆర్టీఓ కార్యాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్టీఓ కార్యాల యంలోని డ్రైవింగ్ ట్రాక్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో భాగంగా ఎన్నికల అధికారులు ప్రదీప్, రామకష్ణ ,షేక్ ముంతా జుల ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్. శ్రీనివాస్ ,గౌరవ అధ్యక్షులుగా ఉండవల్లి శ్రీనివాస్, సహాయక అధ్యక్షులుగా గోవిందరాజు, ఉపాధ్యక్షులుగా సీహెచ్. శ్రీనివాసు, ఆర్. చంద్రశేఖర్ ,ఎ .గౌతమి భవాని ,ప్రధాన కార్యదర్శిగా ఆర్. సతీష్ రెడ్డి సంయుక్త కార్యదర్శిగా డి. నవీన్ కుమార్, సీహెచ్. గంగాధర్, కే. సింధుజ ,కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం. నాగేశ్వరరావు, కోశాధికారిగా బి హనుమంతులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

' డ్రయినేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి'



నవతెలంగాణ- బడంగ్‌పేట్

డ్రైనేజీ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ 3, 4వ డివిజన్లలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఆయన వెంట మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బోయపల్లి గోవర్దన్ రెడ్డి, బోయపల్లి వెంకట్ రెడ్డి, సంరెడ్డి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వామివారికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-సంతోష్ నగర్

ఓల్డ్ మలక్ పేట్‌లోని శ్రీ రామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో చాదర్ ఘాట్ సీఐ ప్రకాష్ రెడ్డి, ఎస్సై భరత్, సిబ్బంది భక్తులతో కలిసి పోచమ్మ దేవాలయం ప్రతినిధి కోమిరెల్లి రాజశేఖర్ రెడ్డి, మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మెన్ చౌకి రవికుమార్ రామాలయ చైర్మెన్ డి అమర్నాథ్ గౌడ్, హనుమాన్ టెంపుల్ చైర్మెన్ బాబు సుదర్శన్ లు, పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సీఐ, ఎస్ఐలను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీపురు రాజారావు గౌడ్, రామకష్ణ, బుర్ర సత్యనారాయణ, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ జెమ్స్ అండ్ జ్యువెలరీ అకాడమీ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

200 ఏండ్ల కుటుంబ వారసత్వం నుంచి పరిశ్రమలో 30 ఏండ్లకుపైగా అనుభవంతో ఉన్న మిస్టర్ అనూప్ అగర్వాల్ రాయల్ జువెలర్స్‌గా హైదరాబాద్‌లో అడుగుపెట్టారు. సోమవారం బంజారాహిల్స్ ఓనర్స్ ప్రైడ్ భవనంలో గ్లోబల్ జెమ్స్ అండ్ జ్యువెలరీ అకాడమీ వ్యవస్థాపకులు అనూప్ అగర్వాల్, సోనాల్ అగర్వాల్ జీజీజేఏ ప్రారంభోత్సవంతో ఆభరణాల పరిశ్రమలో కొత్త శకానికి నాంది పలికారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జీజీజేఏ సంప్రదాయం, ఆధునికత సామరస్య సమ్మేళనం గురించి గొప్పగా వివరించారు. ఆభరణాల రూపకల్పన, హస్తకళల రంగాల్లో అత్యున్నత స్థాయి విద్య, నైపుణ్యాభివద్ధిని అందించడానికి కట్టుబడి ఉన్న ఒక విశిష్ట సంస్థ అని వారు అభినందించారు.

'24 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

రంగారెడ్డి కలెక్టరేట్ ఉద్యోగులకు 24 శాతం హెచ్ ఆర్ ఏ ఇవ్వాలి అని టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావును సోమవారం రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లకిడికాపూల్‌లో ఉండే రంగారెడ్డి కలెక్టరేట్ కార్యా2

యం కొంగర కలన్‌కు మారడం వలన ఉద్యోగులకు 24 శాతం అమలుచేయడం లేదన్నారు. కొంగర కలన్ ప్రాంతం ఆదిభట్ల జీహెచ్ఎం సీ పరిధిలో ఉన్నందున 24 శాతం అమలు చేయాలని, ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏం. సత్యనారాయణ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, బుచ్చిరెడ్డి, మాధవ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జైపూర్ కాలనీలో శోభాయాత్ర



నవతెలంగాణ-నాగోల్

జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీ రాములవారి శోభాయాత్ర కాలనీ శివాలయం వద్ద నుంచి ప్రారంభించారు. పుర వీధుల్లో భజనలతో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని ఊరేగింపుగా వెళ్లారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్యామల యాదగిరి, వైస్ ప్రెసిడెంట్ పగిడిమర్రి శంకర్, జనరల్ సెక్రెటరీ రాహుల్ పోతాని, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివకుమార్ యాదవ్, జాయింట్ సెక్రెటరీ కస్తూరి అశోక్, కోయల్ కార్ యాదిలాల్ కాలనీ ట్రెజరర్ నల్ల నాగరాజు, నాగోల్ డివిజన్ వార్డ్ మెంబర్ గుమ్మడి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అందరికీ అందుబాటులో కార్పొరేట్ వైద్యం'



నవతెలంగాణ - చైతన్యపురి

కార్పొరేట్ వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలనే సంకల్పంతోనే సత్యం హోమియోపతిని స్థాపించడం జరిగిందని సత్యం హోమియోపతి చైర్మెన్ గుజ్జ సత్యం అన్నారు. సోమవారం కొత్తపేట డాక్టర్స్ కాలనీలోని శ్రీ లక్ష్మి వైట్ హౌస్ ప్రాంగణంలో ఆస్పత్రి మూడో బ్రాంచ్‌ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం గుజ్జ సత్యం మాట్లాడుతూ కార్పొరేట్ హోమియోపతి అందరికీ అందుబాటులో అనే లక్ష్యంతో 5 సంవత్సరాల క్రితం మొదటి బ్రాంచి ప్రారంభించామని గుర్తు చేశారు. నూతన బ్రాంచి ప్రారంభోత్సవం సందర్భంగా ఒక నెల పాటు అందరికి ఉచిత డాక్టర్ కన్సల్టేషన్, ఒక నెల ఉచిత మందుల సౌకర్యం కలిగిస్తున్నామని చెప్పారు. ఈ సౌకర్యాన్ని వీలైనంత ఎక్కువ మంది ఉపయోగించుకోగలరని ఆశిస్తున్నామని అన్నారు. ఈ సౌకర్యాన్ని పొందటానికి 9121218585 , 7337476161 నెంబర్‌కు సంప్రదించగలరన్నారు. కరోనా వ్యాధి ఉధతంగా వ్యాపిస్తున్న సమయంలో కూడా ఉచిత ఇమ్యూనిటి బూస్టర్ మందులను కొన్ని వేల మందికి అందజేసినట్టు తెలిపారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



• ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-తుర్కయంజాల్

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ తొర్రూర్ గ్రామం 16, 17వ వార్డుల్లోని రాఘవేంద్ర, శ్రీనగర్ టౌన్షిప్, వడ్డెర బస్తీ, రేణుక రెసిడెన్సీ, ఎస్ బి ఐ కాలనీలలో దాదాపు రూ.2 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు సోమవారం చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ పురపాలిక పరిధిలో అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధన్ రాజ్ గౌడ్, కౌన్సిలర్లు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్, నక్క శివలింగం గౌడ్, కాకుమాను సునీల్, నాయకులు మల్ రెడ్డి యాది రెడ్డి, సామ భీమ్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, మేతరి దర్శన్, డీఈ సత్యనారాయణ, ఏఈ మల్లికార్జున్, అధికారులు ప్రవీణ్ కుమార్, హరీష్ పాల్గొన్నారు.



అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా పెద్ద అంబర్పేట్ సత్యం టెక్నో స్కూల్‌లో పూజలు చేస్తున్న స్కూల్ డైరెక్టర్ జి. అరవింద్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు

నవతెలంగాణ-సిటీబ్యూరో



నవతెలంగాణ- నాగోల్

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త దంపతులు సోమవారం ఉదయం నాగోల్‌లోని వారి నివాసంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముని ఆలయ మందిర ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉప్పల స్వప్న, ఉప్పల సాయి కిరణ్, ఉప్పల సాయితేజ పాల్గొన్నారు.

గోకుల్ ఎంక్లేవ్ ఫేస్ 2లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ - హస్తినాపురం

డివిజన్ పరిధిలోని గోకుల్ ఎంక్లేవ్ ఫేస్ 2లో హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక్ సోమవారం పర్యటించారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారి నిధుల నుండి మంజూరైన రూ. 8 లక్షల 75 వేల నిధులతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి, త్వరగా పూర్తి చేయాలని హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో గోకుల్ ఎంక్లేవ్ ఫేస్ 2 సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాయితి జగన్మోహన్ రెడ్డి, అశోక్ రావు, శంకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.



రామ భక్తుడు పి. కిషన్ తన కుమారుడు శత్విక్, భక్తులతో కలిసి శ్రీరాముల స్వామివారి చిత్రపటాలకు పూలు మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ-సంతోష్ నగర్

నాగోల్ డివిజన్‌లో ఆయా ఆలయాలను ప్రజలు సందర్శించి శ్రీ రామచంద్ర స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయోధ్య ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం స్వాములవారి ఊరేగింపు కార్యక్రమంలో మహిళలు ,యువతీ, యువకులు ఆటపాటలతో పాల్గొన్నారు. ఊరేగింపులో భాగంగా



భక్తులు బాణాసంచాలను కాల్చి తమ సంతోషాలను వ్యక్తం చేశారు.

నాగోల్‌కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేంద్రనాథ్ యాదవులతో పాటు పలువురు పాల్గొని సీతారామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నవతెలంగాణ -నాగోల్



అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ సందర్భంగా చైతన్యపురిలోని శివాజీ విగ్రహం దగ్గర సాయి నగర్ కాలనీ వాసి రామచంద్రారెడ్డి, కాచం ఫౌండేషన్ చైర్మెన్ కాచం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నవతెలంగాణ- చైతన్యపురి

నవతెలంగాణ
8
మేడ్చల్-ఉప్పల్
మంగళవారం | జనవరి 23, 2024 | www.navatelangana.com

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డిని సన్మానించిన కార్పొరేటర్ బన్నాల



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సన్మానించారు. సోమవారం ఉప్పల్ సర్కిల్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవానికి వారు హాజరైయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ నాయకులతో కలిసి పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, పిటల్ నరేష్, చేర్యాల శ్రీనివాస్, బింగి శ్రీనివాస్, బాలు శ్యామ్ తదితరులున్నారు.

దీపాదాస్ మున్షీని కలిసిన వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-బోడుప్పల్

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా నూతనంగా నియమితులైన ఏఐసీసీ జనరల్ సెక్రటరీ దీపాదాస్ మున్షీని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ సోమవారం గాంధీ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, కాంగ్రెస్ అమలు చేయనున్న ఆరు గ్యారంటీల పథకం అమలు తీరు తెన్నులను చర్చించినట్లు ఆయన తెలిపారు. అనంతరం పూలబొకే అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఫిబ్రవరి 28 నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు

- 1 నుంచి 15వ తేదీ వరకు ప్రాక్టికల్స్
- అవసరమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలి
- మొత్తం 1,31,460 విద్యార్థులు హాజరు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల వసతులు సమకూర్చి విద్యార్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని, ఈ విషయంలో ఇప్పటి నుంచే పరీక్ష కేంద్రాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అన్నారు. ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు జరగనున్న పరీక్షల నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై జిల్లా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో కలెక్టరేట్‌లో తన చాంబర్‌లో ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు థియరీ, ఎథిక్స్, ఎన్విరాన్మెంటల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్టు చెప్పారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 15వ తేదీ వరకు రెండు సెషన్లలో మూడు స్పెల్స్‌లో జరుగుతాయని, ఇందుకు జిల్లా వ్యాప్తంగా జనరల్, ప్రాక్టికల్స్, ఒకేషనల్ కోర్సులకు పరీక్షలు ఉంటాయని వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగంలో 64,788 మంది, ఒకేషనల్ కోర్సులో 1,1,72 మందితో కలిసి మొత్తం 65,965 మంది పరీక్షలు రాస్తారని, ద్వితీయ సంవత్సరంలో జనరల్‌లో 64,183 మంది, ఒకేషనల్ కోర్సులో 1,312 మందితో కలిపి మొత్తం 65,495 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో జనరల్ విభాగానికి మొత్తం 1,28,971 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో మొత్తం 2,489 మంది మొత్తంగా 1,31,460 విద్యార్థులు విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్టు తెలిపారు. ఈ ఇంటర్మీడియట్ పరీక్షలకుగాను జిల్లా వ్యాప్తంగా 140 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని, ఇందులో 4 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కాగా.. మరో 136 ప్రయివేటు అన్ ఎయిడెడ్ జూనియర్ కాలేజీలను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి, వివిధశాఖ అధికారులు, పాల్గొన్నారు.

మేడిపల్లి సీఐ గోవింద్‌రెడ్డిని కలిసిన కార్పొరేటర్లు



నవతెలంగాణ-బోడుప్పల్

మేడిపల్లి సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.గోవింద్ రెడ్డిని బోడుప్పల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించారు. సీఐని కలిసిన వారిలో కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మారెడ్డి, కొత్త చందర్ గౌడ్, కుంభం కిరణ్ కుమార్‌రెడ్డి, భూక్య సుమన్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు రంగ బ్రహ్మన్నగౌడ్ ఉన్నారు.

నేడు గౌడవెల్లికి మంత్రి శ్రీధర్ బాబు రాక



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని గౌడవెల్లిలో నేడు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారని ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గువ్వ రవి ముదిరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు గ్రామానికి విచ్చేసి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తార ని పేర్కొన్నారు. కాబట్టి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రజాప్రతినిధులు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా కమిటీలో పని చేసేందుకు స్వచ్ఛంద సంస్థలకు ఆహ్వానం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో భ్రూణ హత్యలు నియంత్రణ చట్టం కోసం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి కమిటీలో జిల్లాలోని గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షా కేంద్రాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సూచనలు, సలహాలు ఇవ్వడానికి, జిల్లా కమిటీలో పని చేయడానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల సభ్యులను చేర్చుకోవడానికి ఆసక్తి గల సంస్థల సభ్యుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల స్వచ్ఛంద సంస్థలు ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు సాయంత్రం 5 గంటల వరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని డెమో సెక్షన్‌లో తమ స్వచ్ఛంద సంస్థ రిజిస్ట్రేషన్, పూర్తి ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరింత సమాచారం కోసం డిప్యూటీ డెమో వి.అంజయ్య 9490138813ను సంప్రదించాలని సూచించారు.



అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా నాగారం సెరినిటీ పాఠశాల విద్యార్థులు రాముడు, సీత, లక్ష్మణ్, భరత, ఆంజనేయ స్వామి ఇతర దేవతామూర్తుల వేషధారణలో ముస్తాబు అయ్యారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల వసంత, టీచర్లు ఉన్నారు. -నవతెలంగాణ-కీసర



అయోధ్య బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలో నిర్వహించిన శ్రీరాములవారి పూజా కార్యక్రమంలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాసరెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, పి. అంజయ్య, దూసరి నవీన్ గౌడ్, పూస రమేష్, సాయికుమార్, శేఖర్ గౌడ్, సుబ్బారెడ్డి, ఆర్కే రెడ్డిలు పాల్గొన్నారు. -నవతెలంగాణ, కాప్రా



బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠోత్సవాన్ని పురస్కరించుకుని మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కేఎల్ రెడ్డి నగర్ కాలనీలోని ఆంజనేయస్వామి కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పూజ చేశారు. ఆయన వెంట కాలనీ సభ్యులు మహేందర్ రెడ్డి, ఈశ్వర్, యాకూబ్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, శ్రీనివాస్, మెండ రఘు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ, కాప్రా

జమ్మిగడ్డ జై కిసాను కాలనీ సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాని మేడ్చల్ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు పత్తి కుమార్ హాజరై ప్రత్యేక పూజులు చేశారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ అధ్యక్షులు మాధవరెడ్డి, దేవిరెడ్డి జనార్ధన్ రెడ్డి, నారాయణరెడ్డి, రవి, రామలింగం, కిరణ్, నర్సింహ ఉన్నారు. -నవతెలంగాణ,కాప్రా

మల్లు రవికి శుభాకాంక్షలు తెలిపిన..

సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా నియామితులైన టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవికి పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట పోచారం మున్సిపాలిటీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజు, ఎస్సీసెల్ అధ్యక్షులు, పొలగోని సహదేవ్ గౌడ్, పోచారం మున్సిపాలిటీ సెకండ్ వార్డు అధ్యక్షులు మొహాద్ యుసఫ్, నాయకులు ఆంజనేయు, మెట్టు గణేష్ యాదవ్, మహేష్, రవి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

'ఎస్‌జీఐఎస్'లో అక్షింతలు పంపిణీ





నవతెలంగాణ-సిటీబ్యూరో

శ్రీ రామ జన్మభూమి నుంచి ఆహ్వానం స్వీకరించిన శ్రీ స్వామినారాయణ గురుకుల ఉపాధ్యక్షుడు, పూజయ దేవప్రసాద్‌దాస్‌జీ స్వామీజీ, సభ్యులు, సుఖవల్లభదాస్‌జీ స్వాజీ ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని జోడిస్తూ, ఎస్‌జీఐఎస్ (స్వామినారాయణ గురుకుల ఇంటర్నేషనల్ స్కూల్) సికింద్రాబాద్ బ్రాంచ్ 1500 మంది విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు అక్షింతలను పంచి పెట్టారు. పూజ్య హరివందన్ స్వామీజీ నిర్వహించిన హృదయపూర్వక హారతితో ఈ సంజ్ఞ జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అంకిత భావంతో పనిచేసే సిబ్బంది, స్కూల్ డైరెక్టర్ రామచంద్ర ఉత్సాహంగా పాల్గొన్నారు. సమూహమంతా దైవిక శక్తిలో లీనమై, ఐక్యత, భక్తి భావాన్ని పెంపొందించింది. ఈ ఆధ్యాత్మిక సమ్మేళనం సాంస్కృతిక, ధార్మిక తత్వాలను మాత్రమే కాకుండా శ్రీ స్వామినారాయణ గురుకులం సమర్థించిన విలువలకు కూడా ఉదాహరణగా నిలిచింది.

జేఈఏ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఇంజినీర్స్ అసోసియేషన్ (జేఈఏ) నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం సోమవా రం జరిగింది. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎండీ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై డైరీ, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈడీ డా.ఎం. సత్యనారాయణ, డైరెక్టర్ ఆపరేషన్స్ - అజ్మీరా కృష్ణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్స్ డైరెక్టర్-2, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, జేఈఏ అధ్యక్షుడు రాజశఖర్, జనరల్ సెక్రటరీ హరిశంకర్, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



మేడ్చల్ పట్టణంలో సీతారామ లక్ష్మణుల ఊరేగింపులో పాల్గొన్న రామన్న గారి శ్రీనివాస్ గౌడ్. -నవతెలంగాణ, మేడ్చల్



మేడ్చల్ పట్టణంలో రామన్నగారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సీతారామ, లక్ష్మణుల విగ్రహాల ఊరేగింపుతో టపాసులు కాల్చి శోభయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మణికంఠ గౌడ్,పట్టణ యువత పాల్గొన్నారు.అదే విధంగా సాయంత్రం పెద్ద ఎత్తున గ్రామాల్లో శ్రీరామ నామ స్మరణ చేస్తూ డీజే పాటలతో శోభయాత్రలను ఘనంగా నిర్వహించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఎదురుకాకుండా మేడ్చల్ సీఐ నర్సింహ రెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నవతెలంగాణ, మేడ్చల్



పూడూరు గ్రామంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న యువకులు. నవతెలంగాణ, మేడ్చల్



మేడ్చల్ మండలం గౌడవెల్లి గ్రామంలో సంక్షిప్త రామాయణ హోమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ పద్మ జగన్ రెడ్డి దంపతులు, బీజేపీ మండల అధ్యక్షుడు నరేందర్ రెడ్డి దంపతులు. నవతెలంగాణ,మేడ్చల్

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో

గిడుగు వెంకట రామ్మూర్తి వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో తెలుగు భాషను వ్యవహారిక భాషలోకి తీసుకురావడం కోసం కృషి చేసిన గిడుగు వెంకట రామ్మూర్తి వర్ధంతిని, ఇటలీ సిద్ధాంతకర్త ఆంటోనియా గ్రాంసీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటానికి రిటైర్డ్ తెలుగు ఉపాధ్యాయులు లక్ష్మయ్య, ఆంటోనియా గ్రాంసీ చిత్రపటానికి ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కోమటి రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మయ్య మాట్లాడుతూ.. గిడుగు రామ్మూర్తి గ్రాంథిక భాషలో ఉన్న తెలుగును ప్రజలకు అందరికీ అర్థమయ్యే రీతిలో వ్యవహారిక భాషలో ఉండాలని అనేక రచనలు చేశారని తెలిపారు. నాడు అనేక మంది పండితులు గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని అవహేళన చేశారని పేర్కొన్నారు. అయినా ఒంటరిగా పోరాడి తెలుగును వ్యవహారిక భాషతో పాటు పరిపాలన భాషగా కూడా తీసుకురావడానికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు శ్రీమన్నారాయణ మాట్లాడుతూ.. గ్రాంసీ ఇటలీలో జన్మించి ఫాసిజానికి వ్యతిరేకంగా ముస్సోలిని ఎదుర్కొన్నారని తెలిపారు. దీంతో ఫాసిస్ట్ నేత ముస్సోలిని గ్రాంసిని జీవిత కాలం జైల్లో నిర్బంధించాడని వెల్లడించారు. నిరంకుశమైన ఫాసిస్టుల విధానాలకు వ్యతిరేఖంగా పోరాటం చేశారని వివరించారు. ప్రజలను మభ్యపెట్టే విధానాలకు ప్రత్యామ్నాయంగా ప్రత్యామ్నాయ సంస్కృతిని రూపొందించి పనిచేయాలని తెలిపారు. తద్వారా సమాజంలో మార్పు వస్తుందని చెప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోమటి రవి, జయరాజు, ప్రసాద్ బాబు, శివరామకృష్ణ ప్రసంగించారు. అనంతరం సభికులందరూ వారి చిత్రపటాలకు పూలను వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమానికి స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెంకటరమణ, శోభ, గౌసియా, సంతోష్ కుమార్, శ్రీనివాస్, ఉన్నికృష్ణ, ఎస్. శ్రీనివాస్, బసవ పున్నయ్య, ఆర్.ఎస్.ఆర్.ప్రసాద్, జయరాజ్, కోమటి రవి, ప్రసాద్ బాబు, లక్ష్మయ్య, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెస్లీ హై స్కూల్‌లో మరమ్మతులు చేపట్టిన ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్టు చైర్మెన్



నవతెలంగాణ-కాప్రా

నాచారం డివిజన్‌లోని గవర్నమెంట్ వెస్లీ హైస్కూల్లో దాచేపల్లి ధనలక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ శరత్ బాబు రూ.6 లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మతు పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డిలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్‌లోని మౌలిక వసతులను పరిశీలించారు. పనులను చేసిన శరత్ బాబును అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ముత్యంరెడ్డి, మల్లేష్‌యాదవ్, నాచారం కార్యకర్తలు, పాల్గొన్నారు.

శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామిని దర్శించుకున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

సిద్దిపేట జిల్లాలో కొలువైన శ్రీకొమురవెల్లి మల్లన్న స్వామిని తట్టి వారాల ఉత్సవాలల్లో భాగంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి ఆలయ కమిటీ చైర్మెన్ లక్ష్మారెడ్డి స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ కొండపోచమ్మ, రేణుక ఎల్లమ్మకు బోనాలు సమర్పించి మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మల్లన్న దేవస్థానం ఛైర్మెన్ లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు, తదితరులున్నారు.

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో

చెకుముకి సైన్స్ సంబురాలు

నవతెలంగాణ-కాప్రా

జనవిజ్ఞాన వేదిక కాప్రా మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలు మండల పరిధిలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారు. ఈ చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను కుషాయిగూడ గవర్నమెంట్ హై స్కూల్ ప్రధానో ఉపాధ్యాయులు బాబిరెడ్డి, ఉపాధ్యాయులు రంగారెడ్డి, రాజశేఖర్, జానీ బేగం, రజిత ప్రారంభించారు.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక కప్రా మండల అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ ప్రభాకర్, శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ సంబురాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్‌లో దేశం గర్వించేలా సైంటిస్టులుగా తయారైయేందుకు ఈ టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించామని తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో కాప్రా మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు సహకరిస్తూ చెకుముకి సైన్స్ సంబురాలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ పాఠశాల స్థాయిలో కాప్రా మండల పరిధిలో 55 పాఠశాలల్లో 10 వేల మంది విద్యార్థులతో నిర్వహించామని చెప్పారు. పాఠశాల స్థాయిలో 8, 9, 10వ తరగతిలలో ప్రథమ స్థానంలో నిలిచిన ముగ్గురు విద్యార్థులను ఈ నెల 27న ఈసీఐఎల్ క్రాస్ రోడ్‌లోని శ్రీ మేధావి జూనియర్ కాలేజీలో నిర్వహించబోయే మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబురాల్లో పాల్గొనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు సోమయాచారి, దుర్గాచారి, జెనీ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి సంక్షేమ సంఘాలు పనిచేయాలి

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తమ కాలనీల అభివృద్ధికై, సంక్షేమ సంఘాలు పనిచేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 131- కుత్బుల్లాపూర్ డివిజన్ వాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడుగా నియమితులైన రాజేంద్రప్రసాద్, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు మోసపోతున్నారు

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మండలం గాజులరామరం సర్వే నెంబర్ 12,329,342,326,307లలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల కబ్జాదారులు వేలాదిమంది దగ్గర లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు. పదుల ఎకరాల ప్రభుత్వ భూమిని తమ స్వంత ఆస్తీ అయ్యినట్లు అమ్మి ప్రజలను మోసం చేస్తున్నారని, ప్రజలు మోసపోతున్నారని తెలిపారు. దీని పై పత్రికల్లో వచ్చినప్పటికీ చర్యలు తీసుకోవట్లేదని ఇంకెంత మంది మోసపోవలని నేడు మల్కాజిగిరి రెవెన్యూ డివిజన్ అధికారి శ్యామ్ ప్రకాష్ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు ప్రవీణ్, సభ్యుడు ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

అందరి సహకారంతో విజయం సాధ్యమైంది



- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మీ అందరి సహాయ సహకారాలతోనే ఇంతటి ఘన విజయం సాధ్యమైందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకనంద్ అన్నారు. నను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఎమ్మెల్యే చేపట్టిన కృతజ్ఞత యాత్ర 10వ రోజులో భాగంగా సోమవారం131 డివిజన్ దత్తాత్రేయ నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కృతజ్ఞత యాత్రతో ప్రజలకు ధన్యవాదాలు తెలిపేందుకు విచ్చేసిన ఎమ్మెల్యేకు కాలనీ మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అయోధ్య రాముడు చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అనంతరం స్థానిక శ్రీ పోచమ్మ చిత్తారమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభ్యర్థిగా తనను ప్రకటించిన నాటి నుంచి తన వెంటే ఉండి తనకు ఇంతటి అఖండ విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. మీరు అందించిన ఇంతటి ఘన విజయంతో రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేపడతామన్నారు. **దత్తాత్రేయ నగర్ కాలనీవాసులు :** అధ్యక్షులు స్వామి వడ్ల, వెంకట చారి, రాజు, అశోక్, హుస్సేన్, యాదగిరి యాదవ్, విశాల్, గోవర్ధన్, శ్రీనివాస్, బాలస్వామి, నరహరి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కేయం.గౌరీష్, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు నార్లకంటి బాలయ్య, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ 131 డివిజన్ పద్మానగర్ ఫేస్ -2 రింగ్ రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన క్రిస్టియన్ గ్రేవ్ యార్డు ప్రారంభోత్సవ కార్యక్రమం చింతల్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగా, జమునా, తేహజీబ్‌కు నిదర్శనమన్నారు. హైదరాబాద్ నగరంలో సర్వమతసారం కోసం అభివృద్ధి చేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీయేనని, గత ప్రభుత్వ హయంలోనే ఈ గ్రేవ్ యార్డ్‌ను నిర్మించామన్నారు. మీ అందరి సహాయ సహకారాలతో హ్యాట్రిక్ విజయాన్ని సాధించానని రానున్న రోజుల్లో కూడా గ్రేవ్ యార్డ్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేఎం.గౌరీష్, కార్పొరేటర్ రావుల శేషగిరి, మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ యువజన అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, చింతల్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు సజ్జు పాపన్న, తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లిలో సిండిక్ కన్సల్టింగ్ ఇంజనీర్స్ అండ్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ నూతన కార్యాలయమును ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన మెషనరీల ద్వారా పంచభూతాలలోని భూమి, నీరు కలుషితం కాకుండా తిరిగి వినియోగించుకునే విధంగా శుద్ధికరణ చేయడం చాలా గొప్ప విషయమ న్నామరు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ ఆగం రాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవికాంత్, కంపెనీ ప్రతినిధులు శరత్ చంద్ర మారోజు, రమ్యశ్రీ మారోజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అన్యాయం జరిగితే సహించబోం



- బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమ శక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియాలో "కెమిక్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో సర్వేశ్వరరావు అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవాడు. కొన్ని అనివార్య కారణాల వల్ల కంపెనీ మానేయడం జరిగింది. సర్వేశ్వర్ రావు అనే కార్మికుడికి రావలసిన గత సంవత్సరం నవంబర్ నెల పని చేసిన వేత్తనం ఇవ్వక పోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగాడు. అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన వారి ద్వారా శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావాల్సిన నవంబర్ నెల జీతం రూ.16500లు ఇప్పించారు. కార్మికుడు మాట్లాడుతూ తనకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్‌కి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివా స్ చారి, మనోజ్ కుమార్, అనిల్ కుమార్, సుదర్శన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు పేదలకు వరం

- కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఉచిత వైద్య శిబిరాలు పేద ప్రజలకు వరమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలను హనుమంత్ రెడ్డి అన్నారు. సోమవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి గిరినగర్‌లో డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ సల్మాన్ అహ్మద్, వారి మిత్రబృందం ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఆసుపత్రి (సూరారం) మల్లారెడ్డి సేవా ట్రస్ట్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆయన పాటు, స్థానిక కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్, యువనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కెపి.విశాల్ గౌడ్‌లు హాజరై ప్రారంభించారు. అనుభవజ్ఞులైన వైద్యులు సాధారణ పరీక్షలు, దంత పరీక్షలు సుమారు 300 మందికి చేశారు. అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల నివాసిత ప్రాంతంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు తెలిపారు. తమకు అన్ని విధాలుగా సలహాలు, సూచనలు, తోపాటు ప్రోత్సహిస్తూ సహకరిస్తున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ పాషా బాయ్‌కి, యూత్ కాంగ్రెస్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు నసీరుద్దీన్, అశోక్, మహేష్, పర్వేజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తైలం శ్రీనివాస్ ముదిరాజ్, గౌస్, మేకల ఎల్లయ్య, షర్ఫుద్దీన్, ఉస్మాన్, స్థానిక నాయకులు టి.మల్లేష్ ముదిరాజ్, సాయి, శ్రీనివాస్ గుప్తా, హసిం తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలి

- వెంటనే పరిష్కరించేలా కృషి చేయాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్
- జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో 77 దరఖాస్తులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులు, ఆర్జీలను పరిష్కరించడానికి ప్రధాన్యతనివ్వాలని, ఈ విషయంలోఅధికారులు వారికి వారి శాఖలకు సంబంధించిన ఆర్జీలను వెంటనే పరిష్కరించి వారి సమస్యలు అక్కడికక్కడే తీర్చాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియతో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ఆర్జీలు, దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారవుతాయని ఎంతో దూరం నుంచి వ్యయ ప్రయాసాల కోర్చి వస్తుంటారని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజావాణికి వచ్చిన ఆర్జీలు, దరఖాస్తులు, ఫిర్యాదులను అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల వద్ద నుంచి 77 ఫిర్యాదులు వచ్చినట్టు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుంచి వచ్చే ప్రతి ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వాటిని ఎక్కడా పెండింగ్‌లో ఉంచకుండా వెనువెంటనే పరిష్కరించాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ, నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

గాగిల్లాపూర్ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ 11 కె.వి విద్యుత్ ఫీడర్‌ల మరమ్మత్తుల కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చైతన్య కాలనీ, పేస్ టు, సుందర ఆశ్రమం, తాండ, వీర్కో, ట్రాన్స్‌కాన్, రామ్‌కీ, చైతన్య కాలనీ, చర్చి గాగిల్లాపూర్, గాగిల్లాపూర్ ఎక్స్ రోడ్, 214 కొంత ప్రాంతం, గ్రీన్ వుడ్ విల్లాస్, గాగిల్లాపూర్ విలేజ్, గాగిల్లాపూర్ మెయిన్ రోడ్, డ్రీమ్ వన్ విల్లాస్, తండా వన్, తండా టు, వీర్కో, రామ్‌కీ ప్రాంగణం, స్పిడర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని డిపి పల్లి విద్యుత్ శాఖ ఏఈ.సురేందర్ రెడ్డి తెలిపారు.

దుండిగల్: బౌరంపేట్ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్, కెవిఆర్ 11 కె.వి ఫీడర్‌ల మరమ్మత్తుల విద్యుత్ వైర్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రణీత్ బ్లూమ్స్, సుకృతి హెూమ్స్, డీజే హెూమ్స్, ల్యాండ్‌మార్క్ 2, అకాశ్యా డెవలపర్స్, బౌరంపేట్ గ్రామం ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని బౌరంపేట్ విద్యుత్ శాఖ ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే 'ప్రజావాణి '



- డీసీ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే 'ప్రజావాణి' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అల్వాల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం డీసీ అధ్యక్షతన అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. ఐదు రూపాయల భోజనం స్కీం ప్రవేశపెట్టాలని జేఏసీ నాయకులు సురేందర్ రెడ్డి కోరారు. దీనికి స్పందించిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై సత్వర చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ సాంబయ్య, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులకు నిధులను మంజూరు చేయాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గానికి సంబంధించి గతంలో శంకుస్థాపన చేసిన పనులను త్వరితగతిని పూర్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆయన చీఫ్ సిటీ ప్లానర్ రాజేంద్రప్రసాద్ నాయక్, జీహెచ్ఎంసీ కమిషనర్, మేయర్లకు అలాగే పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాలను అందించారు. ఇందులో ప్రధానంగా ఐడియల్ చెరువు నాలాను, కూకట్‌పల్లి బస్ డిపో వరకు విస్తరణ చేపట్టి, రిటర్నింగ్ వాల్ నిర్మించాలని ఇక్కడ అనేక బస్తీలు. కాలనీల తో పాటు స్వాన్ లేక్ అపార్ట్‌మెంట్ వాసులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే వర్షాకాలం దృష్ట్యా త్వరితగతిన పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే ముళ్ళకత్వ చెరువు నుంచి కాముని చెరువు, మైసమ్మ చెరువు వరకు నాలాలను విస్తరించి, రిటర్నింగ్ వాల్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఫతేనగర్ డివిజన్ ప్రభాకర్ రెడ్డి నగర్ నుంచి ఫతేనగర్ వరకు గల మురుగునీటి నాలా విస్తరణ పనులు చేపట్టా లన్నారు. అలాగే పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.

నేడు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం

నవతెలంగాణ-సిటీబ్యూరో



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్టు జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన ఉదయం 10.30 గంటలకు ఈ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో పాటు జిల్లా స్థాయి అధికారులు హాజరు కానున్నట్టు తెలిపారు. జిల్లాలోని జెడ్పీటీసీలు, అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

శ్రీరామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం వేడుకలు..



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ట ఘట్టం మహెూత్సవ వేడుకలు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో పలు దేవాలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి లాస్ట్ బస్టాప్‌లో మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి ప్రకాష్ గుప్తా,లక్ష్మి దంపతులు,స్థానిక ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణోత్సవం కమనీయంగా జరిగింది. ఈ ఉత్సవ వేడుకలకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్‌లు హాజరై సీతారాములవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళల కోలాటాలు, యువకుల డీజే పాటలతో కేరింతలు చేస్తూ సందడి చేశారు. అనంతరం (అక్షయ ఫార్మసీ, శ్రీజి డిస్ట్రిబ్యూటర్ అధినేత) ప్రముఖ సంఘ సేవకులు బాదం శంకర్ గుప్తా నేతృత్వంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ జగన్ ప్రారంభించారు. డివిజన్ పరిధి వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీ రామవిగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలకు ఆయన హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు సిహెచ్.భాస్కర్ రెడ్డి, రేపన్ గిరిబాబు, వై.హరినాథ్ తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగూరి ప్రవీణ్ గుప్తా, కూరపాటి శ్రీరామరాజు, బొగ్గుల సురేష్,పాండాల శ్రీనివాస్ గౌడ్, ద్రోణాచారి, బింగి శ్రీనివాస్ గౌడ్,వీరేశప్ప, పోలేపల్లి శేషారెడ్డి, సరస్వతి నరేందర్ రాజు, పి.సాయిబాబా, జగన్మోహన్, నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్, మేడ్చల్ జిల్లా జర్నలిస్టుల సంఘ అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్, ట్రాస్మా కుత్బుల్లాపూర్ అధ్యక్షురాలు అల్వాల వనజ అశోక్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం సాయంత్రం జగద్గిరిగుట్ట పురవీధుల్లో నిర్వాహకులు సీతారాముల వారి శోభాయాత్ర ఊరేగింపును కనులపండువగా నిర్వహించారు.

మల్టీపుల్ స్క్లీరోసిస్ జబ్బుకు నిమ్స్‌లో ప్రత్యేక వైద్యం

- డైరెక్టర్ నగరి భీరప్ప

నవతెలంగాణ-సిటీబ్యూరో



మల్టీపుల్ స్క్లీరోసిస్ జబ్బుతో బాధపడే రోగులకు పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్టు ఆస్పత్రి డైరెక్టర్ నగరి భీరప్ప చెప్పారు. ఆదివారం ఆస్పత్రి ఆడిటోరియంలో న్యూరాలజీ విభాగం ఆధ్వర్యంలో మల్టీపుల్ స్క్లీరోసిస్ అప్‌డేట్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అప్పుడప్పుడు కాళ్లు, చేతులు తిమ్మిర్లు రావడం మధుమేహులకు చిరపరిచితమే.. కానీ మధుమేహం లేకపోయినా తిమ్మిర్లు, మంటలు, నీరసం, నిస్సత్తువ ఉంటే మాత్రం ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి లక్షణాలుంటే మల్టీపుల్ స్క్లీరోసిస్‌కి సంకేతమని తెలిపారు. నరాలపై మైలిన్ పొర దెబ్బతినడంతో ఈ సమస్య ఉత్పన్నమవుతుందని వివరించారు. మన శరీరంలోని నాడీ వ్యవస్థలో అద్భుతమైన సమాచార వ్యవస్థ ఉంటుందన్నారు. రక్తప్రసరణ వ్యవస్థ శరీరమంతటికి ఆక్సిజన్, పోషకాలను అందిస్తుందని పేర్కొన్నారు. శరీరంలోని వ్యర్థాలు, మలినాలు, కార్బన్ డై యాక్సైడ్‌ను బయటకు పంపిస్తుందని, నాడీ వ్యవస్థ కండరాలు, అవయవాల నుంచి నాడుల ద్వారా సమాచారాన్ని సేకరిస్తూ మెదడుతో ఆజ్ఞలను పంపుతుందన్నారు. నరాలతో మెదడుకు నిత్యం సమాచారం వెళ్తుంటుందనీ, ఈ నరాల చుట్టూ మైలిన్ పొర కప్పి ఉంటుందని, ఈ పొర దెబ్బతినటాన్నే మల్టీపుల్ స్క్లీరోసిస్ అంటారని వివరించారు. ఇలాంటి సమస్యలతో బాధపడే రోగులకు నిమ్స్ ఆస్పత్రిలో ఉన్న ఆధునిక యంత్రాల సాయంతో న్యూరాలజీ విభాగం వైద్యులు వ్యాధిని నయం చేసేందుకు ప్రత్యేక కషి చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యూరాలజీ విభాగాధిపతి అఫ్సన్ జబీన్, ప్రొఫెసర్ సూర్యప్రభ, అసోసియేట్ ప్రొఫెసర్ శిరీష, వైద్యులు సుల్తానా షేక్, మహేష్, కిమ్స్ ఆస్పత్రి వైద్యులు మోహన్, సీతాలక్ష్మీ, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

శ్రీరాముడికి పూజలు

నవతెలంగాణ- కూకట్‌పల్లి

కోట్లాది మంది హిందువుల నమ్మకానికి ప్రతీక అయోధ్య రామ మందిరంలో శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. పూజలు చేశారు.



ఆరేకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు. నవతెలంగాణ- కూకట్‌పల్లి



బాలరాముని ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదాన వితరణ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్... నవతెలంగాణ-బాలానగర్



అలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను శ్రీనివాసరెడ్డి. నవతెలంగాణ-దుండిగల్



అలయాల్లో ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



నవతెలంగాణ-బేగంపేట్

అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా సోమవారం మారుతీ వీధిలోని సంజన ప్లేస్కూల్లో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహిం చినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ చిన్నారులకు, రాముడు, లక్ష్మణుడు, సీత, హనుమంతుడి వేష ధారణలు బాగా ఆకట్టుకున్నాయని, వారు ప్రదర్శించిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్ర మాలు, నాటికలు చూపరులను ఆకట్టుకున్నాయన్నారు. అలాగే సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శిస్తూ రామయణంలోని వివిధ ఘట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విజయ్ కుమార్, ప్రిన్సిపాల్ శారదలతో పాటు అతి థులుగా ప్రొఫెసర్ ఎంఆర్‌వెంకట్రావ్, రామోహన్‌రావు, శ్యామల ప్రకాషరావు, హాజరయ్యారు.

'వేదభూమిలో' పాట ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

సమాజంలో సామజిక ఆర్థిక రాజకీయ లింగ అసమానతలపై నా శిష్యుడు శ్రీశైలం న్యాయవాదిగా ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయలపై రాసిన వేద భూమిలో అనే పాటలో భారత్ సోషల్ మీడియా ఫేమ్ బర్రె లక్క అలియాస్ శిరీష నటించడం యావత్ మహిళాలోకానికి స్ఫూర్తి అని ఉస్మానియా, తెలంగాణ విశ్వవిద్యాలయాల మాజీ డీన్ ఫ్యాకల్టీ అఫ్ లా ప్రొ.గాలివినోద్‌కుమార్ అన్నారు. సోమవారం ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా వేదభూమిలో అనే పాటను ఆవిష్కరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్కర్నూల్ నుండి బర్రెలక్క ను వరంగల్ నుండి నన్ను ఇండిపెండెంట్ అభ్యర్థులుగా గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు.

ప్రజలకు అందుబాటులో ఉండేందుకు కృషి

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి
- హబ్సిగూడలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం



నవతెలంగాణ-ఓయూ

ఉప్పల్ నియోజకవర్గంలోని ఐదు డివిజన్ల ప్రజలకు నిత్యం అందుబాటులోకి ఉండటానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించినట్లు ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డిలు తెలిపారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ ఉప్పల్ రామాంతపూర్, హబ్సిగుడా, ఉప్పల్, చిలుకానగర్, నాచారం పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు, అవసరమైన కార్యక్రమాలు రూపొందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీ లు నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామ ంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు, చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, నాచారం కార్పొ రేటర్ శాంతి సాయి జేన్ శేకర్, శ్రీనివాస్‌రెడ్డి, కాలేరు నవీన్, సంజ య్‌జైన్, డివిజన్ ప్రెసిడెంట్స్, ముఖ్యనాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేక కేంద్రాలు

- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- సర్టిఫికెట్ల జారీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని శిశుసంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు అవసరమైన కుల, జనన, ఆధార్, సదరం, ఆర్ఫన్ సర్టిఫికెట్లు త్వరగా జారీ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈ కేంద్రాలు ఈనెల 27వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం యూసఫ్‌గూడలోని శిశువిహార్‌లో సర్టిఫికెట్లు జారీ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాలామంది పిల్లలకు ఇప్పటివరకు జనన, కుల, ఇతర సర్టిఫికెట్లు లేవని, సర్టిఫికెట్ల జారీ కోసం సంబంధిత శాఖల అధికారులతో ఈ కేంద్రాలలో టీంలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సర్టిఫికెట్లు చాలా విలువైనవని, మనందరం దృష్టి కేంద్రీకరించి త్వరగా జారీ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సర్టిఫికెట్లు జారీ కోసం ఎనిమిది కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి ప్రత్యేక అధికారులను నియమించినట్టు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ స్వయంగా సర్టిఫికెట్లు జారీని పర్యవేక్షించి త్వరగా జారీ చేయడానికి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, సికింద్రాబాద్ ఆర్డీవో రవికుమార్, జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి ఆశన్న సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా జూబ్లీహిల్స్ కార్పొరేటర్ జూబ్లీహిల్స్‌లోని సాయిబాబా ఆలయంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ఖైరతాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి నియోజకవర్గంలోని వివిధ ఆలయా లను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అన్న దాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓయూలో క్రీడలు ప్రారంభించిన వీసీ



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు ఉన్నతికి కృషి చేస్తానని ఓయూ వీసీ ప్రొ.రవీందర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోడంలో క్రీడలు ఎంతగానో దోహ దపడతాయని, గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం ఓయూలో గ్రౌండ్ మూడు భోదనేతర ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడలను వీసీ ప్రొ.రవీందర్ ప్రారం భించారు. నాయకుడు బియ్యాన్ని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఓయూలో పనిచేస్తున్న ఉద్యోగులకు క్రీడా పోటీలను నిర్వహించారు. మహిళ, పురుష ఉద్యోగులకు వేరుగా వేరుగా క్రికెట్, షటిల్, క్యారమ్స్, టెన్నికాయిట్, వాలీబాల్ పోటీలు ఓయూలో సైన్సు, టెక్నాలజీ కాలేజ్ లాలో నిర్వహించారు. ఈ క్రీడోత్సవల్లో రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీ నారాయణ, డీన్ ప్రొ.మల్లేశంలు, ప్రొఫెసర్స్ సత్య నారాయణ, రాజేష్ కుమార్, శ్రీరాములు, వీర య్య పాల్గొన్నారు. సుమారు 18 క్రికెట్ టీమ్స్, 20 షెటిల్ టీమ్స్, 100కు పైగా క్యారం పోటీలలో ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు రవి, నాగరాజ రావు, విజయ్ కుమార్, శివ శంకర్, అక్బర్ బేగ్‌తో పాటు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎఫ్ఆర్డీ ఇంటెన్షిప్‌కు అనూహ్య స్పందన

- పరిశోధనకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తాం
- డైరెక్టర్ ప్రొ.సందీప్త బూర్గుల



నవతెలంగాణ-ఓయూ

ఓయూ సీఎఫ్ఆర్డీలో రీసెర్చ్ టెక్నిక్స్‌పై సోమవారం సంస్థ కార్యాలయంలో యూనివ ర్సిటీ లోని సెంట్రల్ ఫెసిలిటీస్ ఫర్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సోమవారం రీసెర్చ్ టెక్నిక్స్‌పై మూ డవ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. సైన్స్‌లో ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్ కోసం విద్యా ర్థులకు అత్యాధునిక పద్ధతుల్లో శిక్షణ ఇవ్వడా నికి ఈ కార్యక్రమం వారం రోజుల పాటు నిర్వ హించిను న్నట్లు ప్రోగ్రామ్ కన్వీనర్, డైరెక్టర్, సిఎఫ్ఆర్డీ ప్రొఫెసర్ సందీప్త బూర్గుల అన్నారు. గత 14 సంవత్సరాల నుండి ఉస్మానియా విశ్వవిద్యాలయం, పరిసర ప్రాంతాలలో పరిశోధకులకు సాంకేతిక సహాయాన్ని అందించడంలో, సిఎఫ్ ఆర్డీ సహకారాన్ని కృషిని తోడ్పాటును ఆమె వివరించారు. నామమాత్రపు ఛార్జీలతో సైన్స్‌సరిహద్దు ప్రాంతాలలో ఉన్నత స్థాయి పరిశోధనలు చేయాలనుకునే ఎవరికైనా భవనంలో సౌకర్యాలుఅందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.పలువురు పీహెచ్డీ, విద్యార్థులు కార్యక్రమం లో పాల్గొన్నారు. లైఫ్‌సైన్సెస్ కెమిస్ట్రీ విద్యార్థులకు ఇటు వంటి ఇంటర్న్‌షిప్‌లు చాలా ఉపయోగకరంగా ఉన్నాయ ని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థుల ఉపాధిని మెరుగు పరుస్తాయని, వారిని పరిశ్రమకు సిద్ధం చేస్తాయన్నారు.

స్వచ్ఛమైన నీటితో సంపూర్ణ ఆరోగ్యం



-ప్రముఖ వైద్యులు సీఎల్ వెంకట్రావు

నవతెలంగాణ-బంజారా హిల్స్

స్వచ్ఛమైన నీటితోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రముఖ వైద్య నిపుణులు సీఎల్ వెం కట్రావు అన్నారు. సోమాజిగూడలోని సోమవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అనంతరం నగరానికి చెందిన రవి ప్రకాశ్‌తో కలిసి ఆల్కవిస్ పేరుతో ఉన్న వాటర్ బాటల్‌నును మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు ఎదు ర్కొంటున్న అనారోగ్య సమస్యలను అత్యధిక శాతం నీటి కారణంగానే ఏర్పడుతున్నాయని , ఎముకలలో పటుత్వం తగ్గిపోవడం, జీర్ణ సమస్యలు, మహిళలలో సంతానలేని సమస్యలు వంటి ఎన్నో రకాల అనారోగ్యాలకు నీరే కారణం అవుతున్నాయన్నారు. ఆర్ఓ వాటర్ మరింత ప్రమా దకరమన్నారు. గతంలో పెద్ద ప్రమాదాలు అయితే తప్ప ఎముకలు విరిగేవి కావని ప్రస్తుతం చిన్నపాటి ప్రమాదాలకే ఎముకలు గుల్ల అవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అన్ని పోషకాలతో కూడిన ఆల్కవిస్ వాటర్‌ను సేవించడం ద్వారా ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు.

ఆహార భద్రత కోసం అందరూ కలిసి...

- ఆహార భద్రత.. అవగాహన.. అంశాల్లో రెస్టారెంట్ నిర్వాహకులకు శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇం డియా (ఎన్ఆర్ఎఐ) హైదరాబాద్ చాప్టర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఆహార భద్రతా విభాగం, ఎఫ్ఎస్ఎఎఐకి చెందిన ఫోస్టాక్ (ఎఫ్ఒఎస్‌టీఏసీ)లతో కలిసి ఆహార భద్రత శిక్షణ, అవగాహన అంశాల్లో రెస్టారెంట్ నిర్వాహకు లకు బేగంపేటలోని ఐహెచ్ఎం శ్రీశక్తిలో అవగా హన-శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చింది. దశల వారీగా జరుగనున్న ఈ శిక్షణా కార్యక్ర మా లకు సం బంధించిన మొదటి సెషన్‌లో శానిటరీ అండ్ హైజీ నిక్ పద్ధతులపై 100 మంది ఫుడ్ హ్యాండ్లర్‌ల శిక్షణ అందించారు. శిక్షణలో నగరానికి చెందిన 40కి పైగా బ్రాండ్ల సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా జీహెచ్ ఎంసీ (ఆరోగ్య) విభాగ అధికారి బాలాజీ రాజు మాట్లా డుతూ ఎఫ్ఎస్ఎస్ఎఐకు చెందిన ఫోస్టాక్ శిక్షణా కార్యక్ర మం అమలు చేయడంలో, రెస్టారెంట్ పరిశ్రమకు చెందిన ఆహార నిర్వహణదారులకు శిక్షణ ఇవ్వడం ద్వారా గ్రేటర్ పరిధిలో ఆహార భద్రతను మెరుగుపరచడానికి ఎన్ఆర్ ఎఐ హైదరాబాద్‌తో కలిసి పని చేస్తామని చెప్పారు. ఎన్ ఆర్ఎఐ హైదరాబాద్ చాప్టర్ ప్రెసిడెంట్ సంపత్ తు మ్మల మీడియాతో మాట్లాడుతూ స్థానికంగా ఆహార భద్ర త ప్రమాణాలు పెంపొందించే దష్ట్యా హైదరాబాద్ చాప్టర్ సభ్యులకు ఈ శిక్షణా తరగతులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. అదే సమయంలో ఎన్ఆర్ఏఐ హైదరాబాద్ చాప్టర్‌కు చెందిన రెస్టారెంట్ యజమానులు తమ సిబ్బందికి ఈ శిక్షణను తీసుకోవడం తప్పనిసరన్నారు. జీహెచ్ఎంసీ ఆరోగ్య విభాగ ప్రతినిధులు, ఫోస్టాక్ (ఎఫ్ఒఎస్‌టిఏసి) ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారి సుదర్శన్‌రెడ్డి కూడా హాజరైన అవగాహన కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసుకున్న పలువురు ఫుడ్ హ్యాండ్లర్‌లకు ఫోస్టాక్ ధృవీక రణ సర్టిఫికెట్స్‌ను అందజేశారు.

కమిటీల పేరుతో కాలయాపన



- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ సెమినార్ హాల్లో సంపంగి అఖిల్ అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణకై ఎమ్మార్పీఎస్ -ఎంఎస్ఎఫ్ మాదిగ విద్యార్థుల సదస్సును నిర్వహించారు. ఈ సమా వేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంద రోజులలో వర్గీకరణ చేస్తామని మాట తప్పిన బీజేపీ ప్రభుత్వం కొత్తగా కమిటీల పేరుతో కాలయాపన చేస్తుందన్నారు. 29 సంవత్సరాల క్రింద ఏర్పడిన ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మాదిగ విద్యార్థుల పాత్ర కీలకమైనదని ఎం ఎస్ ఎఫ్‌కు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని మేడి పాపయ్య మాదిగ అన్నారు.ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గెలవన్న, సీని యర్ నాయకులు మేడి రమణ, టీఎస్‌పీజేఏసీ జాక్ రాష్ట్ర అధ్యక్షులు వలి గొండ నరసింహ ఎస్ఎస్ఈ రాష్ట్ర అధ్యక్షుడు శాగంటి రాజేష్ ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు ఈరెంటి విజయ్ సంగమేష్ వీరేష్ వెంకట్ కొండల్ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ యాత్రపై దాడి సరికాదు



- మద్దతుగా నిరసన ప్రదర్శన

నవతెలంగాణ-ఓయూ

రాహుల్ గాంధీ యాత్రపై దాడి చేయడం హాస్యాస్పదంగా టీపీసీసీ అధికార ప్రతినిధి చనగని దయాకర్ అన్నారు.రాముని పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం ఓట్ల కోసం రాముని పేరుతో రాజకీయం చేస్తున్నారని, రాహుల్ గాంధీకి ప్రజాఆదరణ చూసి ఓర్వలేఖ బీజేపీ దాడి చేసి ఉండొచ్చని, కాంగ్రెస్‌తోనే దేశ ప్రజలకు భద్రత అని చనగాని దయాకర్ అన్నారు. సోమ వారం ఓయూ మెయిన్ లైబ్రరీ ఎదుట రాహుల్ గాంధీకి మద్దతుగా విద్యా ర్థులతో నిరసన తెలియ జేశారు. భావ స్వేచ్ఛను, ప్రజాస్వామిక హక్కును కాలరాస్తున్నారని, మోదీ వచ్చాక దేశం అధోగతి పాలయ్యిందన్నారు. ఎన్ని కుట్రలు చేసిన రాముని పేరుతో అయోధ్య పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం మెదలు పెట్టిందన్నారు. కార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు మెడ శ్రీనివాస్ ఉదయ్‌కుమార్,సుమన్‌గౌడ్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

ఓయూలో 20 మిటర్ల జాతీయ జెండా పోల్

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ఎదుట 20 మిటర్స్ జాతీయ జెండా పోల్ , రైసింగ్ జాతీయ జెండాను ఏర్పాటు చేశారు. ఈ జాతీయ జెండాను 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఓయూ వీసీ ప్రొ.రవీందర్ ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. యంవిఎస్ఆర్ ఇం జనీరింగ్ కళాశాల, మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల, మాతృశ్రీ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి ఆర్థిక సాయం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పలు డివిజన్లలో పూజలు, అన్నదానాలు







నవతెలంగాణ-బేగంపేట

ప్రపంచ చరిత్రలోనే గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమం భారత్‌లో జరుగుతోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కోసం 150 కోట్ల మంది ప్రజలు కులాలు, ప్రాంతాలకు అతీతంగా ఎదురుచూస్తున్నారని, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగ స్వామ్యం అవుతారన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మరి శశిధర్‌రెడ్డి, రామ్ గోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ పాల్గొన్నారన్నారు.

అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ ప్రాంతాలలో మాజీమంత్రి, సనత్‌నగర్, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాలలో పాల్గొన్నారుజ అమీర్‌పేట డివిజన్‌లో హనుమాన్ ఆలయంలో పూజలు, అదే విధంగా అమీర్‌పేట డివిజన్‌లోని కుమ్మరి బస్తీలో తహసిల్దార్ కార్యాలయం వద్ద గల హనుమాన్ దేవాలయానికి నూతనంగా నిర్మి ంచిన షెడ్డును ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారం భించారు. అదే విధంగా సనత్‌నగర్ డివిజన్‌లోని సుభాష్ నగర్, తులసినగర్, ఉదయ్‌నగర్‌లలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ పండితులు ఆశీర్వ చనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. నిర్వహకులు శాలువాలతో సత్కరించారు. రాంగోపాల్ పేట డివిజన్‌లోని చంద్రలోక్ కాంప్లెక్స్, మహంకాళి ఆలయం వద్ద క్లాత్ మర్చంట్స్ అసోసి యేషన్, పాన్ బజార్ లో స్టీల్ మర్చంట్స్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో, ఓల్డ్ బోయిగూడలలో నిర్వహించిన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బేగంపేట డివిజన్‌లోని ఎస్పీరోడ్‌లో గల హనుమాన్ టెంపుల్‌లో, మోండా మార్కెట్ డివిజన్‌లోని బండ మెట్‌లో ఆలయంలో పూజలు, రేజిమెంటల్ బజార్‌లో రామభక్త హనుమాన్లకు పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంకండి



- రూ.10 కోట్లతో చేపట్టబోయే పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- హబ్సిగూడా డివిజన్ నాయకులతో పరమేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

మల్కాజ్‌గిరి పార్లమెంట్ గడ్డపై మరోసారి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఉప్పల్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా హబ్సిగూడా డివిజన్ హెూటల్ సుప్రభాతలో సమావేశంలో పరమేశ్వర్‌రెడ్డి నేతృత్వంలో మల్కా జ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా యన మాట్లాడుతూ మల్కాజ్‌గిరి గడ్డ కాంగ్రెస్ అడ్డాఅని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ గడ్డ మీద కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డిని పార్లమెంట్‌కు పంపించిన గడ్డ ఇదేనని ఆయన అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి నాయ కులకు, కార్యకర్తలకు సూచించారు. ఇందుకు అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీనియర్ నాయకులు, మాజీ కౌన్సలర్ కంది ఆగిరెడ్డి, హబ్సిగూడా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి సుధాకర్‌రెడ్డి, హబ్సిగూడా డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య, డివిజన్ అధ్యక్షులు గన్నవరం విజయ్ కుమార్,జనరల్-సెక్రటరీ ధర్మేందర్ నాయక్(ధర్మా) జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి ,మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి, కార్యకర్తలు, నేతలు పాల్గొన్నారు.

వాడవాడలా శ్రీరామ ప్రాణప్రతిష్ట కార్యక్రమాలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

అయోధ్యలో శ్రీరామ ప్రాణప్రతిష్ఠ ఉత్సవ సందర్భంగా డివి జన్ పరిధిలోని జి.నారాయణమ్మ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఉదయం కాలేజీ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థినులు అయోధ్య రామాలయంలో జరుగుతున్న కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం తిలకిస్తూ, ఓంకార నాదంతో పాటు హనుమాన్ చాలీసాను గానం చేసారు. ఈ సం దర్భంగా కళాశాల వైస్ చైర్మెన్ శ్రీవిద్యారెడ్డి శ్రీరామ ప్రాణప్రతిష్ఠాన గూరించి మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.రమేష్‌రెడ్డి, బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఓయూలో ప్రత్యేక ప్రసారం



నవతెలంగాణ-ఓయూ

అయోధ్యలో జరిగిన శ్రీరాములవారి ప్రాణ ప్రతిష్ఠ శుభ సందర్భంగా సోమవారం ఉస్మా నియా యూని వర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ప్రత్యక్ష ప్రసారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ఉస్మానియా యూనివర్సిటీ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



అయోధ్య రామ్ మందిర్ రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నేపథ్యంలో లాలాపెటలోని శ్రీ సీతారామాంజనేయ భజన సమాజంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రా రెడ్డి పాల్గొన్నారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించారు.ప్రత్యేక పూజలు చేశారు.



నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-సిటీబ్యూరో
నవతెలంగాణ తెలుగు సమగ్ర దినపత్రిక నూతన క్యాలెండర్, డైరీని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఆవిష్కరించారు. నవతెలంగాణ తెలుగు సమగ్ర దినపత్రిక దినదినాభివృద్ధి సాధించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు.

శ్రీ రాముడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - ధూల్ పేట్
అయోధ్యలో శ్రీ రామ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా పాతనగర మిత్ర యువజన సంఘం అధ్వర్యంలో శ్రీ రాముడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, సంయుక్త కార్యదర్శి బి. కోటేష్, ప్రతినిదులు బి.కార్తిక్ చారి, బి.వెంకటేష్, శ్యామ్, ప్రసాద్, రాఘవేందర్, రిషి తదితరులు పాల్గొన్నారు.



బాపుఘాట్ వద్ద ఏర్పాట్లు చేయాలి

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- అధికారులతో సమన్వయ సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో
జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని జనవరి 30న లంగర్ హౌస్ లోని బాపు ఘాట్ కు గవర్నర్, ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖులు వచ్చేసి మహాత్మునికి నివాళులర్పిస్తారని ఇందుకు అవసరమైన ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్లో గాంధీ వర్ధంతి ఏర్పాట్లపై పర్యాటక ,రెవిన్యూ, జీహెచ్ఎంసీ, పోలీస్, వాటర్ , ఆర్ అండ్ బీ, హార్టికల్చర్ ,విద్య, సమాచార, ఫైర్,వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారితో కలిసి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం కంటే ఈసారి మరింత మెరుగైన ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. బాపు సమాధి వద్ద పుష్పాలంకరణకు ఏర్పాటు చేయాలని, ఇరువైపుల దీపాలను అమర్చాలని సూచించారు. బాపు ఘాట్ ప్రాంతంలో భారీ కేడింగు ఏర్పాటు చేయాలని, తాగునీటిని అందుబాటులో ఉంచాలని, నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను, పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, జీహెచ్ఎంసీ పారిశుధ్య పనుల ఏర్పాట్లు చేయాలని, బాపుఘాట్ ప్రాంతంలో మెడికల్ టీం, అంబులెన్స్ తో సహా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిని ఆదేశించారు. సమాచార శాఖ సర్వమత ప్రార్థనలు, భక్తి గీతాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరారు. గాంధీ వర్ధంతిని అమరవీరుల స్మారక దినంగా పరిగణిస్తారు కావున 11.00 గంటలకు రెండు నిమిషాల పాటు నిశ్శబ్దం వహించి శ్రద్ధాంజలి ఘటించాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్డీఓ సూర్యప్రకాష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అధికారులందరూ పూర్తి సమాచారంతో రావాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో
జిల్లా అధికారులు అందరూ వారి శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో 24న రవాణా, వెనుకబడిన తరగతుల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహిస్తున్న సమీక్ష సమావేశానికి హాజరుకావాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ తమ శాఖలకు సంబంధించిన సమాచారంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సమాధానం చెప్పాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఏ స్థాయిలో ఉన్నాయో వాటి వివరాలు తెలిపాలని కోరారు. పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నవాటిని, ఎంత శాతం మేరకు పనులు పూర్తయిన విషయాన్ని, ఆర్థిక పరమైన సమస్యలుంటే తెలపాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వెంకటాచారి, ఆర్డీవో సూర్యప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

- హైదరాబాద్ జిల్లా రెవిన్యూ అధికారి వెంకటచారి



నవతెలంగాణ-సిటీబ్యూరో
ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా రెవిన్యూ అధికారి వెంకటచారి అన్నారు. సోమ వారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్ఓ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలని అన్నారు. వివిధ మండలాల తహసీల్దారులతో మాట్లాడుతూ వారి పరిధిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్ర మంలో అర్జీలు 27 రాగా అందులో గృహ నిర్మాణ శాఖకు 15, ఇతర శాఖలకు సంబంధించినవి 12 వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్డీఓసూర్య ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు .



చాదర్‌ఘాట్ సీతారామాలయంలో సోమవారం సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో సీతారామాలయ ట్రస్ట్ చైర్మెన్ కృష్ణ, వైస్ చైర్మెన్ సంతోష్, ట్రెజరర్ మహేష్ కుమార్, మాజీ చైర్మెన్ లు ముత్యాల గోవిందరాజు, రిటైర్డ్ ప్రొఫెసర్ బాగయ్య, పయ్యావుల కిషన్, పయ్యావుల రాజేందర్, సాయిబాబా, ప్రతాప్, ఎం ప్రేమ్ కుమార్, శివకుమార్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వీసీఈటీలో స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో
విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (వీసీఈటీ) స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభమైంది. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఈఎస్‌సీఐ) నోడల్ సెంటర్ లో భాగంగా ప్రారంభమైన ఈ కేంద్రంలో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) -మిషన్ లెర్నింగ్ ఇంజినీర్ లెవల్ 5 ఉద్యోగాల కల్పనలో పోషించే పాత్రపై శ్రద్ధ చూపనున్నారు. కేంద్ర స్కిల్ డెవలప్ మెంట్ శాఖ ప్రైమ్ మినిస్టర్ కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) నాలుగో దశలో భాగంగా ఈ ప్రతిష్టాత్మక భావన అందుబాటులోకి వచ్చింది. ప్రారంభ కార్యక్రమంలో ఈఎస్ సీఐ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు, వీసీఇటీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమేశ్, సీఎస్ఈ విభాగం హెడ్ రమ్యశ్రీ పాల్గొన్నారు. ఎఫ్ డీపీ సెల్ హెడ్ ఇంజినీర్ సాయి కిశోర్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రాం పాఠ్య ప్రణాళికను వివరించారు.

నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు

- హెచ్ఎం రాములు

నవతెలంగాణ-బడంగ్‌పేట్
నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని పహాడి షరీఫ్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.పి.రాములు అన్నారు. సోమవారం జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న పహాడి షరీఫ్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా హెచ్.ఎం.మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా వారి విధులను నిర్వహించారని, తమ అనుభవాలను తెలియజేస్తూ వారు భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా



స్థిరపడాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉన్నతమైనదన్నారు. విద్యార్థులు కృషి పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.చదువుతో పాటు ఆట,పాటలు,క్రీడా రంగాల్లో రాణించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేరీ సమాధానం అజ్రా,వాణి ,సునీత, రూప,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పీఆర్‌టీయూ టీఎస్ డైరీని ఆవిష్కరించిన డీఈవో

నవతెలంగాణ-సిటీబ్యూరో
పీఆర్‌టీయూ టీఎస్ నూతన డైరీని హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు బి.మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.తిరుపతి రెడ్డి, శ్రీనివాసన్, అశోక్, ధర్మేందర్, వెంకట్ రెడ్డి, అంజయ్య, రమేష్, సురేష్, శ్రీనివాస్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు. మార్చిలో జరిగిన పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్ డబ్బులు ఇప్పటివరకు ఉపాధ్యాయులకు అందలేదని ఈ సందర్భంగా పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షులు బి.మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి టి.తిరుపతి రెడ్డి డీఈవో దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ఇతర పెండింగ్ సమస్యలు కూడా ఆమెతో చర్చించారు.



అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా అడిక్ మెట్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే ముఠా గోపాల్ , బండారు విజయలక్ష్మి, యువ నేత జయసింహ
నవతెలంగాణ-ముషీరాబాద్



గోల్నాక డివిజన్ పరిధిలోని సిక్స్ నెంబర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంతోష్, కాశీ నరేష్, వంజరి టింకు తదితరులు.
నవతెలంగాణ-అంబర్‌పేట

సమాజంలో విలువల పరిరక్షణకు కవులు, కళాకారులు అవసరం

- పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



నవతెలంగాణ-కల్చరల్
సమాజంలో విలువల పరిరక్షణకు కవులు కళాకారులు అవసరం ఉందని పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న సందర్భంలో సాహిత్య కళల పట్ల ఆసక్తి తగ్గుతోందని కానీ వీటిని కాపాడుకోవాల్సి ఉందని చెప్పారు. రవీంద్రభారతి ప్రధాన వేదిక పై ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి సుశీల నారాయణ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో విఖ్యాత కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి సతీమణి సుశీల పేరిట ఏర్పాటు చేసిన సాహితీ పురస్కారం ప్రముఖ రచయిత్రి ఇంద్రగంటి జానకీ బాల కు ప్రదానోత్సవ సభ సంగీత భరితంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జూపల్లి కృష్ణారావు ప్రశంసా పత్రం జ్ఞాపిక బహూకరించగా, లక్ష రూపాయలు చెక్కును అవార్డ్‌గా సినారె కుమార్తె యమున బహూకరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సమాజంలో మార్పు కోసం రచనలు చేసిన మహిళలు గృహిణి పాత్ర పోషిస్తూ సామాజిక బాధ్యతగా రచనా వ్యాసంగాన్ని చేపట్టారని, వీరిలో జానకీ బాల వంటి వారు ఉన్నారని అభినందించారు. సాహితీ వేత్తలు కృషిని గుర్తించి ఎంకరేజ్ చేయటం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధ్యక్షత వహించిన శాంతా బయోటెక్ అధినేత డాక్టర్ వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రగతి ప్రతిభతో ముడి పడి ఉందని ప్రతిభను గుర్తిస్తే నే ప్రగతి అన్నారు. జానకీ బాల రచించిన రాగ రంజితం సంగీత సాహిత్య భరితం అని ప్రశంసించారు. స్వాగతం పలికిన సంస్థ అధినేత డాక్టర్ ఎం.కే. రాము గత 40 ఏండ్ల పాటు సుశీల నారాయణ రెడ్డి పురస్కారం అందిస్తున్నామని నారాయణ రెడ్డి లో సగభాగం సుశీల కావున రచయిత్రుల కు బహుకరిస్తున్నామని తెలిపారు. వేదిక పై గతం లో అవార్డ్ అందుకొన్న వోల్గా పల్కంపల్లి శాంతా దేవి, పొత్తూరి విజయలక్ష్మి, డాక్టర్ తెన్నేటి సుధ, గంటి భానుమతి, కుప్పిలి పద్మ తదితరులు పాల్గొన్నారు తెలంగాణ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివా రెడ్డి కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య సినారెతో తమ అనుబంధాన్ని వివరించారు. అశాలత వ్యాఖ్యానం సముచితంగా ఉంది. కార్యక్రమం తొలుత రామాచారి శిష్య బృందం పాటలు ఇందిర బృందం చేసిన సినారె పై నృత్యం ఆకట్టుకున్నాయి

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
12
హైదరాబాద్
మంగళవారం జనవరి 23, 2024 www.navatelangana.com

ఆలోచనలు రేకెత్తించే యుగ ధర్మాలు పరిణామాలు

ఆచార్య కొలకలూరి ఇనాక్



నవతెలంగాణ-కల్చరల్

సుందరవల్లి శ్రీదేవి రచించిన యుగ ధర్మాలు పరిణామాలు సంపుటిలో వర్గం కులం స్త్రీ నాడు నేడులను సరిపోలుస్తూ రచన చేశారని శ్రీ వేంకటేశ్వర విశ్వ ద్యాలయం విశ్రాంత ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. ఈ సంపుటి ఆలోచనలు రేకెత్తించే విధంగా ఉందని వివరించారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సుబ్బారావు కళా వేదిక పై కళా నిలయం సాంస్కృతిక సంస్థ నిర్వహణ లో శ్రీదేవి రచించిన యుగ ధర్మాలు పరిణామాలు సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆచార్య కొలకలూరి ఇనాక్ సంపుటిని అవిష్కరించి మాట్లాడారు. శ్రీదేవి రచయిత్రి మాత్రమే కాక గాయని కూడా కావటం వల్ల ఆమె గీతాలు తానే గానం చేసే అవకాశం ఉందని అభినందించారు. మహిళా గళంలో పాటలు ఆలపించిన డాక్టర్ దీక్షితులు సుబ్రహ్మణ్యంను అతిథులు సత్కరించారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులుగా నియమితులైన నరేందర్‌రెడ్డిని ఆయన నివాసంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డిలు మర్యాద పూర్వకంగా కలసి పూల మాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-బడంగ్ పేట్

జలమండలి ఎండీ ఎస్టీపీల ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి నిర్మిస్తున్న పలు ఎస్టీపీలను ఎండీ సుదర్శన్ రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నల్ల చెరువు దగ్గర నిర్మిస్తున్న ఎస్టీపీ పని తీరును పరిశీలించారు. మురుగు నీటి శుద్ధి కేంద్రం పనితీరు, నిర్వహణ పద్ధతుల్ని ఈడీ సత్యనారాయణ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు ఎండీకి వివరించారు. ఈ ఎస్టీపీ ఇటీవలే ట్రయల్ పూర్తి చేసుకోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పెద్ద చెరువు ఎస్టీపీని పరిశీలించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న ఎస్టీపీతో పాటు ఇప్పటికే ఉన్న మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని సైతం ఆయన పరిశీలించారు. ఔట్ లెట్ వద్ద చెరువులో కలుస్తున్న శుద్ధి చేసిన నీటి నాణ్యతను పరీక్షించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సీజీఎం సుజాత, ఎస్టీపీ జీఎం, ఇతర అధికారులతో పాటు నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



డాక్టర్ శశికళారెడ్డికి ఘనంగా వీడ్కోలు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

స్వచ్ఛంద పదవి విరమణ తీసుకున్న ఉస్మానియా మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డికి కళాశాల విద్యార్థులు, ఆచార్యులు, ఉద్యోగులు ఘనంగా వీడ్కోలు పలికారు. సోమవారం కోఠి ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆవరణలో కళాశాల విద్యార్థులు డాక్టర్‌లు మురళీకృష్ణ, మహేష్, సాయికిరణ్, దినేష్‌లు కార్యక్రమం ఏర్పాటు ఈ కార్యక్రమంలో పదవి విరమణ పొందుతున్న ప్రిన్సిపాల్ శశికళ రెడ్డిని గుర్రపు బగ్గిపై ఊరేగించి పూల వర్షం కురిపిస్తూ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాగేందర్ మాట్లాడుతూ.. ప్రిన్సిపాల్ శశికళ రెడ్డి గత ఆరేళ్ల కాలంలో కళాశాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఐదేళ్ల కాలంలో కళాశాలకు యేసు గుర్తింపు కూడా రావడంలో ఆమె కృషి అభినందనీయమన్నారు. కళాశాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు, విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లేలా ప్రోత్సహించారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ రెడ్డి మాట్లాడుతూ.. తాను ఇదే కళాశాలలో 32 ఏళ్లుగా పనిచేస్తున్నానని అంతకుముందు ఆరు సంవత్సరాలు ఇదే కళాశాలలో విద్యను అభ్యసించాలన్నారు. ఇదే కళాశాలలో చదువుకొని కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేయడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. భగవంతుడు ఇచ్చిన ఆశీర్వాదంతోనే తాను ఇలా పనిచేయగలిగానని కళాశాల అభివృద్ధి చేయడంలో సహకరించిన సహాధ్యాపక బృందం ఉద్యోగులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకముందు కూడా కళాశాల అభివృద్ధికి తాను అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా డిఎం ఈ డాక్టర్ త్రివేణి ఆమెను సన్మానించారు. పలువురు వైద్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టకీయుద్దీన్, డాక్టర్ కిరణ్మాయి, డాక్టర్ జయ, డాక్టర్ పద్మావతి, డాక్టర్ సుమలత, డాక్టర్ అనిత, డాక్టర్ జానకి, డాక్టర్ భవాని, డాక్టర్ శ్రీవాణి డాక్టర్ పద్మిని, డాక్టర్ శాంత డాక్టర్ అభిజిత్, ఏడి అశోక్ కుమార్, ఏవో శైలజ, భవాని ఎంపిహెచ్ఓ వేణుగోపాల్ గౌడ్, మెడికల్ కళాశాల విద్యార్థులు డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ మహేష్, డాక్టర్ దినేష్, డాక్టర్ సాయి కిరణ్ పెద్ద ఎత్తున మెడికల్ విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.



అయోధ్యలో రామమందిరంతో హిందువుల కల సాకారమైంది

- బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా.ఎన్ గౌతమ్ రావు

నవతెలంగాణ-అంబర్‌పేట:

అయోధ్యలో రామమందిరం నిర్మాణంతో హిందువుల కల నెరవేరిందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. అయోధ్యలో రామాలయం ప్రారంభం చేసిన సందర్భంగా బాగ్ అంబర్ పేటలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భార్య కావ్య కిషన్ రెడ్డితో కలిసి గౌతమ్ రావు పాల్గొని మాట్లాడారు. దాదాపు 500 సంవత్సరాల నుండి రామమందిరం కోసం ఎదురుచూడగా చివరికి సాకారం అయిందని గౌతమ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, రాంరెడ్డి, బాగ్ అంబర్ పేటకు చెందిన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కోటి ప్రత్యాంగీర మహాయాగంలో నవగ్రహాల కల్యాణం, హెూమం

నవతెలంగాణ-ముషీరాబాద్

కోటి ప్రత్యాంగీర మహాయాగం రెండవ రోజులో భాగంగా నవగ్రహాల కల్యాణం, హెూమం వేద పండితులు ఘనంగా నిర్వహించారు. నవగ్రహాల కళ్యాణం జరిపించడం వల్ల అన్ని రకాల అరిష్టాలు తొలిగిపోతాయని శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహా స్వామి తెలిపారు. అయోధ్యలో శ్రీరామమందిరంలో రామబాలుడి ప్రాణప్రతిష్ఠ జరపడం ఎంతో సంతోషం కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు శ్రీరామజపం ఆలపించాలని సూచించారు. కోటి ప్రత్యాంగీర మహాయాగం వల్ల లోకకల్యాణం జరుగుతుందన్నారు. శ్రీ సిద్ధేశ్వరనంద భారతి మహాస్వామి 88వ అవతరణ ఉత్సవాన్ని పురస్కరించుకొని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వర పీఠం ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కోటి ప్రత్యాంగీర మహాయాగం రెండవ రోజులో భాగంగా నవగ్రహాల కల్యాణంతోపాటు హెూమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధేశ్వరానంద భారతీ మహాస్వామి పాల్గొని భక్తులకు అనుగ్రహణం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రమణానంద భారతి స్వామి, వీరం కో ఆర్డినేటర్ ముర్రిపాలెం శ్రీనివాస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచర్ల శశిభూషణ్ తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీరప్రసాద వితరణ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ అంబర్‌పేట

రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని పాముల బస్తీలో రూ. 28 లక్షల వ్యయంతో నూతనంగా వేయనున్న సీసీ రోడ్డు పనులకు కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి తో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శంకుస్థాపన చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేసి నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధించిన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మావతి డీపీ రెడ్డి , జీహెచ్ఎంసీ డీఈ ప్రవీణ్ కుమార్, ఎలక్ట్రికల్ డీఈ వెం కటరమణ రెడ్డి నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, పోలే నిరంజన్, కని వేట నర్సింగ్ రావు, రమేష్ నాయక్, మిరియాల శ్రీనివాస్, సునీల్, శ్రీనివాస్, వీరస్వామి, కని వేట శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.





అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా గాంధీనగర్‌లోని హనుమాన్ దేవాలయంలో గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నవతెలంగాణ-ముషీరాబాద్



అయోధ్య రామ మందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా బోలక్ పూర్ లోని దేవుని తోట దేవాలయంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాములవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట యువ నాయకులు ముఠా జై సింహ, ఆలయ చైర్మెన్ శ్రీనివాస్ వై. శ్రీనివాస్ తదితరులు

నవతెలంగాణ- ముషీరాబాద్

విద్యుత్, నల్లా కనెక్షన్లకు

డబ్బులు చెల్లించాలని ఫోన్ చేయట్లేదు

- సైబర్ నేరగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు
- ప్రతీ సోమవారం ప్రజావాణి కార్యక్రమం
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగా-సిటీబ్యూరో

ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను వారం రోజుల్లో పరిష్కరించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలు ప్రజల నుంచి విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ఇక నుంచి ప్రతీ సోమవారం నుండి ప్రజావాణి కార్యక్రమం జోన్, సర్కిల్ కార్యాలయంలో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిష్కరించి నివేదికను ప్రతీ శనివారం అందజేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ప్రతీ అర్జీకి రశీదు ఇవ్వాలని స్వీకరించిన ప్రతీ దరఖాస్తును వారం రోజుల్లోనే పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చిన విన్నపాలను ఎన్ని రోజుల్లో పరిష్కరిస్తారో లిఖిత పూర్వకంగా అర్జీదారునికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. రెండు పడకల గదుల లబ్దిదారులకు జీహెచ్ఎంసీ నుంచి నుండి విద్యుత్ మీటర్ కోసం, నల్లా కనెక్షన్ల కోసం డబ్బులు చెల్లించాలని ఎవ్వరికీ ఫోన్ చేయడం లేదని తెలిపారు. కొందరు సైబర్ నేరగాళ్లు డబ్బులు చెల్లించాలని లబ్దిదారులకు ఫోన్ చేసి గూగుల్ పే, ఫోన్ పే ద్వారా చెల్లించాలని అంటున్నారని.. వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని మేయర్ సూచించారు. రెండు పడకల గదులు మంజూరు అయిన వారు జారీచేసిన పట్టా సర్టిఫికెట్ జిరాక్స్ కాపీని జతచేసి విద్యుత్ మీటర్, నల్ల కనెక్షన్ తీసుకోవచ్చన్నారు. జీహెచ్ఎంసీలో ప్రజావాణి కోవిడ్ కారణంగా నిర్వహించలేదన్నారు. అనంతరం డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంతోపాటు జోనల్, సర్కిల్ కార్యాలయంలో కూడా ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధాన కార్యాలయంలో మొత్తం 86 విన్నపాలు వచ్చాయని, అందులో 62 విన్నపాలు హౌసింగ్‌కు సంబంధించిన ఎక్కువగా వచ్చాయని మేయర్, డిప్యూటీ మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ ఇన్ చీఫ్ జియా ఉద్దీన్, అడిషనల్ కమిషనర్లు ఉపేందర్ రెడ్డి, యాదగిరిరావు, జయరాజ్ కెనడి, సరోజ, ప్రేమ్ చందర్ రెడ్డి, సీసీపీ రాజేంద్ర ప్రసాద్ నాయక్, ఏసీసీపీ గంగాధర్, సీ.ఇ దేవానంద్, కిషన్, హౌసింగ్ ఓ.ఎస్.డీ సురేష్ కుమార్, చీఫ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, చీఫ్ ఎంటా మాలజి డాక్టర్ రాంబాబు, ఎస్.సి.ఎస్.డబ్ల్యూ.ఎం కోటేశ్వరరావు. ఓ ఎస్ డీ.అనురాధ, ఇ.ఇ.మమత, డైరెక్టర్ యూ.బీ.డీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ సభ్యురాలిగా ఎన్.వరలక్ష్మి నియామకం'

నవతెలంగాణ-హిమాయత్ నగర్



కేంద్ర ప్రభుత్వానికి చెందిన మినిస్ట్రీ ఆఫ్ కన్స్యూమర్ ఎఫైర్స్, ఫుడ్, పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ తనను తెలంగాణ రాష్ట్రానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ సభ్యురాలుగా సెంట్రల్ మినిస్ట్రీ జారీ చేసిన నియామక ఉత్తర్వులు అందుకున్నట్లు ఎస్.వరలక్ష్మి సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత 20 ఏళ్లుగా వివిధ రంగాల్లో ఎన్నో విశిష్ట సేవలను అందించానని, తన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బోర్డు సభ్యురాలిగా నియమించిందని ఆమె తెలి పారు. తెలంగాణలోని ఉత్పత్తిదారులు, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి, ఆహార ధాన్యాల సేకరణ, నిల్వ, పంపిణీకి సంబంధించిన వివిధ విషయాలపై ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సలహా ఇవ్వడానికి కేంద్ర మంత్రిత్వ శాఖచే నియమించబడ్డానని, రాష్ట్రానికి రెండేళ్లుగా సేవ చేసే అవకాశం కలిగించిన కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీకి, పార్లమెంట్ సభ్యులకు, రాష్ట్రస్థాయి అధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఆహార భద్రతను మెరుగుపరచడానికి, తెలంగాణ రాష్ట్ర ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి ఒక లక్ష్యంతో పని చేస్తానని ఎన్.వరలక్ష్మి హామీ ఇచ్చారు.

ఉస్మానియా మెడికల్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ టకీయుద్దీన్ ఖాన్

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



ఉస్మానియా మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్‌గా డాక్టర్ టకియుద్దీన్ ఖాన్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపాల్‌గా పనిచేసిన డాక్టర్ శశికళ రెడ్డి స్వచ్ఛంద పదవి విరమణ తీసుకోవడంతో సోమవారం ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ టకీయుద్దీన్ ఖాన్‌ను నియమిస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ త్రివేణి ఉత్తర్వులు జారీ చేశారు.

'కాంగ్రెస్ ఆటో డ్రైవర్ల పట్ల చేస్తున్న సంక్షేమానికి ఆకర్షితులమై ఐఎన్‌టీయుసీలో చేరాం'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో, క్యాబ్ డ్రైవర్ల అభివృద్ధి, సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యల పట్ల ఆకర్షితులమై ఐఎన్‌టీయుసీలో చేరినట్లు తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ (టీటీడబ్ల్యూయు) ఆటో, క్యాబ్ సెక్టార్లకు చెందిన పలువురు నాయకులు ఎస్. దయానంద్, బి.రామకృష్ణారెడ్డి, బి.రవిగౌడ్, ఎండి.ముక్తార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్ వారిని కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఎన్‌టీయుసీలో తమకు ఎలాంటి బాధ్యతలు అప్పగించిన యూనియన్ పటిష్టత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోదా మల్లేష్ గౌడ్, నాయకులు నాగరాజు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జలమండలి ఉద్యోగులకు పదోన్నతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో అయిదుగురు ఉద్యోగులకు పదోన్నతి లభించింది. బోర్డు పరిధిలో వివిధ విభాగాల్లో జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (జేటీవో)గా పనిచేస్తున్న ఒకరికి అసిస్టెంట్ టెక్నికల్ ఆఫీసర్‌గా టెక్నికల్ గ్రేడ్ - 2గా పనిచేస్తున్న నలుగురికి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా పదోన్నతి కల్పించారు. ఖైరతాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయంలో సీజీఎం (పీ అండ్ ఏ) మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ప్రమోషన్ పొందిన అయిదురుగు ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్, తెలంగాణ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, జనరల్ సెక్రటరీ జయరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్లు లక్ష్మీ నారాయణ, అక్తర్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది

- కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రి కిషన్ రెడ్డి

నవతెలంగాణ-అంబర్‌పేట:

మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం కోసం కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఎన్నో సంస్కరణలను తీసుకవచ్చిందని రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర పర్యాటక, సంస్కృతిక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 28న కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తెలంగాణకు విచ్చేస్తున్న సంధర్భంగా బీజేపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని బిజెపి ప్రభుత్వం గుర్తించిందని కిషన్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. గౌతమ్ రావు మాట్లాడుతూ దేశ ప్రగతిలో మహిళలు కీలక భాగస్వామిగా ఉన్నారని గౌతమ్ రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహిళామోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి, నాయకురాలు గీతామూర్తి, ఆకుల విజయ తదితరులు పాల్గొన్నారు.



'ప్రధాని హెూదాలో వైదిక బ్రాహ్మణ మత కార్యక్రమం మోడీ అధికారికంగా చేపట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం'

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

జనవరి 22న ప్రధాని హెూదాలో వైదిక బ్రాహ్మణ మత కార్యక్రమం అధికారికంగా మోడీ చేపట్టడాన్ని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ తీవ్రంగా ఖండించారు. సోమవారం హిమాయత్ నగర్ లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 22ను బ్లాక్ డే గా ప్రకటిస్తున్నట్టు తెలిపారు. ఈ దేశ భూమిపుత్రుల నాగజాతి వారసులైన సామ్రాట్ అశోక్ చక్రవర్తి కాలంలో నిర్మించిన గౌతమ్ బుద్ధిని ఆరామాన్ని ధ్వంసం చేసి విదేశీ ఆర్య జాతివర్గ రాముని జన్మస్థలంగా ప్రకటించుకొని దళిత బహుజన జాతుల వారసత్వ సంపదను దూరాక్రమణ చేసి సాంస్కృతిక దాడి చేశారని ఆయన ఆరోపించారు. మనువాద బ్రాహ్మణవర్గం నేతృత్వంలో కల్పిత కథల్లో పాత్రదారులైన రాముని జన్మ స్థలం అయోధ్య అంటూ ప్రజలను నమ్మించారని ఆరోపించారు.కట్టు కథలను నిజం చేస్తు ప్రాచుర్యంలోకి తెచ్చారన్నారు. మొఘలుల కాలంలో వివాదస్పద ప్రాంతంలో మక్కా మసీదును నిర్మించారని, తదనంతరం 1990లో ఆర్ఎస్ఎస్, వీహెచ్ పి, జనసంఘ్, బీజేపీ ఆధ్వర్యంలో రమకర సేవకులు, మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహారావు సహకారంతో ఆనాటి ఉత్తం ప్రదేశ్ సర్కార్ బాబ్రీ మసీదును కూల్చివేశారని వివరించారు. రామ జన్మ భూమి ట్రస్ట్ ను పీ.వీ.నర్సింహారావు ఏర్పాటు చేశారని, ముస్లిం వర్గం ట్రస్ట్ బ్రాహ్మణ పాలక వర్గం రెండు గ్రూపుల వివాదస్పద స్థలంపై సుప్రీంకోర్టులో చాలా కాలం పెండింగ్ లో ఉన్న కేసును బీజేపీ పాలనలో ప్రధాని నరేంద్ర మోడీ సైతం చారిత్రక వాస్తవాలను విస్మరించి, చివరకు సుప్రీంకోర్టును సైతం ప్రభావితం చేసి రామ జన్మ భూమి స్థలంగా ప్రకటించుకొని, ఆర్ఎస్ఎస్ కు బీజేపీ మోడీ సర్కార్ కు అనుకూలంగా తీర్పు చెప్పించుకున్నారని తీవ్రంగా ఆరోపించారు.ప్రస్తుతం విగ్రహ ప్రతిష్ఠ ఏర్పాటు ద్వారా రామ రాజ్యం స్థాపన జరిగిందని మోడీ ప్రకటించడం అత్యంత దారుణమన్నారు.మతంను రాజకీయంలో చొప్పించి రానున్న ఎన్నికల్లో లబ్ది కోసం బీజేపీ ఆరాట పడుతుందన్నారు.రానున్న ఎన్నికల్లో బీజేపీ మోడీ వస్తే సోషల్ జస్టిస్ పునాదితో కూడిన అంబేద్కర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతి ఆధారంగా పాలన చేయడానికి సిద్ధమయ్యారని విమర్శించారు.మనువాద బీజేపీని అడ్డుకోకపోతే దళిత బహుజన జాతులకు భవిష్యత్ ఉండదని, బానిసత్వం తప్పదన్నారు.అయోధ్యతో పాటు మధుర, అరుణాచలం, కాశీ, వారణాసి, భద్రినాథ్, కేదార్ నాథ్, తిరుపతి, రామేశ్వరం తదితర ప్రాంతాల్లో వెలసిన వైదిక మత గుడిలు అన్నీ ఒకప్పటి బౌద్ధ ఆరామాలేనని ఆయన ప్రకటించారు.నాగజాతి భూమిపుత్రులైన మన పూర్వీకుల బౌద్ధ, సామ్రాట్ అశోక్ చక్రవర్తి, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతి రావ్ పూలే సామాజిక వారసత్వ జ్ఞాన సంపదను, ప్రజాస్వామ్యం, లౌకిక, రిపబ్లిక్, సోషలిస్ట్ సామాజిక వ్యవస్థను కాపాడుకోవడం కోసం ఆర్ఎస్ఎస్ కాషాయ పాలకులపై మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని కృష్ణ స్వరూప్ పిలుపనిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.ఎల్.రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నక్కా దేవేందర్, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, రాష్ట్ర డిప్యూటీ కో-ఆర్డినేటర్ తిరుడి రవి, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం, అంబేద్కర్ వాది సి.యాదగిరి, ఎం.ప్రవీణ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మహిళా రైతుల చిత్రకళ

మమతా చిట్నిస్ సేన్... ఈమె ఓ జర్నలిస్ట్. అంతే కాదు అద్భుతమైన పెయింటర్ కూడా. మహిళా విముక్తి, కళ, సంస్కృతి పట్ల మక్కువ ఉన్న ఆమె తనకు తెలిసిన కళను కేవలం తనకే పరిమితం చేసుకోలేదు. గ్రామీణ మహిళలకు ఆర్ట్ స్పేస్‌లను సృష్టించడం ద్వారా వారికి సాధికారత కల్పిస్తోంది. దీని కోసం రెడ్ హౌస్ ఆర్ట్ ఎక్స్ఛేంజ్ అనే ఆర్ట్ స్టూడియోను నిర్మించిన ఆమె కృషి గురించి నేటి మానవిలో తెలుసుకుందాం...





మహారాష్ట్రలోని రోనాపాల్ అనే గ్రామంలోని మహిళా రైతులు భగభగా మండి పోతున్న ఎండలో, బురద నీటిలో చీలమండలం వరకు తడిసిన పాదాలతో వరి పొలాల నుండి బయటికి వస్తున్నారు. ఎండ వేడికి వారి బుగ్గల నుండి చెమట కారిపోతోంది. సూర్య ప్రతాపాన్ని భరించలేక తమ అరచేతులను ఆకాశానికి అడ్డు పెట్టి ముఖాన్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. అయితే ఈ మహిళలంతా పగలంతా పొలంలో కష్టపడి పని చేసిన తర్వాత ఇంటికి వెళ్లడం లేదు. తమ హృదయాలను ఖాళీ కాన్వాస్‌లపై చిత్రించుకోవడానికి ఆర్ట్ స్టూడియో వైపు నడుస్తున్నారు. ఎందుకంటే ఈ మహిళలంతా ది రెడ్ హౌస్ ఆర్ట్ ఎక్స్ఛేంజ్‌లో భాగంగా ఉన్నారు. ఇది రోనాపాల్ గ్రామంలోని వరి పొలాలతో చుట్టుముట్టబడిన ఉన్న ఓ కళా స్థలం. తమకు తెలిసిన కళ ద్వారా కొంకణ్ ప్రాంతంలోని మహిళా రైతులంతా శక్తివంతంగా తయారవుతున్నారు. జీవితం, ప్రేమ, అభిరుచి, కోరిక, చర్య, శక్తి, విశ్వాసాన్ని సూచించే కొంకణ్ ప్రాంతంలోని ఎర్రటి నేల నుండి ఈ కళ పుట్టుకొచ్చింది. మమతా 2020లో ఈ కేంద్రాన్ని స్థాపించారు.

ఎలా మొదలయిందంటే..?

ముంబైలోని సర్ జేజే స్కూల్ ఆఫ్ ఆర్ట్‌లో గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన మమతకు 2012లో తన పూర్వీకుల నుండి వారసత్వంగా కొంత భూమి వచ్చింది. కానీ ఆమె దూరపు బంధువులు ఎదురు తిరగడంతో ఆ భూమి వివాదంలో ఇరుక్కుంది. తన భూమిని తాను దక్కించుకోడానికి మూడేండ్ల పాటు న్యాయపోరాటం చేశారు. దాని కోసం ప్రతి నెలా గ్రామ న్యాయస్థానం వద్దకు వెళ్ళేవారు. అప్పుడే వరి పొలాల పక్కనే ఉండే ఒక చిన్న గదిని చూశారు. అక్కడ తమ భూమి కోసం పోరాడుతున్న చాలా మంది స్త్రీలను కలుసుకున్నారు. ఈ సందర్భనే ఆమెలో కొంకణ్ మహిళా రైతులపై పెయింటింగ్ సిరీస్ ఆలోచనను పుట్టించింది. తర్వాత ఈ కళను ప్రపంచవ్యాప్తంగా వివిధ గ్యాలరీలలో ప్రదర్శించడం మొదలుపెట్టారు.

ప్రయాణం అంత సులభం కాలేదు

2021లో టౌక్టే తుఫాను ఈ ప్రాంతాన్ని తాకింది. ఎడతెగని వారం రోజుల వర్షపాతం వల్ల ఎనిమిది రోజుల పాటు విద్యుత్తు అంతరాయం ఏర్పడింది. ఫలితంగా కూలీల కొరత ఏర్పడింది. అప్పటికే నిర్మించినవి పాక్షికంగా దెబ్బతిన్నాయి. దాంతో భవన నిర్మాణ ఖర్చులు పెరిగాయి. కానీ ఆమె లక్ష్యం, సాధించగలను అనే నమ్మకం మమతను నిలబెట్టాయి. చివరకు 2021లో స్వాతంత్ర్య దినోత్సవం నాడు మహిళా రైతులతో వారి స్వేచ్ఛా ఆలోచనలపై మొదటి వర్క్‌షాప్‌ను నిర్వహించారు. తర్వాత వాటిని ఆర్ట్ స్పేస్‌లో ఆర్ట్ ఎగ్జిబిషన్‌గా ప్రదర్శించారు.

అవగాహన కల్పించేందుకు

'వీరిలో చాలా మంది మహిళలు పెయింట్ బ్రష్‌ను ఎన్నడూ పట్టుకోలేదు. అలాంటి వారు అందమైన కళాఖండాలను సృష్టించారు. ఇది నన్ను ఆశ్చర్యపరిచింది' అని మమత చెప్పారు. ప్రాజెక్ట్ వైల్డ్‌ఫ్లవర్ అనే రెండవ వర్క్‌షాప్ న్యూయార్క్‌కు చెందిన కళాకారిణి సోరయా మార్కానో సహకారంతో జరిగింది. ఇందులో మహిళా రైతుల పిల్లలకు అడవుల్లో దొరికే వైల్డ్ ఫ్లవర్స్‌కు రంగులు వేసే పని అప్పగించారు. నెమ్మదిగా ఈ కార్యక్రమం ప్రభుత్వ అధికారులు, చుట్టు పక్కల గ్రామ పెద్దల దృష్టిని ఆకర్షించింది. ఆర్ట్ స్పేస్ గురించి మహిళల్లో మరింత అవగాహన కల్పించడానికి ఆమె ఒక వంటల పోటీని ఏర్పాటు చేశారు. స్థానిక మాల్వానీ వంటకాలను వండమని పోటీ పెట్టారు. వీటికి జర్జీలుగా ఉండమని అధికారులను కోరారు. జనవరి 2023లో ఆమె తన భర్తతో ఫోటో, ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. దీనికి పెద్ద పెద్ద వారు హాజరయ్యారు. దాంతో మంచి గుర్తింపు వచ్చింది.

ఆలోచనలు మారుతున్నాయి

ఆర్ట్ స్పేస్‌ను ఏర్పాటు చేసిన తర్వాత కూడా ఆమెకు సవాళ్లు ఆగలేదు. మహిళలంతా దినసరి కూలీలు కావడంతో కళాకేంద్రాన్ని సందర్శించేందుకు సిద్ధపడలేదు. అయినప్పటికీ తన నిరంతర ప్రయత్నం, గ్రామ పెద్దల సహాయంతో ఖాళీ సమయంలో వారు కళా స్థలాన్ని సందర్శించేలా ఒప్పించారు. వారికి ఎప్పుడూ అందుబాటులో ఉండాలని మధ్యాహ్నాలు కూడా ఆర్ట్ స్పేస్‌ను తెరిచి ఉంచేవారు. చాలా మంది సోమవారాల్లో ఖాళీగా ఉన్నందున వాటిని సందర్శించేవారు. గ్రామాల్లో కళకు ఎంత ప్రాధాన్యం ఇస్తారో తెలియక మమత మొదట్లో తన ప్రాజెక్ట్ విజయవంతం కాదేమోనని సందేహం వ్యక్తం చేశారు. ఆర్ట్ వర్క్‌షాప్ ఆలోచన మొదట్లో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. మొదటి వర్క్‌షాప్ తర్వాత మహిళల ఆలోచనలో మార్పు వచ్చింది. 'వారందరూ ఒక గంట రావడానికి అంగీకరించారు. వచ్చిన తర్వాత వారు కళను చాలా ఇష్టపడ్డారు. గంట ఉంటామని వచ్చిన వారు సాయంత్రం వరకు ఉన్నారు' అని గుర్తుచేసుకున్నారు. మొదటి వర్క్‌షాప్‌ను పెట్టి చుట్టుపక్కల గ్రామాల నుండి మహిళలు ఆర్ట్ స్పేస్‌లో భాగం కావాలని కోరారు. మమత మొదట్లో రెండు గ్రామాలకు చెందిన మహిళలతో దీన్ని ప్రారంభించారు. ఇప్పుడు పది గ్రామాలకు పైగా పెరిగింది.

ముందున్న మార్గం

ఆర్ట్ స్పేస్‌లో షాప్‌ను ఏర్పాటు చేసి మహిళా రైతులు తమ కళ ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడం ఆమె లక్ష్యం. భవిష్యత్‌లో తాను నిర్వహించే ఆర్ట్ వర్క్‌షాప్‌తో అణగారిన వర్గాల కోసం స్థలాన్ని తెరవాలని ఆమె లక్ష్యంగా పెట్టుకున్నారు. అక్టోబర్ 2023లో యూకేలోని బ్రిస్టల్‌లో ఈ మహిళలు రూపొందించిన పెయింటింగ్‌లను కూడా ప్రదర్శించబోతున్నారు. ఈ అట్టడుగు మహిళలకు అందుబాటులో ఉండేలా విజువల్ ఆర్ట్, డిజిటల్ ఆర్ట్, ఫోటోగ్రఫీ వంటి విభిన్న రకాల సమకాలీన కళలను రూపొందించాలని కూడా ఆమె భావిస్తున్నారు. 'ఈ మహిళల కోసం ప్రపంచంలో చాలా మార్పులు రావాలి. వారికి సాధికారత కల్పించడానికి, వృద్ధి అవకాశాలను అందించడానికి ఈ ఆర్ట్ స్పేస్ చిన్న ప్రయత్నం చేస్తుంది' అంటూ ఆమె ముగించారు.



ఎదురైన సవాళ్లు

'నేను టైఫాయిడ్‌తో బాధ పడుతున్నాను. దానికి తోడు మధుమేహం కూడా ఉన్నందున తిరిగి కోలుకోవడానికి చాలా సమయం పట్టింది. కరోనా సమయంలో నేను 10 రోజులు మంచాన పడ్డాను. నా ఆరోగ్యం క్షీణించడం ప్రారంభించింది. నేను ఇక బతుకుతానో లేదో కచ్చితంగా తెలియదు' అంటూ ఆమె ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. జీవితం, మరణం మధ్య వేలాడుతూ కూడా ఆమె మిగతా వాటి గురించి ఆలోచించారు. 'నా చివరి కోరికగా ఈ భూమిని ఆర్ట్ గ్యాలరీ కోసం ఉపయోగించాలని మా అమ్మను కోరాను' అని ఆమె గుర్తు చేసుకున్నారు. అనారోగ్యం నుండి కోలుకున్న తర్వాత మమత సెప్టెంబర్ 2020లో తాను దాచుకున్న డబ్బుతో పాటు, మరికొంత రుణం తీసుకుని పెట్టుబడిగా పెట్టి 10,000 చదరపు అడుగుల స్థలంలో 500 చదరపు అడుగుల భవనాన్ని నిర్మించారు. ఫొటో గ్రాఫరైన ఆమె భర్త సంజిత్ సేన్ రూపొందించిన ఆర్ట్ స్పేస్ ఇప్పుడు 4,000 చదరపు అడుగులకు విస్తరించింది. అందులో రెండు అంతర్గత ఆర్ట్ గ్యాలరీలు కూడా ఉన్నాయి.



మహిళా రైతులకు సాధికారత

'కళ ఎల్లప్పుడూ నా జీవితంలో అంతర్భాగంగా ఉంది. కనుక నా ఈ కళా అభిరుచి ద్వారా అట్టడుగున ఉన్న మహిళా రైతులకు సాధికారత కల్పించాలని నిర్ణయించుకున్నాను' అని ఆమె పంచుకున్నారు. 2015లో మమత తన భూమి వివాద కేసులో విజయం సాధించారు. తన కళా కేంద్రాన్ని ప్రారంభించడానికి ఆ భూమినే ఉపయోగించాలని నిర్ణయించుకున్నారు. అయితే ఆమె తల్లి దీనికి ఒప్పుకోలేదు. మమత కరోనా బారిన పడి తీవ్ర అనారోగ్యంతో చివరి దశలో ఉన్నంత వరకు తల్లి ఆమెను వ్యతిరేకిస్తూనే ఉంది.



పూర్తయిన ప్రాణ ప్రతిష్ట

(మొదటిపేజీ తరువాయి)

కోశాధికారి, ట్రస్టీ గోవింద దేవ్ గిరీజీ మహరాజ్ ప్రధానిని పొగడ్తలతో ముంచెత్తారు. ఛత్రపతి శివాజీ వంటి మరో మహారాజును మోడీ గుర్తుకు తెచ్చారని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమం కోసం మోడీ ఉపవాస దీక్ష చేశారని, నేలపై నిద్రించారని అంటూ ఈ ఆచారాలను మోడీ తన తల్లి నుండి అలవరచుకున్నారని, 40 సంవత్సరాలుగా వీటిని ఆచరిస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశంలో నేడు నెలకొన్న రాజకీయ వాతావరణాన్ని కూడా ప్రస్తావించారు. అయితే దానిపై వివరణ ఇవ్వలేదు.

మోడీ విజయం వల్లనే కల సాకారమైంది : యోగి ఆదిత్యనాథ్

మనం తిరిగి త్రేతాయుగంలో ప్రవేశించినట్లు అన్పిస్తోందని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు. దేశంలోని మెజారిటీ ప్రజలు సుదీర్ఘ కాలం కృషి చేసి ఈ దేవాలయాన్ని పొందగలిగారని చెప్పారు. రామ మందిరానికి వాస్తవ రూపం అందించేందుకు కులాలు, వర్గాలకు అతీతంగా హిందువులు చేసిన త్యాగాలను ఆయన ప్రస్తావించారు. 2014 ఎన్నికల్లో మోడీ విజయం సాధించడం వల్లనే హిందువులు తమ కలను సాకారం చేసుకోగలిగారని అన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్ కూడా మోడీని ఆకాశానికి ఎత్తేశారు. మోడీ ఓ సన్యాసి అని, అది తనకు తెలుసునని చెప్పారు.

రాహుల్ గాంధీపై దాడి గర్హనీయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భారత్ న్యాయ్ యాత్రలో భాగంగా అస్సాంలో పర్యటిస్తున్న రాహుల్ గాంధీపై స్థానిక బీజేపీ నేతల దాడి గర్హనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాహుల్ యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం, గుడి సందర్శనకు అనుమతి ఇవ్వకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి ధోరణి మంచిది కాదని తెలిపారు రాహుల్ భద్రత విషయంలో సైతం అక్కడ రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవరించిందని విమర్శించారు. ఇలాంటి చర్యలతో ఆయన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీయాలన్న కుట్రలు ఫలించవని హితవు చెప్పారు. రాహుల్ యాత్రకు లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉన్నారని అన్నారు. తెలంగాణ సమాజం రాహుల్ గాంధీకి అండగా ఉందని తెలిపారు.

ఏపీలో అంగన్‌వాడీలను తొలగించడం దుర్మార్గం

- ఇది జగన్ ప్రభుత్వానికే నష్టం
- సమ్మె డిమాండ్లను పరిష్కరించాలి..తొలగింపును ఆపాలి : సీఐటీయూ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా అంగన్‌వాడీ కార్మికులను విధుల్లోంచి తొలగించడం దుర్మార్గమని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చుక్కరాములు, పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరించిన ఏపీ ప్రభుత్వ తీరును ఖండించారు. తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. తమ హక్కుల కోసం సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై నిర్బంధాలు విధించడాన్నీ, అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండించారు. నెలన్నర నుంచి సమ్మె చేస్తున్నా అక్కడి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే అంగన్‌వాడీలు చలో విజయవాడకు పిలుపునిచ్చారని తెలిపారు. వారు గొంతెమ్మ కోరికలేం కోరటం లేదనీ, తమ హక్కులను నెరవేర్చాలని కోరటంలో న్యాయం ఉందని పేర్కొన్నారు. అంగన్‌వాడీల పట్ల కర్కశంగా వ్యవహరించడం జగన్ ప్రభుత్వానికే నష్టదాయకమని హెచ్చరించారు. అంగన్‌వాడీలతో మొండి వ్యవహరించిన తమిళనాడులోని జయలలిత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వాలు కుప్పకూలిపోయిన విషయాన్ని ప్రస్తావించారు. ఇప్పటికైనా అంగన్‌వాడీల విషయంలో జగన్ వెనక్కి తగ్గి వారికి న్యాయం చేయాలని సూచించారు. అదేవిధంగా, అంగన్‌వాడీల చలో విజయవాడ కార్యక్రమాన్ని కవరేజీ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపైనా పోలీసులు వ్యవహరించిన తీరును ఖండించారు.

గణతంత్ర వేడుకల్లో తెలంగాణ శకటం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

75వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు 'స్వీయ పాలన, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమ స్ఫూర్తి' ఇతివృత్తంతో తెలంగాణ శకటం సిద్ధం అయింది. 75వ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో జనవరి 26న కర్తవ్య పథ్‌లో వికసిత్ భారత్ థీమ్‌లో భాగంగా తెలంగాణ శకటాన్ని ప్రదర్శించనున్నారు. నిరంకుశ విధానాలు, రాజరిక, ఫ్యూడల్ వ్యవస్థలకు వ్యతిరేకంగా తెలంగాణలో జరిగిన ఎన్నో ప్రజా ఉద్యమాలను గుర్తు చేస్తూ రూపొందించిన శకటం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నది.

దాదాపు మూడేండ్ల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవతో గణతంత్ర వేడుకల్లో తెలంగాణ శకటం ప్రదర్శనకు చోటు దక్కింది. 2015, 2020 సంవత్సరాల అనంతరం ఈ సంవత్సరమే తెలంగాణ శకటానికి అవకాశం దక్కింది. ఈ సంవత్సరంతో పాటు వచ్చే మరో రెండేండ్ల పాటు కూడా తెలంగాణా శకటం ప్రదర్శనకు అనుమతి లభించింది. నిరంకుశ విధానాలు, రాజరిక, ఫ్యూడల్ వ్యవస్థలకు వ్యతిరేకంగా తెలంగాణలో ఎన్నో ప్రజా ఉద్యమాలు వచ్చాయి. దీనిలో భాగంగా కొమరం భీం, రాంజీ గోండు, చాకలి ఐలమ్మ తదితర పోరాట యోధులు ఎందరో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్వయం పాలన, ప్రజాస్వామ్య పరిరక్షణకై తమ తమ పంథాలో పోరాటాన్ని చేశారు.

ఈ స్వీయ పాలన, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమ స్ఫూర్తిని మరోసారి ప్రపంచానికి తెలియచేసే విధంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలో ప్రదర్శనకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాతో శకటాన్ని రూపొందించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తోడ్పాటుతో అతి స్వల్ప సమయంలో ఈ శకటం ఏర్పాటైంది.

కొమురంభీం, రాంజీ గోండ్, చిట్యాల ఐలమ్మల వీరోచితమైన పోరాటాలు ఈ ప్రాంత సామాన్య ప్రజల జీవితాలపై అత్యంత ప్రభావాన్ని చూపాయి. వీరి పోరాటాలు జానపద కళలు, సాహిత్యంలోనూ ప్రతిబింబించాయి. 20వ శతాబ్దం ప్రారంభంలో ఈ విప్లవకారులు స్వయం పాలన, ప్రజల ప్రజాస్వామ్య (లోక్ తంత్ర) పునరుద్ధరణ, మా భూమిలో మా రాజ్యం అంటూ చేసిన వీరోచిత పోరాటాలు ఇక్కడి పౌర సమాజానికి ఒక అద్భుతమైన ప్రజాస్వామ్య పోరాట వారసత్వాన్ని అందించాయి. ఆదివాసీ గిరిజనుల స్వేచ్ఛ, గౌరవం, హక్కుల కోసం కొమరంభీం, రాంజీ గోండ్‌లు పోరాటాలు చేశారు. వారి లక్ష్య సాధన కోసం తమదైన పద్ధతుల్లో గెరిల్లా యుద్ధ వ్యూహాలను అవలంబించారు. "జల్, జంగల్, జమీన్" (నీరు, అటవీ, భూమి) అనే నినాదాలతో పోరాటాలు చేశారు. రైతులు, రైతు కూలీలపై భూస్వాములు చేసిన దోపిడీకి వ్యతిరేకంగా చాకలి ఐలమ్మగా పిలువబడే చిట్యాల ఐలమ్మ చేసిన పోరాటం అమోఘమైనది. అచంచల సంకల్పంతో, అట్టడుగు వర్గాల తోడ్పాటుతో భూస్వాములను ఎదుర్కొనడం ద్వారా సామాన్య గ్రామీణులలో అవసరమైన ధైర్యాన్ని కల్పించింది.

ఈ వీరోచిత పోరాట యోధుల త్యాగాలు నేటి సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. ప్రస్తుత సమాజంలో అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు, ప్రజాస్వామ్య విలువలు పెంపొందించేందుకు, అందరికి సమ న్యాయం అందేందుకు ఈ ప్రజాస్వామ్య పరిరక్షణ పోరాటాలు పునాదులు వేసాయి. సామాజిక, ఆర్థిక న్యాయం, గౌరవనీయమైన జీవనం, అవకాశాల కల్పన, వ్యక్తిగత గౌరవాలు పెంపొందించేలా చేశాయి. నవ కాలీన కాలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామసభలు, గ్రామ పంచాయితీల ఏర్పాటుకు దారితీసింది. గిరిజనులకు అధికారాలను అందించింది. "జల్, జంగల్ జమీన్" నినాదంతో అట్టడుగు వర్గాల భూములకు రక్షణ కల్పించడం జరిగింది. ఈ స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తిని, అట్టడుగు వర్గాల్లో ప్రజాస్వామ్య విలువలను కొనసాగించేలా తెలంగాణా ప్రభుత్వ నిబద్ధతకు ఈ శకటం ప్రత్యేకంగా నిలవనున్నది.

రెండు వారాల్లో అఫిడవిట్ దాఖలు చేయండి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మహిళా రిజర్వేషన్ చట్టాన్ని (నారీ శక్తి వందన్ చట్టం-2023) తక్షణమే అమలు చేయాలనీ, తద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మూడింట ఒక వంతు సీట్లు రిజర్వు అయ్యేలా చూడాలంటూ దాఖలైన పిటిషన్‌పై రెండు వారాల్లోగా స్పందించాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు సోమవారం ఆదేశించింది. కాంగ్రెస్ నేత జయ ఠాకూర్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారించింది. సమగ్ర సమాధానాన్ని దాఖలు చేసేందుకు ప్రభుత్వానికి కొంత సమయం కావాలని ప్రభుత్వం తరుపు సీనియర్ న్యాయవాది కను అగర్వాల్ కోరడంతో, ధర్మాసనం కేంద్రానికి సమయమిచ్చింది. పిటిషనర్ జయ ఠాకూర్ తరపున సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ వాదనలు వినిపిస్తూ సార్వత్రిక ఎన్నికలకు ముందు చట్టాన్ని అమలు చేసేలా కోర్టు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ దశలో ఆదేశాలు ఇవ్వలేమనీ, కేంద్రం సమాధానం కోసం వేచి చూడాలని జస్టిస్ ఖన్నా అన్నారు. అనంతరం విచారణను మూడువారాలకు వాయిదా వేశారు. 2023 సెప్టెంబర్ 21న లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మూడింట ఒక వంతు సీట్లను మహిళలకు రిజర్వ్ చేసే బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. లోక్‌సభ దాదాపు ఏకాభిప్రాయంతో రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించగా, రాజ్యసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

మళ్లీ తెరపైకి వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థలు ?

(మొదటిపేజీ తరువాయి)

తెలుస్తోంది. ఇందుకు సంబంధించి సర్కార్ త్వరలో విధాన పరమైన నిర్ణయం తీసుకోనుంది. గ్రామాల్లో తిష్టవేసిన ఎన్నో సమస్యలు ఆరేండ్లుగా పెండింగ్‌లో ఉన్నాయి. భూసమస్యల పరిష్కారాలు, ప్రకృతి వైపరీత్యాలు, ధాన్యం కొనుగోళ్లు, సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక, ఎన్నికల విధులు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, కుల, ఇన్‌కం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు మొదలగు దాదాపు 20కి పైగా సమస్యలు, విఆర్వో బాధ్యతలకు సంబంధించినవే కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి ఎన్నో సమస్యలు వచ్చాయనీ, వాటన్నింటినీ దష్టిలో ఉంచుకొని రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ జరిగి తీరాలని ఆయన చాలా పట్టుదలగా ఉన్నట్టు సమాచారం.

మార్పులు, చేర్పులపై కసరత్తు

గతంలో ఉన్న గ్రామ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్వో), విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఎ) పోస్టులను యథావిధిగా ప్రవేశపెడతారా? లేక రెండు రకాల పోస్టులను కలిపి ఒకే పోస్టుగా సర్దుబాటు చేసి విలేజ్ రెవెన్యూ సెక్రటరీ (వీఆర్ఎస్) అనే పోస్టును సృష్టించి నియామకాలు చేస్తారా? అనే అంశాలపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ముఖ్యమంత్రి స్థాయిలో సమీక్ష తర్వాత విధానపరమైన తుది నిర్ణయం తీసుకోనున్నారు. ప్రభుత్వానికి, గ్రామాలకు మధ్య వారధిగా ఉన్న ఈ వ్యవస్థ లేక పోవడం వల్ల సర్కారుకు, ప్రజలకు మధ్య క్రమంగా దూరం పెరుగుతూ వస్తోంది. ఈనేపథ్యంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత రెవెన్యూ వ్యవస్థవైపు అడుగులు వేస్తోందని సమాచారం.

"భూమాత"గా ధరణి

గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ భూమాతగా మారనుంది. ఈ పోర్టల్‌లో ఉన్న లొసుగులను సరిదిద్దేందుకు సీసీఎల్ఏ కమిషనర్ కన్వీనర్‌గా పలువురు భూ నిపుణులతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ధరణి కమిటీని ఏర్పాటు చేసింది. మూడు దఫాలు సమావేశమైన ఈ కమిటీ ఇప్పటికే ఆ పోర్టల్‌లో ఉన్న అనేక లొసుగుల పరిష్కారంపై ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది.

ఈ క్రమంలో ఇందులో మార్పులు చేసి ధరణి స్థానంలో భూమాతను తీసుకురానున్నారు. పాత రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణతో పాటు దీనిని కూడా అందుబాటులోకి తేనున్నట్టు తెలుస్తోంది.

రాహుల్ యాత్రకు ఆటంకం

(మొదటిపేజీ తరువాయి)

ఆలపించారు. రెండు గంటల అనంతరం థాన్‌ను సందర్శించేందుకు కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్, బటద్రవ ఎమ్మెల్యే శిబామొని బోరాను మాత్రం పోలీసులు అనుమతించారు. దీనిపై ఏఐసీసీ నేత జైరాం రమేష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ థాన్‌ను సందర్శించాలని రాహుల్ భావించారని, అయితే పోలీసులు ఇద్దరు అసోం నేతలను మాత్రమే అనుమతించారని ఆరోపించారు. అయోధ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేలాది మంది ప్రజలు బటద్రవ థాన్‌కు వస్తారని, అందుకే రాహుల్‌ను అనుమతించలేమని, అయితే ఆయన సాయంత్రం మూడు గంటల తర్వాత ఈ ప్రాంతానికి రావచ్చని థాన్ యాజమాన్య కమిటీ అధ్యక్షుడు ఆదివారం స్థానిక ఎమ్మెల్యేకు లేఖ రాశారు. కాగా అయోధ్య కార్యక్రమం పూర్తయిన తర్వాత రాహుల్ థాన్ వెళ్లవచ్చని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తెలిపారు. 'ఇది అయోధ్య - బటద్రవ థాన్ మధ్య పోటీగా మారడం అసోంకు మంచిది కాదు. కాబట్టి అయోధ్యలో మందిర కార్యక్రమం పూర్తయిన తర్వాత ఆయన బటద్రవ వెళితే మంచిది. ఆయన ఇక్కడికి వచ్చి పోటీ భావనను కలిగించడం మంచిది కాదు' అని అన్నారు. కాగా బటద్రవ నుండి గొగోయ్, బోరా తిరిగి వచ్చిన తర్వాత యాత్ర ప్రారంభమైంది.

నా ఒక్కడికే శాంతి భద్రతల సమస్యా ? : రాహుల్

యాత్ర తిరిగి ప్రారంభమైన తర్వాత రాహుల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వైష్ణవ గురువు శంకరదేవ సిద్ధాంతాలను తాను విశ్వసిస్తానని ఆయన అన్నారు. ప్రజలను ఏకం చేయాలనే తాను కోరుకుంటాను తప్పించి విద్వేషాలను వ్యాపింపజేయబోనని చెప్పారు. 'ఆయన మాకు గురువు వంటి వారు. మాకు మార్గనిర్దేశం చేశారు. అస్సాం వచ్చినప్పుడు ఆయన జన్మస్థలాన్ని సందర్శించి ప్రార్థనలు చేయాలని అనుకున్నాను. శంకరదేవ జన్మస్థలానికి రావాల్సిందిగా ఈ నెల 11న నాకు ఆహ్వానం అందింది. అయితే శాంతి భద్రతల పరిస్థితి నెలకొన్నదని మాకు ఆదివారం సమాచారం ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఆ సమస్య ఉండడం ఆశ్చర్యంగా ఉంది. గౌరవ్ గొగోయ్, ఇతరులు అక్కడికి వెళ్లవచ్చు. నేను మాత్రం వెళ్లకూడదు. అందుకు కొన్ని కారణాలు ఉండవచ్చు. నాకు తెలీదు. నాకు అవకాశం వచ్చినప్పుడు బటద్రవ వెళతాను. శంకరదేవ చూపిన మార్గాన్ని అస్సాంతో పాటు దేశమంతా అనుసరించాలని కోరుకుంటున్నాను' అని రాహుల్ తెలిపారు.

సోషల్ మీడియాలో రాజ్యాంగ పీఠిక షేర్

తిరువనంతపురం : అయోధ్యలో రామ మందిర ప్రారంభం రోజు మలయాళ నటులు, డైరెక్టర్లు వినూత్న చర్యకు దిగారు. తమ సోషల్ మీడియా ఖాతాల్లో రాజ్యాంగ పీఠిక ఫోటోలను షేర్ చేశారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కారు తన హిందూత్వ వాగ్దానాల్లో ఒకటైన అయోధ్యలో రామ మందిర నిర్మాణాన్ని ఆవిష్కరిస్తున్న తరుణంలో భారత రాజ్యాంగ మూల స్వభావాన్ని గుర్తు చేసే ఉద్దేశంతో మలయాళ నటులు, డైరెక్టర్లు ఈ చర్యకు పూనుకున్నారు.

సెక్యులర్, సోషలిస్ట్, డెమోక్రటిక్ విలువలు తెలిసేలా రాజ్యాంగ పీఠికను షేర్ చేయటం కనిపించింది. రాజ్యాంగ పీఠికను షేర్ చేసినవారిలో ప్రముఖ మలయాళ నటులు పార్వతి తిరువోతు, రిమా కల్లింగల్, దివ్య ప్రభ, కనీ కుస్రుతి, డైరెక్టర్లు జియో బేబి, ఆశిక్ అబూ, కమల్ కె.ఎం, గాయకులు సూరజ్ సంతోశ్‌లు ఉన్నారు. దేశ ప్రజలందరికి ప్రతినిధిగా ప్రధాని హోదాలో అయోధ్యలోని రామ మందిర ప్రారంభోత్సవంలో మోడీ పాల్గొనటంపై ఇప్పటికే సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. సెక్యులర్ భావనకు విరుద్ధంగా మోడీ వ్యవహరించారని రాజకీయ విశ్లేషకులు, రాజ్యాంగ నిపుణులు, మేధావులు ఆరోపిస్తున్నారు.

ఓట్లే లక్ష్యంగా..అయోధ్యకు బీజేపీ ప్రత్యేక రైళ్లు

(మొదటిపేజీ తరువాయి)

వెనుక ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది.

ఏ నియోజకవర్గం వారు ఎక్కడ నుంచి అంటే..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి : సికింద్రాబాద్, నిజామాబాద్, జహీరాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, మల్కాజ్‌గిరి, మెదక్ పార్లమెంట్ స్థానాల వాళ్లు. కాజీ పేట రైల్వే స్టేషన్ నుంచి : వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, నల్లగొండ, పెద్దపల్లి, కరీంనగర్, పెద్దపల్లి.



క్వార్టర్స్‌లో మెద్వదేవ్

- అల్కరాజ్, జ్వెరెవ్ సైతం
- ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా) : ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో రష్యా స్టార్ డానిల్ మెద్వదేవ్ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్‌లో ప్రీ క్వార్టర్స్‌లో మూడో సీడ్ డానిల్ మెద్వదేవ్ నాలుగు సెట్ల సమరంలో విజయం సాధించాడు. పోర్చుగల్ ఆటగాడు నునోపై 6-3, 7-6(7-4), 5-7, 6-1తో మెద్వదేవ్ గెలుపొందాడు. 13 ఏస్‌లు, ఆరు బ్రేక్ పాయింట్లతో సత్తా చాటాడు. పాయింట్ల పరంగా 152-130తో పైచేయి సాధించాడు. రెండో సీడ్ స్పెయిన్ ఆటగాడు కార్లోస్ అల్కరాజ్ వరుస సెట్లలో నెగ్గాడు. 6-4, 6-4, 6-0తో మియోమిర్ (సెర్బియా)ను చిత్తు చేసి క్వార్టర్స్‌కు చేరుకున్నాడు. అల్కరాజ్ ఐదు బ్రేక్ పాయింట్లు సాధించగా, సెర్బియా ఆటగాడు ఒక్క సర్వ్‌ను బ్రేక్ చేయలేకపోయాడు. జర్మనీ కుర్రాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ 7-5, 3-6, 6-3, 4-6, 7-6(10-3)తో ఐదు సెట్ల పోరులో కామెరూన్ నోరీపై గట్టెక్కాడు. జ్వెరెవ్‌తో సమానంగా నాలుగు బ్రేక్ పాయింట్లు సాధించిన కామెరూన్ నిర్ణయాత్మక ఐదో సెట్ సూపర్‌టైబ్రేకర్‌లో వెనుకంజ వేశాడు. హుబర్ట్ 7-6(8-6), 7-6(7-3), 6-4తో ఆర్థర్‌పై ఉత్కంఠ విజయం నమోదు చేశాడు. మహిళల సింగిల్స్‌లో జెంగ్, అనా కలినిస్కయ, లిండా నోస్కోవా, డయానలు వరుస సెట్ల విజయాలతో క్వార్టర్‌ఫైనల్లో ప్రవేశించారు. మెన్స్ డబుల్స్‌లో రోహన్ బోపన్న, ఎబ్డెన్ జోడీ 7-6(10-8), 7-6(7-4)తో మూడో రౌండ్లో విజయం సాధించింది.


సారథి సూర్యకుమార్

ఐసీసీ టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్



దుబాయ్ : భారత స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఐసీసీ టీ20 జట్టుకు సారథిగా నిలిచాడు. యశస్వి జైస్వాల్, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్ సైతం జట్టులో చోటు సాధించారు. 2023లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన 11 మంది ఆటగాళ్లతో ఐసీసీ టీమ్ ఆఫ్ ది ఇయర్‌ను విడుదల చేసింది.

ఐసీసీ టీ20 జట్టు : యశస్వి జైస్వాల్, ఫిల్ సాల్ట్, నికోలస్ పూరన్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), మార్క్ చాప్‌మన్, సికందర్ రజా, రంజాని, మార్క్ ఎడైర్, రిచర్డ్, రవి బిష్ణోయ్, అర్షదీప్ సింగ్.



పండుగలా టెస్టు క్రికెట్!

టెస్టు క్రికెట్. ఐదు రోజుల పాటు ఆటగాళ్ల సత్తాకు పరీక్ష పెట్టే సిసలైన క్రికెట్ ఫార్మాట్. మేటి బ్యాటర్, మేటి బౌలర్ స్థాయిని అంచనా వేసేది టెస్టుల్లోనే. అత్యుత్తమ క్రికెట్ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ ఐదు రోజుల ఆటలో ఆధిపత్య పోరు అభిమానులకు సైతం పసందైన వినోదమే. ఆధునిక వైట్‌బాల్ క్రికెట్ జోరుతో టెస్టులకు కాస్త ఆదరణ తగ్గుతున్న మాట వాస్తవం.

సుదీర్ఘ విరామం తర్వాత హైదరాబాద్‌కు టెస్టు క్రికెట్ తిరిగి రావటంతో.. ఈ మ్యాచ్‌ను పండుగలా నిర్వహించేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) రంగం సిద్ధం చేసింది. గురువారం నుంచి భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టు ఆరంభం కానుండగా.. క్రికెట్ అభిమానులకు అద్భుత అనుభూతి అందించేందుకు హెచ్‌సీఏ సిద్ధమైంది.

- భారత్, ఇంగ్లాండ్ మ్యాచ్‌కు ఘనంగా ఏర్పాట్లు
- సరికొత్తగా ముస్తాబైన ఉప్పల్ స్టేడియం

గురువారం నుంచి తొలి టెస్టు పోరు

నవతెలంగాణ-హైదరాబాద్

విద్యార్థులు, జవాన్లకు ఉచితం

టెస్టు మ్యాచులకు స్టేడియం నిండటం గగనం. మన దగ్గర వన్డే, టీ20లకు ఉన్న ఆదరణ టెస్టులకు లేదు. ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో భాగంగా జరుగుతున్న టెస్టులో స్టాండ్స్‌లో అభిమానులు లేకపోతే ఆతిథ్య జట్టు అనుకూలత ఏముంటుంది?. అందుకే, హెచ్‌సీఏ సరికొత్త ఆలోచనతో ముందుకొచ్చింది. భారత జట్టు జోరు చూసేందుకు పాఠశాల విద్యార్థులు, సాయుధ దళాల కుటుంబ సభ్యులకు కల్పించింది. 25 వేల మంది స్కూల్ స్టూడెంట్స్‌కు ఉచితంగా ప్రవేశం కల్పించనుంది. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా సాయుధ దళాల కుటుంబాలకు స్టేడియంలో ప్రవేశం ఉచితం. స్కూల్ స్టూడెంట్స్, జవాన్ల కుటుంబాలకు ఉచిత భోజనం, తాగునీరు సౌకర్యం సైతం హెచ్‌సీఏ అందిస్తోంది.

స్టేడియం చూడతరమా..!

ఉప్పల్ స్టేడియంలో టీమ్ ఇండియాకు మంచి రికార్డు ఉంది. కానీ అభిమానులకు మాత్రం చేదు సంఘటనలే ఎక్కువ. పరిశుభ్రత అంశంలో హెచ్‌సీఏ గతంలో తీవ్ర నిర్లక్ష్యం వహించింది. టెస్టు మ్యాచ్‌కు భిన్నంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. స్టేడియం మొత్తం నూతన సీట్లను ఏర్పాటు చేశారు. ఆధునాతన సౌకర్యవంతమైన బకెట్ చైర్స్‌ను అమర్చారు. స్టేడియానికి నాలుగు వైపులా పైకప్పు వేశారు. గతంలో సౌత్, నార్త్ పెవిలియన్స్‌కు మాత్రమే పైకప్పు సదుపాయం ఉండేది. కొత్తగా ఈస్ట్, వెస్ట్ స్టాండ్స్‌కు సైతం పైకప్పు వచ్చింది. నాలుగువైపులా పైకప్పుతో స్టేడియం అందం చూడతరమా అన్నట్టు ఉంది. సాంకేతికత జోడించిన ఎల్‌ఈడీ ఫ్లడ్‌లైట్ల వెలుగులు, స్టాండ్స్‌లో ప్రేక్షకులు వీక్షించేందుకు భారీ ఎల్‌ఈడీ తెరలు అదనపు హంగులు. ఇక అంతిమంగా, మైదానం పచ్చికతో కమనీయంగా కనిపిస్తోంది. ప్రపంచ స్థాయి సదుపాయాలు, ప్రపంచ స్థాయి స్టేడియంలో టెస్టు మ్యాచ్ వీక్షించిన అనుభూతి అభిమానులకు దక్కటం లాంఛనమే.

ప్రచారంలో దూకుడు

డిజిటల్ యుగంలో ప్రచారానిదే ప్రధాన పాత్ర. టెస్టు మ్యాచ్‌కు ఘనంగా ఏర్పాట్లు చేసిన హెచ్‌సీఏ.. ఈ అస్త్రాన్ని సైతం వదల్లేదు. భారత్, ఇంగ్లాండ్ టెస్టు పోరుకు హైదరాబాద్‌లో భారీ హోర్డింగ్‌లు పెట్టారు. హైదరాబాద్ సంస్కృతి ప్రతిబింబించే నినాదం సైతం జోడించారు. హైదరాబాద్ అంటే.. 'చాయ్, బిర్యానీ, క్రికెట్' అంటూ ప్రచారం మరో స్థాయికి తీసుకెళ్లారు. స్టేడియంలో అభిమానులు సైతం క్రికెట్‌ను వీక్షిస్తూ.. బిర్యానీ, చాయ్ ఆస్వాదించేందుకు నాణ్యమైన వంటకాలు అందించే హోటళ్లతో హెచ్‌సీఏ ఒప్పందం సైతం చేసుకుంది. ఉప్పల్ స్టేడియం దారిలో ఏర్పాటు చేసిన ప్రచార చిత్రాలు క్రికెట్ అభిమానులతో పాటు సాధారణ ప్రజలను సైతం విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.



'హెచ్‌సీఏ కొత్త కార్యవర్గం ఎన్నిక అనంతరం జరుగుతున్న తొలి మ్యాచ్ ఇది. టెస్టు మ్యాచ్‌ను పండుగలా జరపాలనే పట్టుదలతో ఘనంగా ఏర్పాట్లు చేశాం. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, సాయుధ దళాల కుటుంబ సభ్యులకు ఉచిత ప్రవేశంతో పాటు భోజన వసతి అందిస్తున్నాం. పండుగ వాతావరణంలో టెస్టు మ్యాచ్‌ను వీక్షించిన అనుభూతి అభిమానులకు అందించేందుకు కష్టపడుతున్నాం. హైదరాబాద్ అనగానే చాయ్, బిర్యానీతో పాటు క్రికెట్ సైతం గుర్తుకొచ్చే స్థాయిలో మ్యాచ్‌ను నిర్వహిస్తున్నాం'

- అర్శనపల్లి జగన్‌మోహన్ రావు, హెచ్‌సీఏ అధ్యక్షుడు

ఐదు రోజుల 'పిచ్'

ఇక చివరగా, టెస్టు మ్యాచ్ ఇటీవల కాలంలో 3 రోజుల్లోనే ముగుస్తుంది. గతంలో ఇంగ్లాండ్ ఇక్కడ పర్యటించినప్పుడూ ఇదే జరిగింది. ఇటీవల భారత జట్టు దక్షిణాఫ్రికాలో రెండు టెస్టులు ఆడితే.. రెండు రోజుల్లోనే ఫలితం వచ్చేసింది. ఉప్పల్ టెస్టుకు ఈ బెంగ అక్కర్లేదు!. ఐదు రోజుల ఆటతో పాటు కచ్చితంగా ఫలితం అందించే పిచ్ ఇక్కడ సిద్ధమవుతోంది. ఉప్పల్ పిచ్ బ్యాటర్లు, బౌలర్లకు సమాన అవకాశాలు కల్పించిన ఘనత సాధించింది. తాజా టెస్టు మ్యాచ్‌కు సైతం అటువంటి పిచ్‌నే ఆశించవచ్చు. ఇక హైదరాబాద్‌లో టీమ్ ఇండియాకు టెస్టుల్లో ఓటమే ఎదురు కాలేదు. 2010లో కివీస్ టెస్టును డ్రా చేసుకున్న భారత్..2012లో న్యూజిలాండ్‌ను ఓడించింది. 2013లో ఆసీస్, 2017లో బంగ్లాదేశ్, 2018లో వెస్టిండీస్‌ను ఇచత్తు చేసింది. ఇక్కడ ఐదు టెస్టులు ఆడగా.. నాలుగింట విజయాలు సాధించింది. ఓ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

ఉప్పల్, విశాఖ టెస్టులకు

కోహ్లి దూరం

వ్యక్తిగత కారణాలతో జట్టును వీడిన విరాట్



ముంబయి : ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో భాగంగా ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సవాల్‌కు సిద్ధమవుతుండగా.. ఆతిథ్య భారత్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. భారత స్టార్ బ్యాటర్, టెస్టు జట్టులో కీలక ఆటగాడు విరాట్ కోహ్లి తొలి రెండు మ్యాచుల నుంచి తప్పుకున్నాడు. వ్యక్తిగత కారణాలతో ఉప్పల్, విశాఖ టెస్టులకు అందుబాటులో ఉండలేనని బీసీసీఐకి సమాచారం అందించాడు. తొలి టెస్టు కోసం ఆదివారమే హైదరాబాద్‌కు చేరుకున్న విరాట్ కోహ్లి సోమవారం జరిగిన ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌కు హాజరు కాలేదు. కోహ్లి స్థానంలో ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంపిక చేస్తామని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది. 'కెప్టెన్ రోహిత్ శర్మ, జట్టు మేనేజ్‌మెంట్, సెలక్టర్లతో విరాట్ కోహ్లి మాట్లాడారు. జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించటమే తన అత్యంత ప్రాధాన్య అంశమని.. కానీ కొన్ని వ్యక్తిగత పరిస్థితులు కుటుంబంతో ఉండాల్సిన స్థితిని కలిగించాయని' కోహ్లి మాటలను బీసీసీఐ తన ప్రకటనలో పేర్కొంది. విరాట్ కోహ్లి స్థానం కోసం చతేశ్వర్ పుజార, రజత్ పటీదార్, అభిమన్యు ఈశ్వరన్, సర్ఫరాజ్ ఖాన్ సహా తెలుగు తేజం తిలక్ వర్మ పోటీపడుతున్నారు. జట్టులో మిడిల్ ఆర్డర్ బ్యాటర్లు శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ కొనసాగుతున్నారు. వికెట్ కీపర్‌గా కె.ఎస్ భరత్, ధ్రువ్ జురెల్‌లలో ఒకరికి అవకాశం కల్పిస్తే.. కెఎల్ రాహుల్ మిడిల్ ఆర్డర్‌లో స్పెషలిస్ట్ బ్యాటర్‌గా చోటు సాధించే అవకాశం ఉంది. భారత్, ఇంగ్లాండ్ ఐదు మ్యాచుల టెస్టు సిరీస్ జనవరి 25న హైదరాబాద్ టెస్టుతో ఆరంభం కానుంది. 2025 ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో నిలువగా.. టీమ్ ఇండియా రెండో స్థానంలో కొనసాగుతుంది.

ప్రాక్టీస్ మొదలైంది

సాధనలో చెమటోడ్చిన రోహిత్, శ్రేయస్



నవతెలంగాణ-హైదరాబాద్ : ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టులకు టీమ్ ఇండియా కఠోరంగా సన్నద్ధమవుతోంది. ఆదివారం హైదరాబాద్‌కు చేరుకున్న టీమ్ ఇండియా.. ఉప్పల్ స్టేడియంలో సోమవారం ప్రాక్టీస్ సెషన్లో చెమటోడ్చింది. ఉదయం 9.30 గంటలకు భారీ బందోబస్తు నడుమ స్టేడియంకు చేరుకున్న రోహిత్‌సేన.. మూడు గంటల పాటు సాధన చేసింది. ప్రాక్టీస్ సెషన్‌కు ముందు 20 నిమిషాలు రోహిత్, ద్రవిడ్ చర్చించుకున్నారు. అనంతరం కోచ్ ద్రవిడ్ పిచ్‌ను పరిశీలించారు. విరాట్ కోహ్లి, రవీంద్ర జడేజా మినహా అందరూ ప్రాక్టీస్ సెషన్‌కు హాజరయ్యారు. యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్, రోహిత్ శర్మలు పూర్తి స్థాయిలో నెట్స్‌లో బ్యాటింగ్ సాధన చేశారు. భారత బౌలర్లు నెట్స్‌లో ప్రణాళిక బద్ధంగా బౌలింగ్ చేశారు. బుమ్రా, సిరాజ్, ముకేశ్, అవేశ్ సహా కుల్దీప్ యాదవ్ నెట్స్‌లో టాప్ ఆర్డర్ బ్యాటర్లకు బంతులు సంధించారు. తొలిసారి టెస్టు జట్టులోకి వచ్చిన ధ్రువ్ జురెల్.. బ్యాటింగ్‌తో పాటు వికెట్ కీపింగ్ ప్రాక్టీస్ సైతం చేశాడు. మధ్యాహ్నం సెషన్లో ఇంగ్లాండ్ ఆటగాళ్లు సాధన చేశారు.

నవచిత్రం

మాట విలువ, గౌరవాన్ని తెలిపే సినిమా



సోహెల్, మేఘ లేఖ

సోహెల్ టైటిల్ రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్స్ పై ఎం.డీ పాషా నిర్మిస్తున్న చిత్రం 'బూట్ కట్ బాలరాజు'. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫిబ్రవరి 2న ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్ర ట్రైలర్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. హీరో సోహెల్ మాట్లాడుతూ, 'మా బిగ్ బాస్ ఫ్యామిలీ అందరికీ ధన్యవాదాలు. విజయ్ లాంటి వారు వచ్చి సపోర్ట్ చేయడం చాలా అనందంగా ఉంది. నేను బిగ్ బాస్ నుంచి బయటికి రాగానే నాతో సినిమా చేస్తానని పాషా భాయ్ చెప్పారు. ఆయన సాధారణమైన వ్యక్తి. చాలా ప్యాషన్‌తో సినిమాని పూర్తి చేశాం. ఈ సినిమా గురించి హీరో వెంకటేష్‌కి మెసేజ్ చేశాను. ఆల్ ది బెస్ట్ చెబుతూ వాయిస్ మెసేజ్ పెట్టారు. అంత పెద్ద హీరో నాకు రిప్లయ్ ఇవ్వడం చాలా నమ్మకాన్ని, ధైర్యాన్ని ఇచ్చింది. భీమ్స్ అద్భుతమైన పాటలు ఇచ్చారు' అని తెలిపారు.

సోహెల్‌లో మంచి తపన ఉంది. తను తప్పకుండా విజయం సాధిస్తాడు. తప్పకుండా నిలబడతాడు. మంచి కథని పట్టుకోవడంలో గోపి దిట్ట. తను చేసిన ప్రతి సినిమా విజయం సాధించింది' అని హీరో శివాజీ అన్నారు. నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ,'కంటెంట్ ఉన్న ప్రతి సినిమా హిట్ అవుతుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ పైసా వసూల్ వస్తుంది. అందరినీ బాగా ఎంటర్ టైన్ చేస్తుంది' అని చెప్పారు.

'ఇదొక మంచి వినోదాత్మక చిత్రం. మాటకి ఉన్న విలువ, గౌరవాన్ని గురించి ఈ చిత్రంలో చెబుతున్నాం. తప్పకుండా అందరూ థియేటర్స్‌కి వచ్చి చూడాలి' అని దర్శకుడు శ్రీ కోనేటి తెలిపారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలె మాట్లాడుతూ, 'కష్టపడి ఒకొక్క మెట్టు ఎదుగుతూ ఈ స్థాయికి వచ్చిన సోహెల్ కోసం ఈ సినిమా పెద్ద విజయం సాధించాలి. దర్శకుడు దగ్గర ఉండి మరీ ఇందులో పాటలు చేయించారు' అని అన్నారు. 'నాకు ట్రైలర్ బాగా నచ్చింది. పాటలు ఇంకా బాగా నచ్చాయి. ఈ సినిమా ఖచ్చితంగా విజయం సాధిస్తుంది' అని హీరో శివబాలాజీ చెప్పారు. మరో హీరో బాలాదిత్య మాట్లాడుతూ, 'శంకరాభరణం, నేను నటించిన లిటిల్ సోల్జర్స్ ఈ రెండూ ఫిబ్రవరి 2న విడుదలై విశేష ఆదరణ పొందాయి. అదే డేట్‌కి వస్తున్న ఈసినిమా కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది' అని తెలిపారు.

హను-మాన్

విజువల్ ఎఫెక్ట్స్‌కి విశేష స్పందన



ఉదయ్ కృష్ణ

'విశేష ప్రేక్షకాదరణతో అఖండ విజయం సాధించిన 'హను-మాన్' చిత్రానికి విజువల్ ఎఫెక్ట్స్ నిపుణుడిగా పని చేసే అవకాశం రావడం నా పూర్వ జన్మ సుకృతం' అని ఉదయ్ కృష్ణ అన్నారు. విజువల్ ఎఫెక్ట్స్ రంగంలో రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ అనుబంధం కలిగి, ఈ క్రాఫ్ట్‌లో గ్రాఫిక్స్ మాంత్రికుడుగా పేరొందిన ఉదయ్ కృష్ణ 'హను-మాన్' చిత్రానికి విజువల్ ఎఫెక్ట్స్ అందించారు. తేజ సజ్జా టైటిల్ పాత్రలో ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ పతాకంపై కె.నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 12న విడుదలై విజయ దుందుభి మోగిస్తోంది. ప్రశాంత్ వర్మ స్వయంగా సమకూర్చిన కథ - కథనాలకు ఉదయ్ కృష్ణ సారథ్యంలో అద్దిన గ్రాఫిక్స్ జత కలవడంతో ఈ చిత్రం అత్యద్భుతంగా తెరకెక్కింది. ఈ సినిమాకి వస్తున్న అద్భుత స్పందనకు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ చిత్రానికి పని చేసిన తీరుని, దర్శకుడు ప్రతిభ గురించి ఉదయ్‌కృష్ణ మాట్లాడుతూ, 'భారతీయ చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే 'హనుమాన్' చిత్రానికి పని చేసే అవకాశం ఇచ్చిన ప్రశాంత్ వర్మకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. విజువల్ ఎఫెక్ట్స్ అద్భుతంగా వినియోగించుకోవడంలో విజనరీగా పేరొందిన ఎస్.ఎస్.రాజమౌళి సరసన సగర్వంగా నిలిచేంత దార్శనికత ప్రశాంత్ వర్మలోనూ పుష్కలంగా ఉంది. రెండేళ్లుగా నా జీవితంలో అంతర్భాగంగా మారిపోయిన ఈ సినిమా సాధిస్తున్న సంచలన విజయం మేం పడిన కష్టమంతా మరిచిపోయేలా చేసింది. పతాక సన్నివేశాల్లో భూమ్యాకాశాలకు విస్తరించే హనుమాన్‌కు జీవం పోయడం ఈ చిత్రం కోసం నేను ఫేస్ చేసిన అతి పెద్ద ఛాలెంజస్‌లో ముఖ్యమైంది. దర్శకులు కలలు గనే ఎంత గొప్ప విజువల్ అయినా సునాయాసంగా సాకారం చేయగలనని ఈ సినిమా నిరూపించింది. 'బీస్ట్ బెల్స్' పేరుతో అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన విజువల్ ఎఫెక్ట్స్ సంస్థను హైదరాబాద్‌లో నెలకొల్పబోతున్నాను' అని అన్నారు.

రామం.. రాఘవం



సముద్ర ఖని, ధనరాజ్

స్లేట్ పెన్సిల్ స్టోరీస్ బ్యానర్ పై ప్రభాకర్ ఆరిపాక సమర్పణలో పృథ్వీ పొలవరపు నిర్మాణంలో ప్రొడక్షన్ నెం.1గా తెరకెక్కుతున్న ద్విభాషా చిత్రానికి 'రామం రాఘవం' అనే టైటిల్‌ను ఖరారు చేశారు.

సోమవారం అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను ఇరవై రెండు మంది సినీ ప్రముఖుల చేతుల మీదుగా విడుదల చేశారు. అలాగే ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలని ఆకాంక్షిస్తూ ట్వీట్‌లో అభినందనలు తెలిపారు. నటుడు ధనరాజ్ మొదటిసారి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సముద్రఖని ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో తండ్రీ కొడుకులుగా సముద్రఖని, ధనరాజ్ డైనమిక్‌గా కనిపిస్తున్నారు. ఇదివరకు ఎప్పుడూ చూడని ఒక తండ్రీ కొడుకుల కథను అద్భుతంగా తెరమీద ఆవిష్కరిస్తున్నామని దర్శకుడు ధనరాజ్ కొరనాని తెలిపారు.

మోక్ష, హరీష్ ఉత్తమన్, సత్య పృథ్వి, శ్రీనివాసరెడ్డి, చిత్రం శ్రీను, ప్రమోదిని, రాకెట్ రాఘవ, రచ్చ రవి, ఇంటూరి వాసు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి 'విమానం' చిత్ర దర్శకుడు శివ ప్రసాద్ యానా కథను సమకూర్చగా అరుణ్ చిలువేరు సంగీతం అందిస్తున్నారు. హైదరాబాద్, చెన్నై, అమలాపురం, రాజమండ్రి, రాజోలు పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రానికి తమిళ, తెలుగు భాషలలో ఒకేసారి విడుదల కానుంది. ఈ చిత్రానికి ఎడిటింగ్ : మార్తాండ్ కె వెంకటేష్, కెమెరా : దుర్గా ప్రసాద్.

ఫిబ్రవరి 23న రిలీజ్‌కి రెడీ




ఆనంద్ రాజ్

'కాలింగ్ బెల్', 'రాక్షసి' వంటి బ్లాక్ బస్టర్ హర్రర్ సినిమాల తర్వాత దర్శకుడు పన్నా రాయల్ రూపొందించిన మరో హర్రర్ అండ్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్ 'ఇంటి నెం.13'. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమాను ఫిబ్రవరి 23న విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

ఈ సందర్భంగా దర్శకుడు పన్నా రాయల్ మాట్లాడుతూ, 'ఆడియన్స్‌కి ఒక డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇచ్చే సినిమా ఇది. ఇప్పటివరకు సస్పెన్స్ థ్రిల్లర్స్ చాలా వచ్చాయి. కానీ, ఈ సినిమాలోని యూనిక్ పాయింట్ ఆడియన్స్‌ని మెస్మరైజ్ చేస్తుంది. ప్రతి పది నిమిషాలకు వచ్చే ట్విస్ట్‌తో ఆడియన్స్‌కి గూస్‌బంప్స్ గ్యారంటీ. ఆడియన్స్‌ని థ్రిల్ చేసేందుకు హాలీవుడ్ టెక్నీషియన్స్‌తో ఓ విజువల్ వండర్‌గా ఈ చిత్రాన్ని నిర్మించాం. మా నిర్మాత హేసన్ పాషా ఖర్చుకు వెనకాడకుండా చాలా రిచ్‌గా ఈ సినిమాని నిర్మించారు' అని అన్నారు. 'మా దర్శకుడు పన్నా రాయల్ ఈ చిత్ర కథ చెప్పినపుడు చాలా ఎగ్జైట్ అయ్యాను. తప్పకుండా ఈ సినిమా గొప్ప విజయం సాధిస్తుందన్న నమ్మకం కలిగింది. పన్నా టేకింగ్, ఫుటేజ్ చూసిన తర్వాత నా నమ్మకం రెట్టింపు అయ్యింది' అని నిర్మాత హేసన్ పాషా చెప్పారు.

భిన్న కథతో అరి



సూర్య పురిమెట్ల

ఆర్‌వీ రెడ్డి సమర్పణలో ఆర్వీ సినిమాస్ పతాకంపై శ్రీనివాస్ రామిరెడ్డి, తిమ్మప్ప నాయుడు పురిమెట్ల, శేష మారంరెడ్డి నిర్మిస్తున్న సినిమా 'అరి'. 'మై నేమ్ ఈజ్ నో బడీ' అనేది ఉపశీర్షిక. వినోద్ వర్మ, సూర్య పురిమెట్ల, అనసూయ భరద్వాజ్, సాయి కుమార్, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'పేపర్ బాయ్' ఫేమ్ జయశంకర్ దీనికి దర్శకుడు.

ఈ సినిమా నుంచి ఇప్పటి వరకు విడుదల చేసిన క్యారెక్టర్ లుక్స్, ట్రైలర్, సాంగ్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ సందర్భంగా బాల రాముని దివ్యాశీస్సులతో ఈ సినిమాలో ఓ ముఖ్య పాత్రలో నటించిన సూర్య పురిమెట్ల క్యారెక్టర్‌ను ఇంట్రడ్యూస్ చేశారు. ఈ క్యారెక్టర్ ఫస్ట్ లుక్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తూ ఆకట్టుకుంటోంది. ఈ సినిమా ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని విడుదల సిద్ధమవుతోంది. ఓ ప్రముఖ నిర్మాణ సంస్థ భాగస్వామి కానున్న ఈ సినిమాను త్వరలోనే గ్రాండ్‌గా థియేట్రికల్ రిలీజ్ చేయబోతున్నారు. అలాగే ఈ చిత్ర హిందీ రీమేక్ పై బాలీవుడ్ హీరో అభిషేక్ బచ్చన్ ఆసక్తి చూపిస్తున్నారు.త్వరలోనే ఈ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

వైవా హర్ష, శ్రీనివాస రెడ్డి, చమ్మక్ చంద్ర, శుభలేక సుధాకర్, సురభి ప్రభావతి, అక్షయా శెట్టి, రిధిమా పండిట్, పి.అనిల్ కుమార్, నవీనా రెడ్డి, తమిళ బిగ్ బాస్ ఫేమ్ పావని రెడ్డి, జెమినీ సురేష్, ఐ డ్రీమ్ అంజలి, మనిక చిక్కాల, సుమన్, ఆమని, ప్రవళ్లిక చుక్కల, గాయత్రి భార్గవి, మీనా కుమారి, లావణ్య రెడ్డి, ఇంటూరి వాసు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ : అనుప్ రూబెన్స్, ఎడిటర్ : జి.అవినాష్, లిరిక్స్ : కాసర్ల శ్యాం, వనమాలి, కళ్యాణ్ చక్రవర్తి, కొరియోగ్రఫీ - భాను, జీతు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, సినిమాటోగ్రఫీ : కృష్ణ ప్రసాద్, శివశంకర వరప్రసాద్, లైన్ ప్రొడ్యూసర్ : శివకాంత్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : వినయ్.

ప్రేమలో.. పడితే?



చరిష్మా శ్రీకర్, చందు కోడూరి

చందు కోడూరి హీరోగా, చరిష్మా శ్రీకర్ హీరోయిన్‌గా డ్రీమ్ జోన్ పిక్చర్స్ బ్యానర్ పై రూపొందిన చిత్రం 'ప్రేమలో'. చందు కోడూరి స్వీయ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని రాజేష్ కోడూరి నిర్మించారు. ఈనెల 26న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో సోమవారం ఈ చిత్ర ట్రైలర్‌ను నటుడు శివాజీ రాజా విడుదల చేశారు.

హీరో, దర్శకుడు చందు కోడూరి మాట్లాడుతూ, 'ఈ సినిమాలో భారీ తారాగణం, ఎలివేషన్స్.. టెక్నీషియన్స్ లేరు.. కానీ భారీ ఎమోషన్స్ ఉన్నాయి. కథలో బలం ఉంది. కాన్సెప్ట్‌లో దమ్ముంది. అందుకే ఈ సినిమాను చేశాను. తెలుగులో ఇప్పటివరకు ఎవ్వరూ ట్రై చేయని కథ ఇది. చిన్న పాయింట్‌ను నేచురల్‌గా తీశాను. మా టీమ్ సహకారంతో అవుట్‌పుట్ బాగా వచ్చింది. కంటెంట్ ఉండే చిత్రాలను సినీ లవర్స్ ఎప్పుడూ ఆదరిస్తుంటారు. అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం రోజున మా చిత్ర ట్రైలర్‌ను లాంచ్ చేయడం ఆనందంగా ఉంది' అని తెలిపారు.

'ఇందులో మూడు రోజుల క్యారెక్టర్ చేశాను. చందు ప్యాషన్ చూసి.. నేను మూడ్రోజులు ఉంటే ఖర్చు ఎక్కువ అవుతుందని. ఒకటిన్నర రోజులోనే కంప్లీట్ చేయమన్నాను. అతను పడ్డ కష్టానికి మంచి పేరు వస్తుంది. ఇలాంటి చిన్న చిత్రాలను ఆదరించండి' అని నటుడు శివాజీ రాజా చెప్పారు. సంగీత దర్శకుడు సందీప్ మాట్లాడుతూ, 'పాటలు బాగా వచ్చాయి. ఆర్ ఆర్ దగ్గరుండి ఎలా కావాలో.. ఏం కావాలో చేయించు కున్నారు. ఈ చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటు న్నాను' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.